POLICY BRIEF

సెప్టెంబర్ 2021

# కలిసి సంతోషంగా:

## భారతదేశంలో చట్టం & విధానాలకు సంబంధించి LGBTQI వ్యక్తుల జీవితం లో సంబంధాలు మరియు వారి ఆందోళన

C-HELP | CENTRE FOR HEALTH EQUITY, LAW & POLICY

ILS

విషయానికి సంబంధించి సంక్షిప్తమైన, సమాచారం ఇచ్చే డాక్యుమెంట్

కలిసి సంతోషంగా: భారతదేశంలో చట్టం & విధానాలకు సంబంధించి LGBTQI వ్యక్తుల జీవితం లో మరియు సంబంధాలలో ఆందోళన

సెప్టెంబర్ 2021

సెంటర్ ఫర్ హెల్త్ ఈక్విటీ, లా & పాలసీ సంస్థ పరిశోధన, నాలెడ్జ్ ప్రొడక్షన్ కోసం మరియు అడ్వకేసీ ఫోరమ్ ల పని చేస్తుంది, ఇది ఆరోగ్య విషయాలకు సంబంధించిన చట్టాలు మరియు విధాన ల సమస్యలపై పనిచేస్తుంది, ఆరోగ్య హక్కు కు సంబంధించి భారతదేశ రాజ్యాంగ లో, అంతర్జాతీయ నిబంధనల్లో ప్రతిపాదించిన విధి విధానాల ను ఆధారం చేసుకొని పని చేస్తారు.

రచయితలు - సూరజ్ సనప్ , వివేక్ దివాన్, ఉన్ముక్త్ గెరా
అనువాదం: దీప్తి సిర్లా
ప్రూఫ్ రీడర్: తాషి చోడుప్
ప్రాజెక్ట్ మేనేజర్: సాధియా, సంజేష్
అనువాదానికి సహకారం అందించిన వారు మారివాలా హెల్త్ ఫౌండేషన్
ఇంకా సమాచారం కోసం:

contact@c-help.org

సెంటర్ ఫర్ హెల్త్ ఈక్విటీ & లా పాలసీ
ఇండియన్ లా సొసైటీ
లా కాలేజీ రోడ్
పూణే 411004
మహారాష్ట్ర, భారత దేశం

# విషయ సూచిక

**పరిచయం** ........................................................................................... 5

**1. చట్టం తో పని చేయటం** ..................................................................... 5
1.1 ఈ సంక్షిప్త విధానం యొక్క లక్ష్యాలు ........................................................ 6
1.2 గుర్తింపుని డిమాండ్ చేస్తూ ........................................................................................ 10
1.3 న్యాయపరమైన పరిహారాలు కోరుతూ ........................................................................ 14

**2. చట్టం లో అభివృద్ధి** ...........................................................................18
2.1 మార్పు దిశగా రాజ్యాంగవాదం ...........................................................................18
2.2 జెండర్, లైంగికత్వం & రాజ్యాంగ న్యాయశాస్త్రం ...........................................................19
2.3 పరిణమిస్తున్న పరోక్ష వివక్ష సంబంధిత న్యాయశాస్త్రం లేదా కేవలం చూడడానికి అందరిని సమానంగా చూసే చట్టాల విభిన్న ప్రభావాలు ..........................................24
2.4 సామాజిక ఆర్థిక హక్కులు అందరికీ వర్తించేలా చేయడం.....................................................30
**3. హక్కుల పురోగతి, వివక్ష నుండి సంరక్షణ కోసం చేసే పనిలో చట్టం లో ప్రత్యామ్నాయ పద్ధతులు**............................58
3.1 నేరుగా ప్రస్తుతం ఉన్న చట్టం లో కలపడం .......................................58
3.2 సిద్ధాంతాల శాస్త్రీయత ద్వారా చట్టంలో ఉన్న ఖచ్చితమైన లైంగికత, ఒకే ఒక్క భాగస్వామి, దాంపత్య సంబంధం వంటి అపోహలను సవాలు చేయటం .......................64
3.3 వివక్ష వ్యతిరేక చట్టాలు ...................................................................................69

**4. ముగింపు** .....................................................................................71

*ఈ పత్రం విశ్వసనీయమైన, అందరిని కలుపుకుపోయే, దానగుణం కలిగిన,
గౌరవప్రదమైన క్వీయర్ హీరో మరియు మిత్రుడు సలీం కిద్వాయ్
జ్ఞాపకాలాకు అంకితం.*

# పరిచయం

క్వియర్ వ్యక్తుల సంబంధాల యొక్క చట్టపరమైన గుర్తింపు పరస్పరం అనుసంధానించబడి విడదీయ లేని స్థితి లో ఉండే వారి యొక్క సామాజిక, ఆర్థిక హక్కులు మరియు పౌర, రాజకీయ హక్కుల కోసం జరిగే పోరాటం లో ఉంది. ఆరోగ్య సంరక్షణ, భాగస్వామ్య లాభాలు, హౌసింగ్, ఆస్తి హక్కులు, భరణము, సంరక్షకత్వం, దత్తత వంటి అనేక విషయాలలో హక్కులు పొందే విషయాన్ని  క్వియర్ సంబంధాల చట్టపరమైన గుర్తింపు నేరుగా నియంత్రిస్తుంది.

ఇలాంటి పరిస్థితిలో, చట్టపరమైన గుర్తింపును కోరుకునే హక్కులు కల్పించే దిశగా ఏ పని జరిగిన క్వీర్ కమ్యూనిటీ లోని సభ్యులందరికీ సమాన ప్రాతిపదికన సామాజిక, ఆర్థిక హక్కులు కల్పించే లక్ష్యం తప్పనిసరిగా ప్రాథమికంగా  ఉండాలి అని సెంటర్ ఫర్ హెల్త్ ఈక్విటీ, లా & పాలసీ విశ్వసిస్తోంది. వాస్తవానికి, ఈ విచారణ లో  సామాజిక న్యాయం అనే ఆలోచన తప్పనిసరిగా మార్గదర్శక సూత్రం గా ఉండాలి. ఇలాంటి అనుకూలత కలిగిన దృక్కోణం వల్ల సంబంధాల హోదా ఆధారంగా హక్కుల పొందడానికి, అందుబాటులో ఉండటానికి సంబంధించిన అపోహలు సవాలు చేసే అవకాశం లభిస్తుంది, అలాగే అనువైన చోట హోదాలతో సంబంధం లేకుండా హక్కుల సార్వత్రికరణ గురించి వాదించే అవకాశం కూడా ఉంటుంది.

న్యాయానికి చట్టానికి సంబంధించిన చర్చలు అసమానత మరియు అసమాన అవకాశాలను ఎదుర్కోడానికి దోహదపడే కీలకమైన భవనాలను అభిప్రాయాలను తెలియచేశాయి. ఆర్థిక న్యాయంతో పాటుగా చట్టంలో అధికారిక సమానత్వం కోసం చేసే డిమాండ్‌లకు ఏకీకృత ప్రతిస్పందనను అందించడంలో, గుర్తింపుకు సంబంధించి ఆలోచనలు, ప్రాతినిధ్యం, పునఃపంపిణీ కి సంబంధించిన ఆలోచనలు పాఠాలు నేర్పుతాయి. సమానత్వం, వివక్ష లేని తనం, సామాజిక, ఆర్థిక హక్కుల సాంప్రదాయ పద్ధతిలో సాధించడం తో జోడించి ట్రాన్స్ఫర్మేటివ్ కాన్స్టిట్యూషనలిజం (సమాజ స్వభావాన్ని మార్చగలిగే రాజ్యాంగవాదం) చట్టం యొక్క పాత్ర పట్ల క్లిష్టమైన అవగాహనని అందిస్తుంది.

పైన పేర్కొన్న విషయాలని ఆధారం చేసుకుని ఈ పేపర్ రాయడం, తయారు చేయడం జరిగింది. క్వియర్ సముదాయాలకు సమాచారం ఇవ్వడానికి, అలాగే సామూహిక స్థాయిలో సామాజిక, ఆర్థిక హక్కులు అందుబాటులోకి తెచ్చుకోగలిగే సామర్థ్యాలను పెంపొందించి క్వియర్ వ్యక్తులకు సాధికారతను ఇచ్చే చట్ట మరియు విధాన సంస్కరణలను కోరే దిశగా చర్చలు, సహకారం అందించడం ఈ పేపర్ లక్ష్యం. సుదీర్ఘ కాలం పాటు డీక్రిమినలైజేషన్ (నేరపూరితం కాదని నిర్ధారించడం) కోసం క్వియర్ వ్యక్తులు చేసిన పోరాటం విస్తృతమైన సమిష్టి ప్రయత్నాల వల్ల భారతీయ న్యాయస్థానాల ద్వారా మార్పు సాధ్యమయింది. నిజానికి, ఈ ప్రయత్నాల యొక్క చర్చలకి తావిచ్చే స్వభావమే  కమ్యూనిటీ సాధికారతకి సంఘీభావానికి కీలకమైన క్షణాలు గా నిలిచాయి. ఈ పేపర్ లో ఉన్న దృక్పథాలు ముందు క్వియర్ సమూహాల స్వేచ్ఛ కోసం విమర్శణాత్మక ఆలోచనలు ప్రేరేపించే విధంగా ఉంటుందని సి-హెల్ప్ ఆశిస్తుంది.

# 1. చట్టం తో పని చేయటం

## 1. 1 విషయానికి సంబంధించి సంక్షేపమైన సమాచారం ఇచ్చే ఈ డాక్యుమెంట్ యొక్క లక్ష్యాలు

**1.1.1** లాంఛనప్రాయ గుర్తింపు లేకున్నా ప్రభావాన్ని చూపిస్తూ సమలైంగిక సంపర్కాన్ని నేరంగా పరిగణించడాన్ని తలకిందులు చేయడానికి మూడు దశాబ్దాల సుదీర్ఘ చట్టపరమైన పోరాటం జరిగింది. అది 1994[1] లో ఢిల్లీ ప్రధాన న్యాయస్థానంలో ఎయిడ్స్ *భేద్ భావ్ విరోధి అందోళన్* వేసిన రిట్ పిటిషన్ తో మొదలై, సంఘాలు పాల్గొని నాయకత్వం వహించి చేసిన ప్రయత్నాల [2] వల్ల *నాజ్ ఫౌండేషన్ vs ఎన్ సి టి ఢిల్లీ ప్రభుత్వం* [3] కేసులో ఢిల్లీ ప్రధాన న్యాయస్థానం ఇచ్చిన మార్గదర్శకమైన తీర్పు కు దారి తీసి, 2018లో *నవతేజ్ సింగ్ జోహార్ మరియు ఇతరులు vs యూనియన్ ఆఫ్ ఇండియా* [4]తీర్పుతో తో ముగిసింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 377 ప్రకారం ఇద్దరు వ్యక్తులు పరస్పర అంగీకారంతో చేసే లైంగిక చర్యని నేరపూరితంగా చూడడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15,19(1)(a ), 21 ని ఉల్లంఘించే విధంగా ఉందని సుప్రీం కోర్టులో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం నవతేజ్ కేసులో ప్రకటించారు. అలాగే లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్ జెండర్ వ్యక్తులు చట్టం ముందు సమానత్వానికి, లైంగిక ధోరణి మరియు జెండర్ గుర్తింపు ఆధారంగా జరిగే వివక్ష నుంచి స్వేచ్ఛకి అర్హులని కోర్టు అభిప్రాయపడింది.

**1.1.2** ఈ క్రమంలో, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (NALSA) [5] vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ట్రాన్స్ జెండర్ వ్యక్తులకు జెండర్ ని స్వయంగా నిర్ణయించుకునే గుర్తించుకునే హక్కుని గుర్తిస్తూ సుప్రీమ్ కోర్టు ఒక మైలురాయి తీర్పుని జారీ చేసి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకి ఆయా వ్యక్తులకి మగ , ఆడ లేక ట్రాన్స్ జెండర్ (మూడో జెండర్, హిజ్రా తో సహా) గా వారి జెండర్ గుర్తింపుకి చట్టపరమైన గుర్తింపు మంజూరు చేయమని దిశానిర్దేశం చేసింది. ఈ ప్రభుత్వాలకి కోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15(4), 16(4), 19, 21 ప్రకారం మరిన్ని నిర్దేశాలు ఇచ్చింది. వారి సామజిక మరియు ఆర్థిక హక్కులని సంరక్షించాలి అని చెప్తూ, అందులో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాలలో, విద్య అవకాశాలలో ట్రాన్స్ జెండర్ వ్యక్తులకు సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వర్గం (SEBC) హోదా ఇచ్చి రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేకమైన ఆరోగ్య పరమైన సేవలు, ఇతర సదుపాయాలు ఇవ్వాలని నిర్దేశాలు ఉన్నాయి.

---

1 *AIDS Bhedbhav Virodhi Andolan v Union of India &Ors.*, Writ Petition No. 1784/1994
2 *Sabse Badtar – Teen So Sattattar!*: Queer Mobilizing in India Against Anti-Sodomy Law, Vivek Divan, Sex Politics, Trends and Tensions in the 21st Century, Contextual Undercurrents - Volume 2, April 2019, available at https://sxpolitics.org/trendsandtensions/uploads/capitulos/7-india.pdf.
3 (2009) 160 DLT 277
4 (2018) 10 SCC 1
5 (2014) 5 SCC 438

**1.1.3** దేశమంతటా ఉన్న ట్రాన్స్[6] , ఇంటర్ సెక్స్, జెండర్ నాన్ బైనరీ వ్యక్తులు ప్రభుత్వ వనరులు, వస్తువులు, సేవలు అందరికి సమానంగా, న్యాయంగా పంపిణీ జరగాలని చట్టంతో పని చేయడం లో దారి చూపించారు. ఈ ప్రయత్నాలన్నీ NALSA ఆదేశాల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు [7] అమలు పరచడంపై, ప్రభుత్వ విద్య, ఉద్యోగాలలో[8] రిజర్వేషన్ అమలు చేయడానికి, ఎన్నికల్లో పోటీ చేయడానికి[9], ఉపాధి[10] మరియు విద్య[11] అందుబాటులోకి తేవడానికి, ఇంటర్ సెక్స్[12] అనే కారణం వల్ల ఆరోగ్య సంరక్షణ అందుబాటులో రాకుండా వివక్ష నుంచి స్వేచ్ఛ పొందడం, ఆహార భద్రతా [13] మరియు తాత్కాలిక నివాస సదుపాయాలు[14] అందుబాటులోకి తేవడానికి, అలాగే హిజ్రా సముదాయాలని[15] లక్ష్యంగా చేసి నేరప్రవృత్తిగా పరిగణించే వివిధ పోలీసు చట్టాలకి వ్యతిరేకంగా రాజ్యాంగ పరమైన సవాళ్లని సవాలువేయడం మీద దృష్టి సారించాయి.

---

6 ట్రాన్స్* అనే పదం పుట్టినప్పుడు ఇచ్చిన జెండర్ పోల్చుకోని వారు అందరికి వర్తిస్తుంది. * తో రాయబడే ఈ పదం కింద ఇంకా ఎన్నో అస్తిత్వాలు ఉంటాయి. ఇందులో ట్రాన్స్ సెక్సువల్, ట్రాన్స్ వెస్టైట్, జెండర్ క్వియర్, జెండర్ ఫ్లూయిడ్, జెండర్ లెస్, అజెండర్, నాన్ - జెండర్, థర్డ్ జెండర్, టూ-స్పిరిట్, బై జెండర్, ఎమ్ టి ఎఫ్ (పురుషుడు నుండి స్త్రీ), ఎఫ్ టి ఎం (స్త్రీ నుండి పురుషుడు),ట్రాన్స్ పురుషులు, ట్రాన్స్ మహిళలు ఇతర గుర్తింపులు.

7 *రేష్మా ప్రసాద్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా & తరులు., 2015 నాటి రిట్ పిటిషన్ నం. 13861 పాట్నా హైకోర్టు 18.09.2017 నాటి తుది ఉత్తర్వు ద్వారా పరిష్కరించబడింది; క్వీరాలా వర్సెస్ కేరళ రాష్ట్రం, 2018 యొక్క రిట్ పిటిషన్ 20056 09.01.2018 నాటి తుది ఉత్తర్వు ద్వారా పరిష్కరించబడింది*

8 *గ్రేస్ బాను v చీఫ్ సెక్రటరీ, తమిళనాడు ప్రభుత్వం, 2016 SCC ఆన్‌లైన్ మ్యాడ్ 15973; S. తారికా బాను వర్సెస్ ప్రభుత్వ కార్యదర్శి, ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ శాఖ, 2017 SCC ఆన్‌లైన్ మ్యాడ్ 10220; రానో & ఇతరులు. వర్సెస్ ఉత్తరాఖండ్ రాష్ట్రం, 2018 యొక్క రిట్ పిటిషన్ నం. 1794 28.09.2018 నాటి తుది ఆర్డర్ ద్వారా పరిష్కరించబడింది; వీర యాదవ్ వర్సెస్ చీఫ్ సెసీ., ప్రభుత్వం 18.01.2021 నాటి ఆర్డర్ ద్వారా బీహార్, సివిల్ రిట్ పరిధిలో కేసు నం. 5627/2020; Mx సుమన ప్రమాణిక్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, WPA 9187/2020, 01.02.2021 నాటి ఆర్డర్ ద్వారా; సంగమ మరియు నిషా గులూర్ వర్సెస్ కర్ణాటక రాష్ట్రం, రిట్ పిటిషన్ నం. 8511 ఆఫ్ 2020, Mx. సుమన ప్రమాణిక్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా & ఇతరుల., 2020 యొక్క WPA నం. 9187లో 02.02.2021 తేదీన తుది ఆర్డర్*

9 *సంగీతా హిజ్రా వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్, 2017 SCC ఆన్‌లైన్ ప్యాట్ 1040, అంజలి సంజనా జాన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర, రిట్ పిటిషన్ నం. 104 ఆఫ్ 2021, 02.01.2021 నాటి తుది ఆర్డర్ ద్వారా పరిష్కరించబడింది*

10 *ఫైజాన్ సిద్ధిఖీ వర్సెస్ సశాస్త్ర సీమా బాల్, (2011) 124 DRJ 542; జాకులిన్ మేరీ వర్సెస్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, 2014 SCC ఆన్‌లైన్ మ్యాడ్ 987; T. ధనుసు వర్సెస్ ప్రభుత్వ కార్యదర్శి తమిళనాడు, (2014) 6 మ్యాడ్ LJ 93; అత్రి కర్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, 2017 SCC ఆన్‌లైన్ కాల్ 3196; G. నాగలక్ష్మి వర్సెస్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తమిళనాడు రాష్ట్రం, (2014) 7 Mad LJ 452; కె. అన్నపూర్ణం వర్సెస్ సెక్రటరీ టు గవర్నమెంట్, పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ డిపార్ట్‌మెంట్, 2016 SCC ఆన్‌లైన్ మ్యాడ్ 15928; K. Prithika Yashini వర్సెస్ చైర్మన్, తమిళనాడు యూనిఫాండ్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్, 2016 (4) LW 594; గంగా కుమారి వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్, రిట్ పిటిషన్ నం. 14006 ఆఫ్ 2016, రాజస్థాన్ హైకోర్టు 13.11.2017 నాటి తుది ఉత్తర్వు ద్వారా పరిష్కరించబడింది; తమిళనాడు యూనిఫాండ్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ వర్సెస్ ఆరాధనా, రిట్ అప్పీల్ నం. 330 ఆఫ్ 2018 22.02.2018 నాటి తుది ఆర్డర్ ద్వారా పరిష్కరించబడింది; S. మిత్ర వర్సెస్ ప్రభుత్వ కార్యదర్శి, 2019 SCC ఆన్‌లైన్ మ్యాడ్ 8617; షానవి పొన్నుస్వామి వర్సెస్ మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్, రిట్ పిటీషన్ 1033 ఆఫ్ 2017 (సబ్-జూడీస్), హీనా హనీఫా@ ముహమ్మద్ అషిఫ్ అలీ వర్సెస్ కేరళ రాష్ట్రం, తుది తీర్పు 15.03.2021 WP(C) నం. 23404/2020లో (అప్పీడ్)*

11 *Mx అలియా Sk వర్సెస్ వెస్ట్ బెంగాల్ రాష్ట్రం, 2019 యొక్క రిట్ పిటిషన్ నం. 21587, మధ్యంతర ఉత్తర్వు తేదీ 27.11.2019*

12 *అరుణ్‌కుమార్ మరియు మరో వర్సెస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ మరియు ఇతరులు, (2019) 4 మ్యాడ్ LJ 503*

13 *ఆశిష్ కుమార్ మిశ్రా వర్సెస్ భారత్ సర్కార్ సచివ్ ఖాద్య మరియు ప్రసంస్కర్న్ మంత్రాల ద్వారా, AIR 2015 మొత్తం 124*

14 *ఆల్ అస్సాం ట్రాన్స్‌జెండర్ అసోసియేషన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ అస్సాం మరియు ఇతరులు, PIL నం. 24/2021 (సబ్ జడ్జి)*

15 *కర్ణాటక సెక్సువల్ మైనారిటీస్ ఫోరమ్ వర్సెస్ కర్ణాటక రాష్ట్రం, 2015 యొక్క రిట్ పిటిషన్ నం. 1397 కర్ణాటక హైకోర్టు 06.02.2017 నాటి తుది ఉత్తర్వు ద్వారా పరిష్కరించబడింది. వైజయంతి వసంత మొగ్లీ & ఇతరులు. వర్సెస్ తెలంగాణ రాష్ట్రం, రిట్ పిటిషన్ నం. 44 ఆఫ్ 2018, 18.09.2019 మధ్యంతర ఉత్తర్వు ద్వారా తెలంగాణ యజ్నా చట్టం, 1329ఎఫ్ అమలుపై స్టే విధించింది*

**1.1.4** ట్రాన్స్ జెండర్ వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం, 2019 (ట్రాన్స్ చట్టం)ని శాసన ప్రక్రియ ద్వారా చట్టబద్ధం చేసే క్రమంలో కమ్యూనిటీలు విస్తృతంగా పాల్గొనడం, ప్రతిపాదిత చట్టం యొక్క నియమాలను[16] వాస్తవికంగా విశ్లేషించడం, విమర్శించడం కనబడింది. జెండర్ ఐడెంటిటీని స్వయంగా నిర్ధారించుకునే హక్కుని ప్రకటించిన నల్సా ప్రగతిశీల తీర్పు నిర్దేశాలను సమూలంగా నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ ఉపాధి మరియు విద్యలో రిజర్వేషన్ కల్పించడంలో వైఫల్యం చెందిందని, మరియు ఇతర కారణాల ఆధారంగా ఈ చట్టం ప్రస్తుతం సుప్రీంకోర్టు[17], కర్ణాటక హై కోర్టుల్లో[18] ట్రాన్స్ సముదాయాల నుంచి పలు సవాళ్ళను ఎదుర్కొంటుంది.

**1.1.5** ఏప్రిల్ 2019లో *అరుణ్ కుమార్ వర్సెస్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజి స్ట్రేషన్ మరియు ఇతరులు*[19] కేసులో మద్రాస్ హై కోర్టు, *హిందూ వివాహ చట్టం 1956* సెక్షన్ 5 లో "వధువు" అనే వ్యాకీకరణలో *ట్రాన్స్ మహిళ, మహిళగా గుర్తించుకునే ఇంటర్ సెక్స్ వ్యక్తి* అని కూడా అర్థం వచ్చేలా చేర్చాలని ప్రకటించింది. ఆ విధంగా ట్రాన్స్ వ్యక్తులు చేసుకునే వివాహాలను అధికారికంగా గుర్తించేలా చట్టాన్ని నిర్వచించింది.

**1.1.6** న్యాయస్థానాలు కూడా క్వియర్ లైంగికతని[20] మీడియాలో చిత్రీకరిస్తున్న విధానం గురించి, లైంగికత్వం కారణంగా ఉపాధిలో[21] వివక్ష లేకపోవడం గురించి వచ్చే చట్టపరమైన దావాలను సానుకూలంగా స్వీకరిస్తున్నాయి.

**1.1.7** ప్రస్తుతం ఢిల్లీ కేరళ న్యాయస్థానాలలో ఇప్పుడు పెళ్ళికి సంబంధించి ఉన్న చట్టాలలో పెళ్లి సమానత్వ హక్కుకు సంబంధించిన పిటిషన్లు చూస్తున్నారు. *ప్రత్యేక వివాహ చట్టం, 1954*[22] ద్వారా గుర్తింపు కల్పించాలని మొట్టమొదటిసారిగా కేరళ హై కోర్టులో జనవరి 2020లో ఒక గే జంట రిట్ పిటిషన్ దాఖలు చేసారు. ఢిల్లీ హై కోర్టులో నాలుగు అదనపు పిటిషన్లు పెండింగ్ లో ఉన్నాయి.

**i.** *హిందూ వివాహ చట్టం 1955*[23] లో చేర్చాలని నలుగురు హిందూ వ్యక్తులు సెప్టెంబర్ 2020 లో వేసిన పిటిషన్

**ii.** ఇద్దరు మహిళలు ఉన్న జంట *ప్రత్యేక వివాహ చట్టం 1955*[24] ద్వారా గుర్తింపు కోరుతూ అక్టోబర్ 2020లో వేసిన పిటిషన్

**iii.** విదేశాల్లో ఉంటున్న దేశాంతర (ఓవర్సీస్ సిటిజెన్ అఫ్ ఇండియా) ఉన్న గే వ్యక్తి US చట్టాల ప్రకారం పెళ్లి చేసుకొని అక్కడ గుర్తింపు పొంది ఇండియాలో *విదేశీ వివాహ చట్టం 1969*[25] ప్రకారం కూడా గుర్తింపు కోరుతూ అక్టోబర్ 2020 లో దాఖలు చేసిన పిటిషన్

---

16 *ట్రాన్స్ జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) బిల్లుపై సంపూర్ణ వర్కింగ్ గ్రూప్ స్టేట్‌మెంట్. బిల్లు-2019/*

17 *రచన ముద్రబోయిన వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, రిట్ పిటిషన్ నం. 281 ఆఫ్ 2020; స్వాతి బిధాన్ బురువా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, రిట్ పిటిషన్ నం. 51 ఆఫ్ 2020; గ్రేస్ బాను & ఇతరులు. వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, రిట్ పిటిషన్ నం. 406 ఆఫ్ 2020*

18 *ఒండెదే వర్సెస్ యూనియన్ అఫ్ ఇండియన్, WP నం. 11679 ఆఫ్ 2020*

19 *Id* at 12

20 *Indrajeet Ghorpade v Union of India and Anr*. interim order dated 23.03.2021 in WP(C) 3865/2021

21 *Pramod Kumar Sharma v State of Uttar Pradesh and 2 others*, final order dated 02.02.2021 in Writ-A No. 8399 of 2020

22 Copy of the petition available at: https://www.livelaw.in/pdf_upload/pdf_upload-369544.pdf

23 *Abhijit Iyer Mitra v Union of India*, WP (C) No. 6371/2020

24 *Dr. Kavita Arora &Anr. v Union of India Anr.*, WP (C) No. 7692/2020

25 *Vaibhav Jain &Anr. v Union of India & Anr.*, WP (C) No. 7657/2020

**iv.** *ప్రత్యేక వివాహ చట్టం 1954*[26] ప్రకారం సమ లైంగిక వివాహాలను చట్టబద్ధమైన గుర్తింపు ఇవ్వాలని కోరుతూ నలుగురు వ్యక్తులు ఫిబ్రవరి 2021 లో వేసిన పిటిషన్.

**1.1.8** సోడమి వ్యతిరేక చట్టానికి ఉన్న రాజ్యాంగ సవాలు యొక్క చట్ట ప్రక్రియ విషయంలో ఉన్న ఒక విమర్శ ఏంటంటే క్వియర్ సముదాయాల సామాజిక చట్టపరమైన అసహాయతల విస్తృత పరిధిని ఒకే సమస్యకి సంబంధించిన పోరాటంగా[27] మార్చడం అనే అనుకోని పర్యవసానం. భిక్షాటన, సెక్స్ వర్క్ నేరపూరితం చేయడం వల్ల, పోలీసు చట్టాల వల్ల శ్రామిక వర్గ, దళిత క్వియర్ వ్యక్తుల మీద పడ్డ అసమానమైన ప్రభావాన్ని స్వలింగ సంపర్కాన్ని నేరపూరితం చేయడానికి విరుద్ధంగా జరుగుతున్న పోరాటం అనేది కప్పివేసిందనే వాదన ఉంది. ఈ కమ్యూనిటీలు కుల, వర్గ వివక్షతో పాటు లైంగికత్వం, జెండర్ ఐడెంటిటీ వల్ల కూడా వివక్ష ఎదుర్కొంటారు.

**1.1.9** ఈ సందర్భంలో, క్వియర్ సంబంధాలకి చట్టబద్ధమైన గుర్తింపు కోసం ట్రాన్స్ఫర్మేటివ్ కాన్స్టిట్యూషనలిజం (సమాజ స్వభావాన్ని మార్చగలిగే రాజ్యాంగవాదం) అనే కోణం నుంచి చూస్తూ సామాజిక, ఆర్థిక హక్కులు సాధించుకోవడం సమానత్వం వివక్ష లేకుండా ఉండటానికి కేంద్రంగా చేసుకుంటే, ప్రయోజనాలు ఉంటాయి. సంబంధం/వైవాహిక స్థితితో[28] సంబంధం లేకుండా, సామాజిక ఆర్థిక న్యాయం పరిహారంగా ఇవ్వడం స్వీకరించే విధంగా క్వియర్ సంబంధాలు అధికారిక సమానత్వం సాధించడానికి గుర్తింపు, కేటాయింపుల కోసం చేసే వాదనల్లో ఆ అవగాహన ప్రతిబింబిస్తుంది. ఈ వ్యూహం ద్వారా క్వియర్ సంబంధాలకి చట్టబద్ధమైన గుర్తింపు మాత్రం చాలు అనుకోవడం వల్ల క్వియర్ సముదాయాల హక్కుల రక్షణకి పరిమితమైన పరిష్కారం మాత్రమే దొరుకుతుందని సూచిస్తుంది. దీనికి సామాజిక, ఆర్థిక న్యాయం కోసం డిమాండ్లు కూడా జతవ్వాలి , ప్రత్యేకించి ఇతర పోరాటాలకు ప్రాధాన్యత ఇచ్చే వారికి ఇది ముఖ్యం. క్వియర్ సముదాయాల్లో భౌతిక సంక్షేమ విషయాల్లో ఉన్న స్థూల అసమానత్వాలు కలిగి ఉండటం చూస్తే, చారిత్రక అన్యాయాలను తొలగించడానికి " వైవాహిక సమానత్వం " అనే వాదనలు కేవలం ప్రతీకాత్మకంగా నిలుస్తాయి.

**1.1.10** నిజానికి సెంటర్ ఫర్ హెల్త్ ఈక్విటీ, లా & పాలసీ నిర్వహించిన కమ్యూనిటీ సంప్రదింపుల లో పాల్గొన్న వాళ్ళు వైవాహిక స్థితి నుంచి సామాజిక, ఆర్థిక హక్కులను వేరుగా చూడాలని ఈ పేపర్ లో వివరించిన ఆలోచనని సమర్థించారు. సంక్షోభాల్లో ఉండే క్వియర్ వ్యక్తులకు న్యాయ సహాయం, సహకారం ఇచ్చే కమ్యూనిటీ కార్యకర్తలు, లాయర్లు, సంబంధాలకి చట్టబద్ధమైన గుర్తింపు ఇవ్వడం అన్ని సమస్యలకి ఏకైక పరిష్కారం కాదని నొక్కి వక్కాణించారు. ఒక సముదాయంగా ఆశ్రయ గృహాలు, కావలిసిన ఇళ్ళు , మానసిక ఆరోగ్య సంరక్షణ, ఉపాధి అవకాశాలు, న్యాయ సహాయం ఇంకా ఇతర సేవలు[29] అందించడానికి నిబద్ధతతో ప్రయత్నాలు చేసి వనరులు కల్పిస్తూ క్వియర్ వ్యక్తుల కు జెండర్, కులం, వర్గం, వైకల్యం ఆధారంగా ఉండే బలహీనతలను తగ్గించడానికి ప్రయత్నించాలి.

---

26 *Udit Sood & Ors. v Union of India and Anr*., WP(C) 2574/2021

27 The End of Criminality? The Synecdochic Symbolism of Section 377, Aniruddha Dutta, NUJS Review, 13 NUJS L. Rev 3 (2020)

28 Fraser, Nancy (1998). 'Social Justice in the Age of Identity Politics: Redistribution, Recognition, Participation', Discussion Papers, Research Unit: Organization and Employment FS | 98-108, WZB Berlin Social Science Centre

29 రచయితలు 13 ఫిబ్రవరి 2021 నాటి C-HELP ద్వారా నిర్వహించబడిన వర్చువల్ కమ్యూనిటీ సంప్రదింపుల నిమిషాల కాపీని కలిగి ఉన్నారు

**1.1.11** ఈ పేపర్ యొక్క ఉద్దేశ్యం క్వియర్ సంబంధాల చట్టబద్ధ గుర్తింపుకు సంబంధించి వచ్చే సమస్యలని తెలియజెప్పడం, అలాగే వైవాహిక స్థితితో సంబంధం లేకుండా సామాజిక, ఆర్థిక హక్కుల యాక్సెస్ ఉండే విధంగా ప్రతిస్పందనను సూచించడం. చట్టపరమైన ప్రక్రియల్లో పాల్గొని కమ్యూనిటీ యొక్క విభిన్న అవసరాలు, డిమాండ్లను ప్రతిబింబించే మార్పుని సృష్టించడం, క్వియర్ కమ్యూనిటీలో చర్చలు ప్రేరేపించడం అనే ఆకాంక్షలతో దీన్ని పంచుకోవడం జరిగింది. అలా చేయడంతో, అంతర్లీన అంచనాలతో జెండర్ యొక్క బైనరీ స్వభావం, హెటెరోసెక్సువాలిటీ, మోనోగమి (ఒక్కరే భాగస్వామి ఉండడం), దాంపత్యం అనే అంశాల మీద ఆధారపడి ఉన్న వైవాహిక సంబంధాలలో ఉన్న వ్యక్తులకు మాత్రమే ప్రత్యేకంగా సామాజిక ఆర్థిక హక్కులు రిజర్వ్ చేయబడి ఉండడం , మిగతా వారికి రాజ్యం ఆ అందుబాటులో లేకుండా చేయడం గురించి కొన్ని దశాబ్దాలుగా సంభావితంగా సవాలు చేస్తున్న క్వియర్[30] కార్యకర్తల రాతల నుంచి, చర్చల నుంచి ఈ పేపర్ రూపుదిద్దుకుంది.

**1.1.12.** ఈ పేపర్ మూడు భాగాల్లో విభజించబడింది. మొదటి విభాగం క్వియర్ సంబంధాల చట్ట పరమైన గుర్తింపు కోసం చట్టంతో కమ్యూనిటీల చారిత్రక బంధాన్ని పనిని పరిశీలిస్తుంది. రెండవ విభాగం, వైవాహిక స్థితి ఆధారంగా ఆరోగ్యరక్షణ, హౌసింగ్ , మైంటెనెన్స్, వారసత్వం, సంరక్షకత్వం, భాగస్వామికి అందే ప్రయోజనాలు వగైరా అంశాలలో సామాజిక, ఆర్థిక హక్కులను నియంత్రించే భారతీయ చట్టంలోని ఒక భాగాలను గుర్తించడం. వైవాహిక స్థితితో సంబంధం లేకుండా ఆ హక్కులు క్వియర్ వ్యక్తులకు అందేలా జెండర్, లైంగికత, వివక్ష వ్యతిరేక చట్టం గురించి న్యాయశాస్త్ర సిద్ధాంతాలు పరిణామం చెందుతున్న ఒక బలమైన ఫ్రేంవర్క్ నేపథ్యంలో ఈ చట్టాలని విశ్లేషిస్తుంది. మూడవ విభాగం పైన పేర్కొన్న లక్ష్యాలను పొందడానికి చట్టపరమైన గుర్తింపు కోసం వ్యూహాలను విశ్లేషిస్తుంది.

## 1.2 గుర్తింపు కోసం డిమాండ్లు

**1.2.1** ముందుగా, క్వియర్ కమ్యూనిటీ సంబంధాలకి చట్టబద్ధమైన గుర్తింపు కోసం డిమాండ్, డిమాండ్ యొక్క స్వభావం, సంబంధాల బహుళత్వాన్ని ఉపయుక్తంగా వ్యక్తపరిచారు అనేది తెలుసుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది.

**1.2.2** 1991 లోనే ఎయిడ్స్ భేద్ భావ్ విరోధి ఆందోళన్ (ABVA ) అనే సంస్థ గే పురుషులు, లెస్బియన్ మహిళల మరియు ఇతర సెక్సువల్ మైనారిటీలు అయిన హిజ్రా వంటి వారికి భారతదేశ చట్టాలలో ఉన్న వివాహం, వారసత్వం, దత్తత తదితర వాటిలో హక్కుల రక్షణ కల్పించడం తమ రాజకీయ లక్ష్యంగా వ్యక్తపరిచారు. డీక్రిమినలైజషన్ మాత్రమే కాకుండా వివాహ సమానత్వం విషయంలో క్వియర్ సముదాయాల్లో ఏకాభిప్రాయం లేకపోవడం అనే విషయాన్ని భారతదేశంలో సమలైంగికత్వం[31] పరిస్థితి గురించి రాసిన రిపోర్టులో తెలిపారు.

**1.2.3** చట్టంలో తమ సంబంధాలకి గుర్తింపు కోరుకుంటున్న లెస్బియన్ జంటల అభ్యర్థనల

---

30 క్వియర్ అనే పదం ప్రవర్తన, గుర్తింపు మరియు/లేదా వ్యక్తీకరణలో జెండర్ మరియు లైంగికత యొక్క నిబంధనలను ప్రశ్నించే వ్యక్తులను సూచించే సమగ్ర పదంగా ఉపయోగించబడుతుంది.
31 లెస్ ద్యాన్ గే, భారతదేశంలో స్వలింగసంపర్క స్థితిపై పౌరుల నివేదిక, AIDS భేద్భవ విరోధి ఆందోళన్ (AIDS వివక్ష వ్యతిరేక ఉద్యమం), న్యూఢిల్లీ (1991) @ pgs. 4-6.

వృత్తాంతాలపై ఈ నివేదిక రూపొందించబడింది. చట్టపరమైన గుర్తింపు లేకపోవడం వల్ల తమ సంబంధాలు విచ్ఛిన్నం[32] అయిన తర్వాత మానసిక ఆరోగ్య సేవలకు ప్రాప్యత లేకపోవడం వలన పర్యవసానంగా ఆత్మహత్యకి పాల్పడే అవకాశాలు ఉండడాన్ని చెప్పారు. లెస్బియన్ సంబంధాల గుర్తింపు లేకపోవడం కూడా లెస్బియన్ స్త్రీలను వారి భాగస్వాములకు వదిలిపెట్టి తగిన పరిష్కారం లేకుండా మరియు బలహీనపరిచే అభద్రతా పరిస్థితులలో పురుషులను వివాహం చేసుకోవాలని ఒత్తిడి చేయడం లో, కుటుంబాలు మరింత తీవ్రమవుతున్నాయని పేర్కొన్నారు[33]. ఈ నేపథ్యంలో, లెస్బియన్ మహిళలు చట్టపరమైన గుర్తింపు సామాజిక ఆర్థిక అంశాలపై ఆధారపడి వారి ఎంచుకున్న కుటుంబాన్ని నిర్మించుకోవడానికి రక్షణ కల్పిస్తుంది అని సూచించారు[34].

**1.2.4** తాము జీవితంలో ఒంటరి వ్యక్తులుగా సామాజిక , ఆర్థిక అనిశ్చితత్వానికి గురవ్వడానికి చట్టంలో క్వియర్ సంబంధాలకు గుర్తింపు లేకపోవడం కారణం అని గే, బై సెక్సువల్, క్వియర్ పురుషులు పదే పదే ఉదహరించారు. అదనంగా, కుటుంబాల్లో ఉన్న హింస, నిరాదరణ వల్ల బతుకుదెరువు కోసం వ్యభిచారం కూడా చేసినట్టు క్వియర్ పురుషులు నివేదించారు.[35]

**1.2.5** భారతదేశంలో వివాహ చట్టాల ప్రకారం వివాహ బంధంలో దాంపత్యం అతి ముఖ్యమైనది అవ్వడం గురించి ABVA ప్రశ్నించింది, అలాగే సామాజిక , ఆర్థిక హక్కుల రక్షణ కోసం లైంగిక చర్యలో పాల్గొనకుండా సహజీవనం చేసే స్నేహితుల కుటుంబాలకి కూడా చట్టపరమైన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేసింది[36]. తమ డిమాండ్ల చార్టర్ లో, *స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ 1954* లో లెస్బియన్, గే, బై సెక్సువల్, ఇంటర్ సెక్స్ వ్యక్తులని కూడా చేర్చాలని ABVA సవరణలు సిఫార్సు చేసింది. ఆ సవరణల్లో దత్తత తీసుకునే హక్కు, భాగస్వామివీలునామా ని అమలు పరచ గలగడం, వారసత్వం మొదలైన ప్రయోజనాలు ప్రస్తావించింది. ప్రత్యామ్నాయంగా, క్వియర్ వ్యక్తుల[37] కుటుంబ జీవనాన్ని వ్యవస్థీకృతం చేయడానికి ఒంటరి వ్యక్తుల మధ్య స్నేహ ఒప్పందాన్ని (*మైత్రి ఖరార్* )[38] చట్టపరంగా గుర్తించమని సిఫారసు చేసింది. ఇప్పుడు గుజరాత్ లో చట్ట విరోధం అయినప్పటికీ, ఒకప్పుడు గుజరాత్ లోపల[39], వెలుపల లెస్బియన్ మహిళలు మరింత ఆర్థిక మద్దతు భద్రపరచుకోవడానికి, తమ హక్కులు వినియోగించుకోవడానికి క్రమబద్ధీకరించుకునే *మైత్రి ఖరార్* ఒప్పందాలు అవకాశాన్ని ఇచ్చాయి. దాని చెల్లుబాటుపై ప్రశ్నలు ఉన్నప్పటికీ, తమ సంబంధాలకి చట్టపరమైన గుర్తింపు లేనందు వల్ల లెస్బియన్

---

32 *Ibid,* pgs. 6-7, 10

33 *Id* at 31, pg. 9

34 *Id* at 31, pg. 12

35 *Id* at 31, pgs. 10-11

36 *Id* at 31, pg. 51

37 *Id* at 31, pgs. 68-69

38 మినాక్షీ జవెర్‌భాయ్ జెత్వా v గుజరాత్ రాష్ట్రం, (2000) 41 (2) GLR 1336లో మైత్రి కరార్ (స్నేహ ఒప్పందాలు) చెల్లుబాటు కాదని గుజరాత్ హైకోర్టు ప్రకటించింది. వివాహిత పురుషులు ప్రత్యక్ష ప్రసారంలో ప్రవేశించే నిర్దిష్ట సందర్భంలో ఈ ప్రకటన ఉద్భవించింది. -గుజరాత్‌లో హిందూ వివాహ చట్టం, 1955 ప్రకారం పెద్ద భార్యలకు వ్యతిరేకంగా నిషేధం నుండి తప్పించుకోవడానికి మహిళలతో సంబంధాలలో.

39 Rights in Intimate Relationships: Towards an Inclusive and Just Framework of Women's Rights and the Family, Partners for Law in Development (2010), at pgs. పేజీలలో

జంటలు ఇలాంటి ఏర్పాట్లపై ఆధారపడడం కొనసాగుతుంది.[40]

**1.2.6** 1999 లో స్త్రీవాద, లెస్బియన్, బై సెక్సువల్, ట్రాన్స్ మహిళల కలెక్టివ్ లు, స్త్రీ సంగం (ఇప్పుడు లెస్బియన్స్ అండ్ బై సెక్సువల్స్ ఇన్ యాక్షన్ - లేబియా అని పిలవబడుతుంది) మరియు ఫోరమ్ ఎగైనెస్ట్ ఒప్రెషన్, మూడు డిమాండ్లను ముందుంచారు : (i ) డీక్రిమినలైజేషన్ (ii) వివక్ష వ్యతిరేకత (iii ) సహజీవన భాగస్వామ్యం హక్కులు.[41]

**1.2.7** విభిన్న రూపాల్లో ఉండే క్వియర్ కుటుంబాలకి చట్టపరమైన గుర్తింపు అవసరాన్ని ఆ కలెక్టివ్ లు రచించాయి - ఒకే పేరెంట్ ఉన్న కుటుంబాలు, సహజీవన భాగస్వామ్యం, పలువురు వ్యక్తుల సంబంధిత (కేవలం దాంపత్యం కాదు) కుటుంబాలు మొదలైనవి[42]. అలాంటి కుటుంబాలకి గుర్తింపు కోసం డిమాండ్లు జెండర్- సమాన/న్యాయ చట్ట రూపం కావాలి అనే దృక్కోణం నుంచి వచ్చినది, ముఖ్యంగా, దాంపత్యం ద్వారా నిర్వచించబడని, వివాహ వ్యవస్థ లో లేని భాగస్వామ్య బంధాల వంటి ఏర్పాట్లలో హెటెరోసెక్సువల్ తో పాటు క్వియర్ వ్యక్తుల సమూహాలని కూడా చేర్చేలా కుటుంబం అనే ఆలోచనని విస్తృత పరచాలి అనే కోరిక నుంచి వచ్చింది[43].

**1.2.8** భిన్న రూపాల క్వియర్ కుటుంబాలకి చట్టపరమైన గుర్తింపు అనే అవసరం వైవాహిక స్థితి ఆధారంగా వ్యక్తులకు పరిమితమైన ఎన్నో సామాజిక, ఆర్థిక హక్కులు వారికి కూడా అందాలనే డిమాండ్ పై ప్రాథమికంగా ఆధారపడి ఉంది: భాగస్వామి యొక్క ఆర్థిక హక్కులు మరియు బాధ్యతలు, ఉమ్మడి పన్ను విధింపు, ఉమ్మడి బీమా, వయోవృద్ధుల పెన్షన్ వంటి సామాజిక ప్రయోజనాలు, ఒంటరి పేరెంట్ కి వచ్చే ప్రయోజనాలు, అప్పు, తనఖా ఋణం, ఆస్తి యొక్క ఉమ్మడి యాజమాన్యం, వారసత్వం, భాగస్వామి చివరి దశలో ఉన్న పరిస్థితుల్లో దగ్గరి బంధువుగా ప్రత్యేక హక్కు, మరణానంతర ప్రయోజనాలు, పిల్లల సంరక్షణ హక్కులు, పిల్లల రక్షణ బాధ్యత, దత్తత, సాంకేతికత పునరుత్పత్తి అందుబాటులో ఉండడం, రెండు వేర్వేరు దేశాలకి చెందిన వారైతే వలస వెళ్లే హక్కులు.[44]

**1.2.9** 2013 లో, పుట్టినప్పుడు స్త్రీ అనే జెండర్ కేటాయించబడిన క్వియర్ వ్యక్తుల అనుభవాలు డాక్యుమెంట్ చేయడానికి లేబియా చేపట్టిన ఒక అధ్యయనం ఒక సిఫారసు చేసింది. పౌర భాగస్వామ్యాన్ని (సివిల్ పార్ట్నర్షిప్) చట్టపరంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దీని వల్ల హెటెరోసెక్సువల్ జంటలకి ఉండే ఆస్తి హక్కులు, ఉమ్మడి బ్యాంకు ఖాతా హక్కు, భాగస్వామికి సంబంధించి వైద్యపరమైన నిర్ణయాలు తీసుకునే హక్కు, భాగస్వామిని విల్ లో నామినేట్ చేయగలిగే

---

40 భారతదేశంలోని స్వలింగ జంటలు 'వివాహం' చేసుకోవడానికి గుజరాతీ పద్ధతిని ఉపయోగిస్తున్నారు, ఒంకార్ ఖండేకర్, లైవ్‌మింట్, 05.10.2020

41 Humjinsi, A Resource Book on Lesbian, Gay and Bisexual Rights in India, Edited and Compiled by Bina Fernandez, India Centre for Human Rights and Law (1999)

42 *Ibid,* pg.

43 *Id* at 41, pg. 83-88

44 *Id* at 41, pg. 16-19, 66-72

హక్కు వంటివన్నీ సమానంగా అంది చారిత్రక అణచివేతకు పరిష్కారం దిశగా ఒక అడుగు పడుతుందని ఆ సిఫార్సు సారాంశం[45].

**1.2.10** 2018 లో యూనిఫామ్ సివిల్ కోడ్ అమలుపై లా కమిషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన సంప్రదింపులకి స్పందిస్తూ క్వియర్, స్త్రీవాద, లెస్బియన్, బై సెక్సువల్, ట్రాన్స్ * (LBT) కార్యకర్తలు కొన్ని సిఫార్సులు చేసారు- వైవాహిక లేక దాంపత్య స్థితితో సంబంధం లేకుండా విభిన్న రూపాల్లో ఉండే క్వియర్ కుటుంబాలని గుర్తించడం, చట్టంలో భాగం చేయడం, అలాగే ముఖ్యంగా దత్తత, వారసత్వ చట్టాల్లో జెండర్ పట్టింపు లేకుండా చూడడం. అదనంగా వాళ్ళు వైవాహిక లేక కుటుంబ సంబంధ స్థితితో సంబంధం లేకుండా చట్టపరమైన ప్రతినిధులను నామినేట్ చేయడానికి ఈ పేర్కొన్న అంశాలలో మార్గదర్శకాలు జారీ చేయాలని సిఫార్సు చేసారు: నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కోల్పోయిన జీవిత భాగస్వామి తరఫున జీవన క్రమంలో వచ్చే వ్యవహారాలలో నిర్ణయాలు తీసుకోవడానికి , మైనర్ పిల్లల రక్షణ బాధ్యత, చట్టపరమైన వారసులను నామినేట్ చేయడానికి, జీవితం ముగింపు దశలో సంరక్షణ తదితరవి. ఈ అంశాలలో తమ నిర్ణయాలను తీసుకునేప్పుడు పుట్టిళ్ల నుంచి ఎదురయ్యే జోక్యాల నుంచి హింస నుంచి రక్షణగా ఆ మార్గదర్శకాలు ఉపయోగపడతాయి[46].

**1.2.11** 2019 ఆరంభం లో సంపూర్ణ (ట్రాన్స్, ఇంటర్ సెక్స్, జెండర్ నాన్ బైనరీ వ్యక్తుల కలెక్టివ్) హక్కుల మేనిఫెస్టో ఒకటి ప్రచురించింది. ఆ మేనిఫెస్టో భిన్నమైన జెండర్ గుర్తింపుల కు, వ్యక్తీకరణల[47] విస్తారమైన స్పెక్ట్రమ్ కి చట్టంలో గుర్తింపు ప్రధానంగా కోరుతుంది; తద్వారా జనాభా లెక్కల్లో అటువంటి వ్యక్తుల సంఖ్య సరైన రీతిలో ప్రతిబింబించి విధానాలకి, బడ్జెట్ కి సంబంధించిన రాష్ట్ర తోడ్పాటు అందేలా పని చేయడానికి సహాయ పడుతుంది. ఈ కలెక్టివ్ రాజ్యంతో ట్రాన్స్, ఇంటర్ సెక్స్, జెండర్ నాన్ బైనరీ వ్యక్తుల వివాహం, వారసత్వం, పునరుత్పత్తి హక్కులు, దత్తత, ఇతర చట్టాలలో[48] సమాన హక్కుల కోసం పని చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, అంతేగాక ట్రాన్స్ జెండర్ వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం, 2019 కింద కేవలం కుటుంబం అంటే కేవలం రక్తసంబంధం, పెళ్లి లేక దత్తత ఆధారంగా అని చూడడం హిజ్రా ఘరానా/ పరివారాలను[49] బహిష్కరించే విధంగా ఉందని భావిస్తుంది.

**1.2.12** ఎల్.జి.బి.టీ+ వ్యక్తులను కూడా పరిగణించే విధంగా చట్టంలో సంస్కరణలు చేపట్టాలనే

45 Breaking the Binary: Understanding Concerns and Realities of Queer Persons Assigned Gender Female at Birth Across a Spectrum of Lived Gender Identities, A Study by LABIA – A Queer Feminist LBT Collective (April 2013)

46 Chayanika Shah, Minakshi Sanyal, Maya Sharma, Rituparna Borah, Rumi Harish, Deepti Sharma and Jaya Sharma, Response to Law Commission on Uniform Civil Code (July 2018); Available at: http://orinam.net/lci-response-lbt-2018/

47 ట్రాన్స్*, ఇంటర్‌సెక్స్ మరియు జెండర్ నాన్-బైనరీ వ్యక్తులు సాంస్కృతిక, భౌగోళిక మరియు చారిత్రక నామకరణాల ద్వారా వెళతారు. కొన్ని ట్రాన్స్ ఫెమినైన్ గుర్తింపులు మరియు వ్యక్తీకరణలు: తిరునంగై, మంగళముఖి, అరవాణి, హిజ్రా, కోతి, కిన్నార్, జోగప్ప, శివ శక్తి, ట్రాన్స్ ఫెమినైన్ అనుభవం ఉన్న వ్యక్తులు. కొన్ని ట్రాన్స్ మగ గుర్తింపులు మరియు వ్యక్తీకరణలు: తిరుణంబి, గండబాసక, బాబు, భయ్యా, ట్రాన్స్ మగ అనుభవం ఉన్న వ్యక్తులు. నాన్-బైనరియన్ మరియు జెండర్ నాన్-బైనరీ ఐడెంటిటీలు మరియు పైన పేర్కొన్న వాటికి అనుగుణంగా లేని వ్యక్తీకరణలు ఉన్నాయి; *Infra* at 42

48 A Manifesto for Rights of Trans, Intersex and Gender Non-Binary Persons, Sampoorna (2019); Available at: https://sampoornaindiablog.wordpress.com/2019/02/25/a-manifesto-for-rights-of-trans-intersex-gender-non- binary-indians/

49 *Id* at 16

ఉద్దేశంతో చేపట్టిన సంప్రదింపులలో క్వియర్ , ఫెమినిస్ట్, ఎల్జీబీటీ కార్యకర్తలు పెళ్లి నిర్వచనం మారాలనే ఆలోచనని ప్రతిపాదించారు. పెళ్లి అనేది ఆర్థిక, భావోద్వేగాల పరస్పర ఆధారిత సంబంధంగా చూడాలని, చట్టంలో కుటుంబానికి వివరణ విస్తృతంగా ఉండి హిజ్రా ఘరానాల వంటి వివాహేతర బంధుత్వాల నెట్వర్క్లని కూడా కలిపి చూసేలా ఉండాలని వారి డిమాండ్, అదే విధంగా సాంప్రదాయక కుటుంబ వ్యవస్థలో[50] తమకి గుర్తింపు కోరుకోని క్వియర్ వ్యక్తులకి ప్రతికూలంగా చట్ట సంస్కరణలు ఉండరాదని వాదించారు.

**1.2.13** షెడ్యూల్ కులాల చారిత్రిక అణచివేతని[51] పరిష్కరించడానికి కులాంతర వివాహాలు, ఇతర సామాజిక భద్రతా చర్యలను చేపట్టిన తమిళనాడు అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని కార్యకర్తలు సిఫారసు చేసారు.

**1.2.14** చట్టంతో క్వియర్ కమ్యూనిటీల సంప్రదింపుల చరిత్ర ప్రయాణం లో  కొన్ని కోరికలను స్పష్టంగా వ్యక్తపరిచింది - తప్పనిసరి హెటేరో సెక్సువాలిటీ , ఒకే భాగస్వామి కలిగి ఉండడం, దాంపత్యం[52] అనే నమూనాలో సమీకరణ చెందని, ఆర్థికంగా పరస్పర ఆధారిత, ఒకరి సంరక్షణ ఒకరు చూసుకునే బంధాలు మూలంగా ఉన్న వైవిధ్యమైన బంధాల కు చట్టంలో గుర్తింపు ఉండాలని కోరుకుంటున్నాయి.

### 1.3 న్యాయ పరమైన పరిష్కారాలు కోరుకుంటూ

**1.3.1** ఐపీసీ లోని సెక్షన్ 377 రాజ్యాంగ వ్యతిరేకమని 2009 లో మొదటిసారి ఢిల్లీ హైకోర్టు ప్రకటించక మునుపే తమ సంబంధాలకు వ్యతిరేకత తెలుపుతున్న పుట్టింటి వారి నుంచి గానీ ఇతరుల నుంచి గానీ రక్షణ కోరుతూ క్వియర్ వ్యక్తులు హై కోర్టులని ఆశ్రయించారు. ఐతే ఆ క్షణం వరకు కూడా సమలైంగికతని చట్టం నేరంగా పరిగణించడం వల్ల 1947 నుంచి 2009 మధ్య కాలంలో రక్షణ కోసం క్వియర్ వ్యక్తులు వేసిన కేసుల రికార్డులలో జెండర్ గానీ లైంగికత గానీ సరిగ్గా సూచించబడలేదు[53]. యాంటీ సోడోమి చట్టం ప్రకారం అప్పట్లో గే లేదా లెస్బియన్ అని గుర్తించుకుని లైంగిక  సంబంధం కలిగి ఉండడం శిక్షార్హం. క్వీర్నెస్ ఇలా కనిపించకుండా చేయడం వల్ల, తమ సంబంధాల గురించి సరిగ్గా వ్యక్తీకరించక లేక పోవడం వల్ల కేసుల్లో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి, దాంతో కోర్టులు తమ అధికార పరిధిని అమలు చేయకుండా క్వియర్ వ్యక్తులను తమ పుట్టిన కుటుంబాలతోనే ఉండాలని ఆదేశాలు ఇచ్చేవి.

---

50 Making Indian Laws LGBT+ Inclusive, Vidhi Centre for Legal Policy (2019)

51 *Ibid,* pgs. 33-34

52 నిర్బంధ భిన్న లింగ సంపర్కం, భిన్న లింగ సంపర్కం యొక్క సహజ స్థితి, మరియు ఈ కట్టుబాటు నుండి విచలనం అననుకూలమైనదిగా పరిగణించబడుతుంది మరియు సమాజం మరియు చట్టం ద్వారా శిక్షించబడుతుంది. నిర్బంధ ఏక భాగస్వామి  మరియు దాంపత్యం యొక్క ఆలోచనలు ఒకే విధమైన అంచనాలపై స్థాపించబడ్డాయి మరియు సామాజిక మరియు చట్టపరమైన సంస్థలు కూడా అలాంటి నిబంధనలకు అనుగుణంగా లేదా వైదొలిగినందుకు వ్యక్తులకు ప్రతిఫలాన్ని లేదా శిక్షిస్తాయి అందిస్తాయి. *See*: Rich, Adrienne. “Compulsory Heterosexuality and Lesbian Existence.” *Signs*, Vol. 5, No. 4, 1980, pp. 631–660.

53 Ponni Arasu and Priya Thangarajah, *Queer Women and Habeas Corpus in India: The Love that Blinds the Court,* 19(3) Indian Journal of Gender Studies 413 (2012)

**1.3.2** ట్రాన్స్ జెండర్ వ్యక్తులకి తమ జెండర్ ని స్వయంగా నిర్ధారించుకోవడానికి చట్టబద్ధత కల్పించిన NALSA తీర్పు, సమలైంగికత నేరం కాదని చెప్పిన నవతేజ్ తీర్పు వచ్చిన తర్వాత కూడా న్యాయం పొందడానికి క్వియర్ వ్యక్తులు ఇప్పటికీ సవాళ్లు ఎదుర్కొంటున్నారు. చట్టంలో క్వియర్ సంబంధాలు మరియు భాగస్వామ్య హక్కుల చెల్లుబాటు విషయంలో అస్పష్టత వల్ల వాళ్ళ దుర్బలత్వం పెరుగుతుంది, తమ కుటుంబాల నుంచి ఇతరుల నుంచి హక్కుల ఉల్లంఘన, జోక్యం కూడా పెరుగుతుంది. ప్రస్తుతం క్వియర్ జంటలు రక్షణ కోసం ఇతర పరిష్కారాల కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 (రిట్లు జారీ చేసే హై కోర్ట్ అధికారం) లేదా సెక్షన్ 482 Cr.P.C, (స్వాభవికమైన హాయ్ కోర్ట్ అధికారాల్ని కాపాడుతూ) 1973 కింద కోర్టులని రక్షణ, పరిష్కారాల కోసం ఆశ్రయిస్తున్నారు.

**1.3.3** అక్టోబర్ 2018 లో ( నవతేజ్ తీర్పు వచ్చిన నెలకి). మద్రాస్ హైకోర్టు ఒక రాజకీయ గ్రూప్ కి చెందిన కుటుంబం, నుంచి బెదిరింపులు, వేధింపులు ఎదుర్కొంటున్న ఒక పురుషుడికి అతని ట్రాన్స్ భాగస్వామికి పోలీస్ రక్షణ కల్పించింది[54]. కులాంతర మతాంతర వివాహం చేసుకున్న జంటలకు[55] రక్షణ కల్పించినట్టే పెళ్లి చేస్కొని కుటుంబం నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటున్న ట్రాన్స్ జెండర్ వ్యక్తులను చట్టంలో అలాంటి రక్షణ కల్పించాలి అని కోర్టు ఉదహరించింది .

**1.3.4** మళ్ళీ అక్టోబర్ 2018 లో ఢిల్లీ హైకోర్టు ఇద్దరు యువతులకు తమ సంబంధం కారణంగా కుటుంబం నుంచి హింసాత్మక బెదిరింపులు ఎదుర్కొంటున్నందున పోలీస్ రక్షణ ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడంతో పాటు ఆ ఇద్దరు యువతులకు సహకరించకుండా అసంబద్ధమైన క్రిమినల్ కేసు వేస్తానని బెదిరించిన పోలీస్ ఆఫీసర్ పైన చర్యలు చేపట్టాలని డిపార్టుమెంటుకి సూచించింది.[56]

**1.3.5** జనవరి 2019లో కలకత్తా హైకోర్టు ఒక లెస్బియన్ మహిళ నుంచి పిటిషన్ స్వీకరించింది, చట్టవిరుద్ధంగా నిర్బంధించిన తన భాగస్వామిని కుటుంబం నుంచి విడిపించమని ఆమె కోర్టుని ఆశ్రయించింది. కోర్టు ముందు ప్రవేశపెట్టిన తర్వాత నిర్బంధింప బడిన మహిళ తనకి తల్లితోనే ఉండాలని చెప్పడంతో ఆ కేసుని కొట్టేసింది.[57]

**1.3.6** ఏప్రిల్ 2019 లో కుటుంబం నుంచి బెదిరింపులు ఎదుర్కొంటున్న ఒక మహిళా సమలైంగిక జంటకి ఢిల్లీ హైకోర్టు పోలీస్ రక్షణ కల్పించాలని ఆదేశించింది.[58]

**1.3.7** జులై 2019లో ఢిల్లీ హైకోర్టు ఒక ట్రాన్స్ పురుషుడు తన భాగస్వామిని బంధువుల అక్రమ నిర్బంధం నుంచి విడిపించాలని దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్ ని, ఆ యువతి తన తల్లితండ్రులతో ఉండాలని అనుకున్నందువల్ల తిరస్కరించింది.[59]

---

54 *Mansur Rahman v Superintendent of Police*, 2018 SCC Online Mad 3250.

55 *Lata Singh v State of Uttar Pradesh*, (2006) 5 SCC 475

56 *Sadhana Sinsinwar and Another v State & Ors*., WP (Crl) No. 3005 of 2018 disposed of by final order dated 01.10.2018

57 *SSG v State of West Bengal*, Writ Petition No. 23120(W) of 2018, disposed of by final order dated 29.01.2019

58 *Bhawna and Others v State and Others*, WP (Crl) No. 1075 of 2019, order dt. 12.04.2019

59 *Monu Rajput v State*, 2019 SCC Online Del 9154

**1.3.8** జూన్ 2020లో ఉత్తరాఖండ్ హైకోర్టు ఒక మహిళ వేసిన హెబియస్ కార్పస్ పిటిషన్ ని స్వీకరించింది. మహిళ అయిన తన భాగస్వామిని ఆమె కుటుంబ సభ్యులు చట్టవిరుద్ధంగా నిర్బంధించారని తను ఫిర్యాదు చేసింది. మొదట ఆ బంధింపబడిన మహిళ ఫిర్యాదు ఇచ్చిన తన భాగస్వామితో ఉండాలని ఉన్నట్టు, తన ఇష్టానికి వ్యతిరేకంగా నిర్బంధించినట్టు చేసిన ఆరోపణలు నిజమేనని నిర్ధారించింది. కానీ ఆ తర్వాతి విచారణలో కోర్టు ముందు తన మాటని వెనక్కి తీస్కుని కుటుంబంతోనే ఉండాలని ఉన్నట్టు చెప్పింది.[60]

**1.3.9** జులై 2020లో తమ కుటుంబాల నుంచి బెదిరింపులు ఎదుర్కొంటూ సహాయం కోసం కోర్టుని కోరిన ఇద్దరు మహిళలకి పంజాబ్-హర్యానా హైకోర్టు పోలీస్ రక్షణ కల్పించింది. ఆ ఇద్దరి సంబంధం చెల్లుబాటు అవుతుందా లేదా అనే విషయం లెక్కలోకి తీసుకోకుండా వాళ్ళిద్దరూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం వారి జీవితానికి స్వేచ్ఛకు రక్షణ పొందడానికి అర్హులు అని చెప్పింది. [61]

**1.3.10** నవంబర్ 2020లో కుటుంబం మరియు ఇతరుల నుంచి హింస ఉండచ్చని అనుమానించిన సహజీవనం చేస్తున్న ఒక లెస్బియన్ జంటకి అలహాబాద్ హైకోర్టు పోలీస్ రక్షణ కల్పించింది.[62]

**1.3.11** డిసెంబర్ 2020లో తన భాగస్వామిని అతని కుటుంబమే ఎత్తుకు పోయినట్టు, అతని విడుదల కోసం కర్ణాటక హైకోర్టు ముందు ఒక గే వ్యక్తి వేసిన పిటిషన్ ఆ భాగస్వామి తన కుటుంబంతో ఇష్టానుసారంగా ఉన్నట్టు ప్రకటించడంతో విఫలమయ్యింది.[63]

**1.3.12** జనవరి 2021లో ఒక లెస్బియన్ జంటకి కుటుంబ సభ్యుల నుంచి హింస ఎదురయ్యే అవకాశం ఉన్నందున అలహాబాద్ హైకోర్టు వాళ్లకి మళ్ళీ పోలీస్ రక్షణ కల్పించింది. [64]**1.3.13** క్వియర్ వ్యక్తుల కుటుంబాలు ఆ ఫలానా వ్యక్తులు కనబడట్లేదని ఫిర్యాదు చేసిన తర్వాత ఒకవేళ ఆ వ్యక్తి/జంట తాము తమ ఇష్టంతోనే కలిసి జీవిస్తున్నామని గానీ తమ పుట్టిల్లు వదిలి వచ్చినట్టు గానీ చెప్తే ఆ ఫిర్యాదుని తక్షణమే కొట్టేయాలని [65],ఎటువంటి ఇబంది పెట్టకూడదు అని జూన్ 2021లో మద్రాస్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. క్వియర్ సముదాయంతో సంప్రదింపుల వల్ల సంపూర్ణమైన అవగాహన వచ్చిన తర్వాత కోర్టు ఆ కేసు పరిధి దాటి అలోచించి ఆ లెస్బియన్ జంటకి ఉపశమనం కల్పించారు. అంతే కాకుండా LGBTQIA+ వ్యక్తుల సామాజిక మరియు ఆర్థిక హక్కుల రక్షించాలి అని కోర్టు కేంద్ర ప్రభుత్వ అధికారులతో పాటు తమిళనాడు రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయడం ద్వారా

---

60 *Madhu Bala v State of Uttarakhand and Others*, 2020 SCC Online Utt 276

61 *Paramjit Kaur and Another v State of Punjab and Others*, CRWP no. 5042/2020 disposed of by final order dated 20.07.2020

62 *Sultana Mirza and Another v State of Uttar Pradesh*, Writ Petition (C) 17394/2020, disposed of by order dated 02.11.2020

63 *Raunak Roy v State of Karnataka*, WP (C) 85 of 2020, disposed of by final order dated 14.12.2020

64 *Poonam Rani and Another v State of UP and 5 others*, Writ (C) No. 1213 of 2021 disposed of by final order dated 20.01.2021

65 *Sushma and Seema v Commissioner of Police*, final judgment dated 07.06.2021 in WP No. 7284/2021

పూర్తి న్యాయం అందించడానికి రిట్ అధికార పరిధిని ఉపోయోగించింది. ఇందులో భాగంగా “కన్వర్షన్ థెరపీ” ని నిషేధించడంతో పాటు అటువంటి అశాస్త్రీయమైన, హానికరమైన చికిత్సలు ఇచ్చే ఆరోగ్య సంరక్షణ నిపుణుల పైన క్రమశిక్షణ చర్యలు తీసుకునే విధంగా చర్యలు చెప్పటాలి అని కూడా ఉంది

**1.3.14** జులై 2021 లో ఇంట్లోంచి పారిపోయి హింసాత్మక ప్రతిఘటన ఎదుర్కొన్న ఒక క్వియర్ జంటకి ఢిల్లీ హైకోర్టు రక్షణ కల్పించింది (ధనక్[66] . మరింత సందర్భోచితంగా, కులాంతర మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకి సుప్రీం కోర్టు ద్వారా తప్పనిసరి చేయబడ్డ[67] కొన్ని మద్దతు సేవల పరిధిని విస్తరించి, ఢిల్లీ కోర్టు ఆ క్వియర్ జంటకి ఆశ్రయ వసతి కల్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

**1.3.15** దేశవ్యాప్తంగా ఉన్న హైకోర్టులు కులాంతర మతాంతర వివాహాలు చేసుకున్న జంటల ఎంపిక హక్కులని[68] కాపాడటానికి ఎన్నో అభినందనీయమైన ప్రయత్నాలు చేశాయి, అలాగే ఈ చట్ట సంబంధిత వ్యవహారాలని క్వియర్ జంటలకు కోసం కూడా అన్వయించి వాళ్ళ జీవితానికి మరియు స్వేచ్ఛకి సంబంధించిన హక్కులని కాపాడటానికి చర్యలు చేపట్టాయి. అయితే నివేదించబడిన కేసులని సమీక్షించిన తర్వాత ఈ ప్రక్రియ సవాళ్లతో నిండి ఉందని వెల్లడైంది. ఎందుకంటే క్వియర్ వ్యక్తులు తమ కుటుంబాల నుంచి వ్యక్తిగత భద్రత మరియు ఆర్థిక భద్రతకు ఎదురయ్యే బెదిరింపుల మధ్య తమ ఎంపికలని హక్కులని వినియోగించుకునే పరిస్థితి నెలకొని ఉంది. అప్పటికప్పుడు హైకోర్టులని ఆశ్రయించే చట్టపరమైన వ్యూహం వల్ల ప్రాణానికి ముప్పు ఉండే పరిస్థితుల నుంచి తాత్కాలికంగా మాత్రమే ఉపశమనం లభిస్తుంది. మహిళా ఉద్యమాల్లో[69] స్వయం ప్రతిపత్తి మరియు ఎంపిక చేసుకునే సందర్భాల్లో కలిగిన అనుభవాల లాగే సంబంధాలలో ఉన్న క్వియర్ వ్యక్తుల రక్షణ కోసం చట్ట పరంగా తగిన పరిష్కారాలని ఈ వ్యూహం అందించదు .

**1.3.16** సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా వచ్చిన అనేక పోరాటాలల చరిత్రలో క్వియర్ సముదాయాల పోరాటాలు మమేకమై ఉన్నాయి అనే నవతేజ్ బెంచ్ యొక్క పరిశీలనకి ధనక్ ప్రాధాన్యత ఇచ్చింది.[70] ప్రకృతి క్రమానికి విరుద్ధంగా ప్రతిఘటన అనేది కేవలం క్వియర్ ప్రేమలు మరియు లైంగికతలని విముక్తి చేయటానికి మాత్రమే పరిమితం కాదు, భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛకి జెండర్, కులం, వర్గం, మతం వంటివి విధించే పరిమితులని కూల్చివేయడం అనే డిమాండ్లు కూడా ఇందులో భాగం. క్వియర్ సముదాయాల మద్దతుగా సేవలు అందించే ఉన్న కొన్ని సంస్థలతో సి-హెల్ప్ జరిపిన సంప్రదింపుల ప్రకారం అనుకూలంగా ఉండే కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ పారిపోయి వచ్చిన క్వియర్ జంటల ఇబ్బందులు ముగిసే పరిస్థితులు లేవు. క్వియర్ వ్యక్తులు తమ భాగస్వామిని ఎంచుకునే హక్కుని గౌరవించి సంరక్షించడంతో పాటు ప్రభుత్వం పారిపోయి వచ్చిన క్వియర్ జంటలకు ఆ హక్కులని

---

66 *Dhanak of Humanity and others v. State of NCT and another*, WP (Crl) No. 1321/2021 disposed of by final order dated 23.07.2021

67 *Shakti Vahini v. Union of India and others*, (2018) 7 SCC 192

68 *Dr. Sanghamitra Acharya v NCT of Delhi*, 2018 SCC Online Del 8450, para. 66-70

69 Women's Right to Choose If, When and Whom to Marry, Association for Advocacy and Legal Initiatives (AALI), Lucknow (2003), pgs. 6-8

70 *Id* at 4, paragraph 385

వినియోగించుకోవడానికి సరైన సహకార సేవలను అందుబాటులో ఉండేలా చూడాలి. సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా ఉండే అడ్డంకులు అలాంటి జంటలకి షెల్టర్ హోమ్స్, ఇల్లు, మానసిక ఆరోగ్య సేవలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు న్యాయ సేవలు మరియు ఇతర సేవలు అందించి హక్కులు వినియోగించుకునే సహకారం ఇవ్వాలి .[71]

**1.3.17** సంబంధాలకి చట్టపరమైన గుర్తింపు ఇవ్వడం వల్ల పుట్టిన కుటుంబాల నుంచి ఎదురయ్యే నిర్వేతుక జోక్యం మరియు హింసని పూర్తిగా తొలగించ లేకపోయినా ఎంతోకొంత తగ్గించవచ్చు అని ఊహించవచ్చు. కులాంతర వివాహాలు[72] చేసుకున్న జంటల అనుభవం ప్రకారం చారిత్రాత్మకంగా అణచివేతకు గురైన వర్గాలకి చెందిన జంటలకి రాష్ట్రం సామాజిక భద్రత హక్కులని కల్పించాలి. తమిళనాడులో షెడ్యూల్డ్ క్యాస్ట్ వర్గాల పెళ్ళిళ్ళకి 'డాక్టర్ అంబేద్కర్ స్కీం ఫర్ సోషల్ ఇంటిగ్రేషన్ త్రూ ఇంటర్ క్యాస్ట్ మ్యారేజెస్(కులాంతర వివాహాల ద్వారా సామాజిక ఏకీకరణ పథకం)' అలాంటి ఒక స్కీం. వాస్తవానికి క్వియర్ సంబందాలకి చట్టపరమైన గుర్తింపు కోసం జరిగే న్యాయపరమైన దావాలలో సంఘ నిర్వహణ, అడ్వకేసి మరియు సమాజంలో క్వియర్ వ్యక్తుల స్థానం కోసం సామాజిక ఉద్యమాలు భాగమై ఉండాలి.

## 2. చట్టపరమైన పరిణామాలు

### 2.1 రాజ్యాంగవాద పరివర్తనం

**2.1.1** మొదట్లో 'అధికారిక సమానత్వం' నుంచి యదార్థమైన సమానత్వం వరకు పరివర్తనం చెందిన విధానంలో రాజ్యాంగంలో సమానత్వం మరియు వివక్ష రహిత చట్టం యొక్క పరిణామం చూడచ్చు. పౌర, రాజకీయ హక్కులు మరియు సామాజిక, రాజకీయ హక్కుల మధ్య ఉన్న సంబంధం ఈ పరిణామంలో చాలా కీలకమైనది. పౌర హక్కులు, రాజకీయ హక్కులు (సమానత్వ హక్కు, వాక్ స్వాతంత్ర్యం, జీవించే హక్కు) రాజ్యాంగంలో మూడో భాగంలో (ప్రాథమిక హక్కులు) పొందుపరచి ఉన్నాయి. వీటిని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్న వ్యక్తుల ద్వారా అమలు చేయచ్చు. మరో వైపు, సామాజిక, ఆర్థిక హక్కులు (న్యాయమైన ప్రతిఫలం, వేతన పంపిణీ, బలహీన వర్గాల ప్రయోజనాల కోసం ఆర్థిక ప్రోత్సాహకాలు) నాలుగో భాగంలో (డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ ఆఫ్ స్టేట్ పాలసీ) లో పొందుపరచి ఉన్నాయి. వీటిని న్యాయస్థానాలు అమలు పరచ లేవు. అయితే, ఈ సూత్రాలు పాలనలో, శాసన ప్రక్రియలో మార్గనిర్దేశం చేస్తాయి.

**2.1.2** మొదట్లో రాజ్యాంగాన్ని ఆమోదించిన రెండు దశాబ్దాల వరకు సుప్రీం కోర్టు ఆమోదించిన అధికారిక

71 క్వియర్ సంబంధాల విషయంలో – కోర్టు ఆమోదం వర్సెస్ సామాజిక ఆమోదం, Diksha Sanyal, August 24, 2021: https://vartagensex.org/insight/2021/08/in-the-matter-of-queer-relationships-court-approval-vs-social- disapproval/

72 *Id* at 12

సమానత్వ విధానం వ్యక్తుల పౌర మరియు రాజకీయ హక్కుల అమలుపై దృష్టి సారించింది. ఐతే, 1975 లో ప్రజా ఉపాధిలో ఎస్సీ ఎస్టీల ప్రమోషన్ లో రిజర్వేషన్ల కేసు తర్వాత సమానత్వం, వివక్ష వ్యతిరేక చట్టం గురించి సుప్రీం కోర్టుకి ఉన్న అవగాహన మారింది. కులం వల్ల వెనుకబడిన వర్గాలకి ప్రజా ఉపాధి అవకాశాలలో సమానత్వం ఒక ప్రాథమిక హక్కు (మూడో భాగంలో ఆర్టికల్ 16) అని, దాన్ని బలహీన వర్గాల ప్రయోజనాల కోసం ఆర్థిక ప్రోత్సాహకాలు (నాలుగో భాగంలో ఆర్టికల్ 46) ఇచ్చే ప్రభుత్వ బాధ్యతలతో కలిపి చూడాలని కోర్టు రిజర్వేషన్ విధాన రాజ్యాంగ చెల్లుబాటుని సమర్థించింది. [73] వాస్తవిక సమానత్వం గురించి ఈ వ్యక్తీకరణ వ్యక్తుల పౌర, రాజకీయ హక్కులని కాపాడాలనే చట్టం నిబద్ధతని, అణగారిన వర్గాల సామాజిక , ఆర్థిక హక్కుల పోరాటాలతో కలిపి రాజ్యాంగం యొక్క పూర్తి సామర్థ్యాన్ని స్వాభావికమైన గుణాన్ని ఉపయోగించింది.

**2.1.3** చట్టాన్ని ఇలా అన్వయించి ఉపయోగించే పద్ధతిని నేడు రాజ్యాంగవాద పరివర్తనం అని అంటున్నారు[74]. సుప్రీం కోర్టు నవతేజ్ లో దీన్ని ఇంకా ముందుకి తీసుకెళ్తూ, బలహీన వర్గాలకి చెందిన వ్యక్తులకి సామాజిక , ఆర్థిక హక్కులు కల్పిస్తే వచ్చే గౌరవం, స్వేచ్ఛ, సమానత్వంతో కూడిన జీవితం సామాజిక పరివర్తనకు ముఖ్యం అని గుర్తించింది (99వ పేరా).

**2.1.4** మన న్యాయస్థానం ఈ ఆలోచనలను ఎక్కువగా దక్షిణాఫ్రికా రాజ్యాంగ న్యాయస్థానం నుండి తీసుకుంది. అధికారిక సమానత్వం యొక్క విధానం వల్ల ఇప్పటికే ఉన్న అసమానతలు ఇంకా లోతుగా స్థిరపడతాయని కోర్టుకి తెలుసు. ఆధిపత్య కుల, వర్గాల చట్ట క్రమ ఏర్పాట్ల వలన పాతుకుపోయిన చారిత్రిక వ్యవస్థీకృత వివక్ష నేపథ్యంలో కోర్టు మన రాజ్యాంగాన్ని చూస్తుంది. ఈ వివక్షని సరైన ప్రభుత్వ చర్యలు మాత్రమే తొలగించగలవు అని కూడా కోర్ట్ భావిస్తుంది (99-105 పేరాలు). విభజన, అన్యాయం, వెలివేతల నుంచి రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం,ప్రాథమిక మానవ హక్కుల వైపు సాగిన చారిత్రక ప్రయాణాన్ని రాజ్యాంగాన్ని అర్థం చేసుకునే ప్రక్రియలో గుర్తించాలి.

**2.1.5** రాజ్యాంగవాద పరివర్తనం లక్ష్యం పౌర,రాజకీయ హక్కులతో (వివక్ష నుంచి స్వేచ్ఛ) పాటు సామాజిక , ఆర్థిక హక్కులు (సమాన అవకాశాలు) కూడా ఏకకాలంలో పొందడం. మరో రకంగా చెప్పాలంటే గుర్తింపు, పునఃపంపిణీ చట్టంలో రాజ్యాంగవాద పరివర్తనంగా వ్యక్తీకరించబడింది[75]. అటువంటి దృష్టితో చట్టం రూపకల్పన, క్వియర్ సంబంధాల గుర్తింపుని, వాటితో పాటు వచ్చే సమస్యలని కూడా చూడాలని మేము ప్రతిపాదిస్తున్నాం. దాని ద్వారా క్వియర్ జీవితాలను మార్చగలిగే అవకాశాలను రూపకల్పన చేస్కోవచ్చు.

## 2.2 జెండర్, లైంగికత, రాజ్యాంగ చట్టం

**2.2.1** గత కొన్ని సంవత్సరాలలో జెండర్, లైంగికత్వం , ముఖ్యంగా ఉపాధిలో జెండర్ ఆధారిత వివక్ష,

---

73 *State of Kerala v NM Thomas*, (1976) 2 SCC 310

74 *Id* at 4, para. 95

75 *Id* at 4, para. 104. See: *Albertyn & Goldblatt, Facing the Challenge of Transformation: Difficulties in the Development of an Indigenous Jurisprudence of Equality*, 14 S. AFR. J, HUM. RTS. 248 (1998)

ట్రాన్స్ జెండర్ వ్యక్తులు తమకి తామే జెండర్ ని నిర్ధారించుకునేందుకు చట్టపరమైన గుర్తింపు, గోప్యత హక్కుకి రాజ్యాంగబద్ధమైన గుర్తింపు, సమలైంగికత మరియు వివాహేతర సంబంధాలను నేరరహితం చేయడం వంటి అనేక రాజ్యాంగ విషయాలు సుప్రీం కోర్టు ముందుకు వచ్చాయి. రాబోయే సమయాల్లో ఇటువంటి కేసుల నుంచి వచ్చే న్యాయ సిద్ధాంతాలు రాజ్యాంగ చట్టానికి, క్వియర్ సంబంధాల చట్టబద్ధమైన గుర్తింపుతో సహా జెండర్, లైంగికతకి సంబంధించిన విషయాలకి ఉన్న సంబంధం ఏంటో తెలియజేస్తుంది.

**2.2.2** లింగానికి సంబంధించిన మూస పద్ధతులలో పాతుకుపోయిన చట్టాల కోసం కఠినమైన పరిశీలనతో కూడిన ప్రమాణాన్ని ఏర్పాటు చేయడంలో *అనుజ్ గార్గ్ & ఇతరులు v హొటల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా& ఇతరులు*[76] లో సుప్రీంకోర్టు ఇలా పేర్కొంది:

**i.** ఒక చట్టం అమలు పరచినప్పుడు రాజ్యాంగబద్ధంగా అనిపించినా కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా రాజ్యాంగ విరుద్ధం అవ్వచ్చు (7-8 పేరాలు);

**ii.** మూసధోరణికి వ్యతిరేక సూత్రాలకి మూలం రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 కింద ఉండే నిషేధాలలో ఉంది ( 41-44 పేరాలు);

**iii.** " రక్షిత వివక్ష" కల్పించడం శాసనాల ప్రత్యక్ష లక్ష్యం అయినప్పుడు వాటి వల్ల వచ్చే సమస్యలని అంచనా వేయడానికి ఒక కఠినమైన పరిశీలన పరీక్ష ఉండాలి. శాసనాలని వాటి లక్ష్యాలను బట్టి మాత్రమే కాకుండా వాటి వల్ల కలిగే ప్రభావాలు, సమస్యలతో కూడా అంచనా వేయాలి (పేరా 46).

**2.2.3** నల్సాలో జెండర్ గుర్తింపు కోసం స్వీయ నిర్ధారణకు చట్టబద్ధమైన గుర్తింపు మంజూరు చేస్తూ కోర్టు ఇలా పేర్కొంది:

**i.** జెండర్ గుర్తింపుని చట్టబద్ధంగా గుర్తించడం కోసం సెక్స్ రీ-అసైన్‌మెంట్ సర్జరీ, స్టెరిలైజేషన్ లేదా హార్మోన్‌తో రీప్లేస్‌మెంట్ థెరపీ తో సహా ఎటువంటి వైద్య ప్రక్రియ చేయించుకోమని ఏ వ్యక్తిని బలవంతం చేయరాదు (22, 135 పేరాలు);

**ii**. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు అనుగుణంగా ఉన్న యోగ్యకర్త సూత్రాలను భారతదేశంలో గుర్తించి అనుసరించాలి ( 57-60 పేరాలు);

**iii.** లైంగికత, జెండర్ గుర్తింపు ఆధారంగా వివక్ష రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు సమానత్వాన్ని ఉల్లంఘిస్తుంది(పేరా 62);

**iv.** జెండర్ యొక్క సాంప్రదాయ భావనలకి తగ్గట్టు లేకపోవడం వల్ల జరిగే ప్రత్యక్ష లేక పరోక్ష వివక్షకి వ్యతిరేకంగా రాజ్యాంగ నిర్మాతలు హామీని చేర్చారు. కాబట్టి జెండర్ గుర్తింపు ఆధారంగా వివక్షని ఆర్టికల్స్

76 (2008) 3 SCC 1

15,16 ని షేదిస్తాయి (63, 66 పేరాలు);

**v.** జెండర్ గుర్తింపు అనేది ఒకరి గుర్తింపులలో ప్రధానమైనది. కాబట్టి గోప్యత, స్వయం ప్రతిపత్తి, సమగ్రత ఆధారంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) కింద జెండర్ వ్యక్తీకరణ, ప్రదర్శన రక్షింపబడ్డాయి(పేరా 72);

**vi.** జెండర్ గుర్తింపు స్వీయ నిర్ధారణ స్వయం ప్రతిపత్తిలో సమగ్రమైన భాగం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద హామీ ఇవ్వబడ్డ స్వేఛ్ఛ లో ఇది కూడా భాగం( 75వ పేరా );

**vii.** హిజ్రా మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల గుర్తింపుకి శాసనాల్లో ఉన్న ఆడ మగ అనే బైనరీలో గుర్తింపు లేకపోవడం వల్ల వాళ్ళకి చట్టంలో సమాన రక్షణ లేదు (81వ పేరా );

**viii.** లైంగికత లేదా జెండర్ ఆధారిత వివక్షలో చట్టం ముందు సమానత్వం లేకుండా చేసే అన్ని రకాల వివక్షలు, వెలివేతలు, పరిమితులు లేక ప్రాధాన్యతలు కూడా ఉంటాయి(83వ పేరా).

**2.2.4** జె.కె పుట్టస్వామి &ఇతరులు vs యూనియన్ ఆఫ్ ఇండియాలో[77] గోప్యతని రాజ్యాంగంలోని మూడో భాగంలో ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూ కోర్టు ఈ విధంగా చెప్పింది:

**i.** రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 లో ప్రధానంగా జీవితం మరియు వ్యక్తిగత స్వేచ్ఛ యొక్క హామీ నుండి ఉద్భవించిన గోప్యత అనేది రాజ్యాంగపరంగా సంరక్షించబడిన హక్కు (320వ పేరా).

**ii.** రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 కింద జెండర్ గుర్తింపుకి ఉన్న రక్షణకి, గోప్యత హక్కుకి సంబంధం ఉందని నాల్సా తెలియజేస్తుంది. ఆర్టికల్స్ 15, 21 ల కూడలిలో వ్యక్తిగత స్వయంప్రతిపత్తి, గౌరవం, గుర్తింపుకి వ్యక్తీకరణగా గోప్యత హక్కు నిలుస్తుంది (96వ పేరా);

**iii.** గోప్యత ప్రధాన భాగంలో వ్యక్తిగత సంరక్షణ, సాన్నిహిత్యం, కుటుంబ జీవితం యొక్క పవిత్రత, వివాహం, సంతానం,ఇల్లు మరియు లైంగికత కలిగి ఉంటుంది. గోప్యత ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత ప్రతిపత్తిని కాపాడుతూ ఆ వ్యక్తికీ తన జీవితంలోని ముఖ్య అంశాలను నియంత్రించే సామర్ధ్యాన్ని గుర్తిస్తుంది. గోప్యత విజాతీయతని కాపాడుతుంది, అంతే గాక మన సాంస్కృతిక బహుత్వాన్ని, వైవిధ్యాన్ని గుర్తిస్తుంది(323వ పేరా);

**iv.** గోప్యత హక్కు పరిమితులు దాటాలంటే కొన్ని షరతులు ఉంటాయి:

**a**. *చట్టబద్ధత*, ఇది చట్టం ఉనికిని సూచిస్తుంది;

**b.** *అవసరం*, చట్టబద్ధమైన లక్ష్యం పరంగా నిర్వచించబడాలి ;

**c.** *సమతౌల్యం*, ఒక లక్ష్యాన్ని, దాన్ని చేరడానికి ఎంచుకున్న మార్గాల మధ్య హేతుబద్ధమైన అనుబంధం ఉండేలా చూస్తుంది (325వ పేరా)

---

77 (2017) 10 SCC 1

**2.2.5** *సురేష్ కుమార్ కౌశల్ లో*[78] రాజ్యాంగంలో ఉన్న హక్కుల ఆధారిత రూపకల్పన కు అనుగుణంగా ఎల్.జి.బి.టి. వ్యక్తుల గోప్యత-గౌరవం అంశాలని సరిగ్గా డీల్ చేయకపోవడాన్ని విమర్శిస్తూ, లైంగికత ఆధారంగా హక్కుల రక్షణ నేపథ్యంలో కోర్టు పుట్టస్వామి తీర్పులో ఈ పరిశీలనలు చేసింది:

"శాసనసభ అయినా ప్రజాదరణ అయినా మెజారిటీల ఏహ్యాభావం నుంచి కొన్ని హక్కుల ఉనికిని కాపాడటానికే వాటికి హక్కుల నుంచి హామీ ఇవ్వబడ్డ ప్రాథమిక హక్కుల హోదాకి పెంచడం. మెజారిటీ అభిప్రాయం ద్వారా అనుకూలంగా పరిగణించబడటం పై రాజ్యాంగ హక్కుల హామీ ఆధారపడదు. రాజ్యాంగ రక్షణ అనే పవిత్రతతో ఇవ్వబడిన హక్కులను జనాదరణ పొందిన ఆమోదం ఆధారంగా విస్మరించరాదు. అందరు ఆమోదించిన జీవన విధానం, నమ్మకాలు, దృక్కోణాలు లేని వివిక్త మైనారిటీలు వివక్ష ని ఎదురుకొంటారు. అయినప్పటికీ, చట్టం ముందు అందరు సమానమే అనే నియమం పై స్థాపించబడిన ప్రజాస్వామ్య రాజ్యాంగంలో ఇతర పౌరులకు ఇవ్వబడిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఎంత పవిత్రమైనవో మైనారిటీల హక్కులు కూడా అంతే పవిత్రమైనవి (144వ పేరా)

**2.2.6** షఫిన్ జహా vs అశోకన్ కె .ఎం లో ప్రభుత్వం, సమాజం పాత్రని మించిన 'ఎంచుకునే హక్కు గురించి' (రైట్ టు ఛాయస్) ని పరిపాలించే చట్ట సూత్రాలు ప్రకటించినప్పుడు సుప్రీం కోర్టు ఈ విధంగా పేర్కొంది: [79]

**i.** వివాహం లోపల అయినా వెలుపల అయినా భాగస్వామిని ఎంచుకోవడం ఒక్కో వ్యక్తికి ప్రత్యేక పరిధి లో ఉంటుంది. పెళ్ళిలో ఆత్మీయతలు ఉల్లంఘించలేని ఒక ప్రత్యేక గోప్యమైన స్థానంలో ఉంటాయి. జీవిత భాగస్వామిని ఎంచుకునే ఖచ్చితమైన హక్కు మత విశ్వాసానికి సంబంధించిన విషయాల వల్ల ప్రభావితం అవ్వదు (89వ పేరా);

**ii.** భాగస్వామి ఎంపికని రాష్ట్రం లేదా చట్టం నిర్దేశించలేవు, లేదా ఈ విషయాల్లో ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా తీసుకునే నిర్ణయాలపై పరిమితులు విధించలేవు. రాజ్యాంగంలో వ్యక్తిగత స్వేచ్ఛ యొక్క సారాంశం అవే ఏర్పరుస్తాయి. మన ఎంపికలు గౌరవించబడతాయి, ఎందుకంటే అవి మనవి. వ్యక్తిగత నిర్ణయాలకి సాంఘిక ఆమోదం వాటిని గుర్తించేందుకు ఆధారం కాదు. నిజానికి తిరస్కరణల నుంచి వ్యక్తిగత స్వేచ్ఛని రాజ్యాంగం కాపాడుతుంది. (89వ పేరా);

**iii.** ప్రతి వ్యక్తి కోరుకునే జీవన విధానం లేదా కట్టుబడి ఉండాలనుకునే విశ్వాసం కొనసాగించే స్వేచ్ఛని రాజ్యాంగం పరిరక్షిస్తుంది. దుస్తులు మరియు ఆహారం, ఆలోచనలు, భావజాలం, ప్రేమ మరియు భాగస్వామ్యం అనేది ఒక వ్యక్తి గుర్తింపు యొక్క ప్రధాన అంశాలలో ఉంటాయి. వివాహ బంధాన్ని ముగించే లేదా రద్దు చేసే పరిస్థితుల్లో లాగే చట్టం (రాజ్యాంగ సమ్మతికి లోబడి) వివాహ చెల్లుబాటుకి కూడా షరతులని నియంత్రించవచ్చు. ఈ నివారణలు పెళ్లి చేస్కునే వ్యక్తులకి అందుబాటులో ఉన్నాయి, ఎందుకంటే వైవాహిక బంధానికి ఒప్పుకోవాలా వద్దా, ఆ సంబంధంలో కొనసాగాలా వద్దా అనేది వాళ్ళే నిర్ణయించుకోవాలి. భాగస్వామి ఎంపిక విషయంలో సమాజం ఎలాంటి పాత్ర పోషించదు. (91వ పేరా);

---

78 (2014) 1 SCC 1

79 2018 SCC Online SC 343

**2.2.7** సమలైంగికత నేరం కాదని ప్రకటిస్తూ సుప్రీం కోర్టు ఇలా పేర్కొంది:

**i.** సమానత్వ హామీ ఉల్లంఘన దావాని పరీక్షించేటప్పుడు కోర్టు తన దృష్టిని స్వేచ్ఛ, సమానత్వం పై పెట్టాలి, సమంజసమైన వర్గీకరణ అనే సాంప్రదాయ పరీక్ష మీద కాదు ( చట్టం ద్వారా చేయబడిన వర్గీకరణ సాధించాల్సిన లక్ష్యాలతో సహేతుకమైన బంధం కలిగి ఉందా లేదా ) (380వ పేరా);

**ii.** ఆర్టికల్ 15 ప్రకారం, వివక్షకి మూలం లింగం వల్ల, అలాగే వేరే కారణాల వల్ల అనేది వివక్ష ఎలా పని చేస్తుందో అనే అవగాహన లేమి అంగీకరించలేము, వివక్ష ఏ ఒక్క సందర్భం తో మాత్రమే ముడి పది ఉండదు, ముఖ్యంగా సామాజిక రాజకీయ, ఆర్థిక నేపథ్యాల కి ఇతర గుర్తింపులకి దూరంగా ఉండదు (389, 394 పేరాలు );

**iii.** ఒక నిబంధన న్యాయ అధికార పరిధిని దాటి ఉన్నందున ఆర్టికల్ 15(1) లో భాగమైన సెక్స్ ఆధారంగా వివక్ష నిషేధాన్ని సవాలు చేసింది, దీనిని నిర్ధారణ చేయడంలో రాష్ట్రం యొక్క వస్తువుల ద్వారా కాదు, కానీ ఈ నిబంధన ప్రభావిత వ్యక్తులు మరియు వారి ప్రాథమిక హక్కులు పై ప్రభావం ఎలా చూపుతుంది చూపుతుంది అని చూడాలి (పారా 394);

**iv.** మెజారిటీ ఏం నమ్ముతుంది అనేది పరిగణలోకి తీసుకోకుండా హక్కులని కాపాడే బాధ్యతను నిర్వహించే కోర్టు మెజారిటీ వ్యతిరేక సంస్థగా ఉండాలనేది రాజ్యాంగ నైతికత అవసరం(499వ పేరా);

**2.2.8** జెండర్ దృక్కోణం నుంచి సోడోమీ వ్యతిరేక చట్టాల పునాదులని సవాలు చేస్తూ కోర్ట్ ఈ పరిశీలనలు చేసింది:

"సెక్షన్ 377 సమాజం యొక్క హెటెరో సెక్సువల్ అంచనాలకి అనుగుణంగా లేని లైంగిక ధోరణిని నేరపూరితంగా ముద్ర వేస్తుంది. ఇలా చేయడంతో సమలైంగికత వ్యతిరేక చట్టాలకి, సాంప్రదాయ జెండర్ పాత్రలకి శాశ్వతంగా ముడి పెడుతుంది. లైంగికత ఆధారిత వివక్షని, లింగ ఆధారిత వివక్షని విడిగా చూడకూడదు, ఎందుకంటే లైంగికత ఆధారిత వివక్ష అనేది లింగం, జెండర్ పాత్రల గురించి మూస భావనలని ప్రచారం చేస్తుంది. జెండర్ ఆధారంగా చట్టపరంగా, సామాజికంగా, ఆర్థికంగా వ్యక్తులని అణచివేసే సాంప్రదాయ పద్ధతులని మార్చడానికి లింగ వివక్ష నిషేధం ఉద్దేశించబడింది. లింగాల అసమానతను అంతం చేసే ప్రయత్నంలో అవసరమైన భాగంగానే గే వ్యక్తుల పై జరిగే వివక్షని అంతం చేసే ప్రయత్నాన్ని చూడాలి.

సామాజికంగా విధించబడిన జెండర్ అసమానతని కొనసాగించడానికి ఆడ/మగ విభజనని అణగదొక్కే సంబంధాలు అవసరం. ఈ జెండర్ నియమాలని తిప్పికొట్టడం ద్వారా, అన్యోన్యత, సంరక్షణ మీద ఆధారపడే సంబంధాలను నిర్మించాలనుకునే సమూహాల సభ్యులు లైంగిక పాత్రల ద్వారా అధికారక్రమం లో విభజించబడి నడిచే సంబంధాలు, సమాజాన్ని దాని ఆలోచనలని సవాలు చేస్తున్నారు(397- 400 పేరాలు)

**2.2.9** *జోసెఫ్ షైన్ vs యూనియన్ ఆఫ్ ఇండియా* [80] లో వివాహేతర సంబంధాలు నేర రహితం కాదని సుప్రీం కోర్టు తీర్పునిచ్చి వివాహం యొక్క పవిత్రత అనే విషయంలో అభిప్రాయాలని పునర్నిర్మించింది. ఆస్తి బదిలీల కోసం తప్పనిసరి చేయబడ్డ ఏకస్వామ్యం, దాంపత్యంలో స్థాపితమై ఉన్న చారిత్రిక లింగ అసమానతల పునాదుల్లో వివాహేతర సంబంధాల చట్టాలు ఉన్నాయని పేర్కొంది(169,180 పేరాలు).

**2.2.10** వివాహేతర సంబంధాలని రాజ్యాంగబద్ధంగా రక్షించబడిన ఎంపికగా కోర్టులు పరిగణించి విశ్లేషించడం బోధనాత్మకమైనది. ఈ ప్రశ్న వేయడానికి కోర్ట్ అంతర్జాతీయ పాండిత్యాన్ని వాడుతుంది: *వివాహేతర సంబంధాలు సంప్రదాయానికి వ్యతిరేకం ఐనా పెళ్ళికి, కుటుంబ బంధాలకి చెందినది కాబట్టి ప్రాథమికంగా గోప్యమైనది అని అంగీకరించినప్పుడు, దానికి కూడా చట్టంలో సమానంగా రక్షణకి అర్హత ఉంది* [81]. వివాహేతర సంబంధాలు సంప్రదాయానికి వ్యతిరేకం అని సమాజం అనుకున్నంత మాత్రాన దానికి గోప్యత, రక్షణ లేకపోవడం సరైనది కాదు. ఎంపిక స్వేచ్ఛలో ప్రజాదరణ లేని ఎంపికలు కూడా భాగమే. ఒక వ్యక్తి ఒకే భాగస్వామితో లైంగిక బంధం పెట్టుకోవడం లేదా ఒకరితోనే ఉండాలన్న నియమాన్ని సంతోషంగా వదులుకుంటారా ఎంచుకునే వివాహాల సంక్లిష్టత, వైవిధ్యం కోర్టులు గుర్తించడం నేర రహితం చేయడానికి మించి ముందుకి వెళ్ళడానికి కోర్టుల అంగీకారాన్ని సూచిస్తున్నాయి.

**2.2.11** క్వియర్ కమ్యూనిటీ ఊహించిన విభిన్న సంబంధాల చట్టపరమైన గుర్తింపు కోసం ప్రస్తావన తెచ్చినప్పుడు కోర్టు ఇంతే ధృడంగా విశ్లేషణాత్మకంగా : క్వియర్ లైంగికత, జెండర్ వ్యక్తీకరణ (అనూజ్ గర్గ్), మైనారిటీల దృక్కోణాలు, జీవన విధానం, నమ్మకాలని రక్షించడం (పుట్టస్వామి), రాష్ట్రానిది సమాజానిది పాత్ర పరిమితం చేయడం(షఫిన్ జహాన్), లింగ అసమానతలని అంతం చేయడానికి ప్రయత్నాల్ని ప్రోత్సహించడం(నవతేజ్), ఆస్తి హక్కులకు దాంపత్యంతో, ఒకే భాగస్వామిని కలిగి ఉండడంతో ముడి పెట్టడం సమంజసమా కాదా (జోసెఫ్ షైన్) పేర్కొన్న ఈ అంశాలలో చూసినట్టు మూస ధోరణిని తిరస్కరించి స్పందిస్తారా అనేది ఇంకా జవాబు లేని ప్రశ్న.

## 2.3 పరిణమిస్తున్న పరోక్ష వివక్ష సంబంధిత న్యాయశాస్త్రం లేదా కేవలం చూడడానికి అందరిని సమానంగా చూసే చట్టాల విభిన్న ప్రభావాలు

**2.3.1** పైకి కనబడటానికి తటస్థంగా ఉండి వర్తింపజేసినప్పుడు దుర్బలమైన సమూహాలకు అసమానమైన, ప్రతికూలమైన ప్రభావాలు చూపించే ప్రభుత్వ చర్యలు లేదా చట్టాల ప్రమేయాన్ని కోర్టులు విశ్లేషిస్తున్నాయి. అటువంటి ప్రభుత్వ చర్యలు లేదా చట్టాలు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14(సమానత్వ హామీ), 15(వివక్ష నుంచి స్వాతంత్ర్యం) ని ఉల్లంఘిస్తున్నాయన్న కారణంగా ఈ పరిశీలన వస్తుంది.

---

80 (2019) 3 SCC 39

81 *Ibid*, paras. 152-157. See: Martin J. Siegal, 'For Better or For Worse: Adultery, Crime and the Constitution', Journal of Family Law, Vol. 30, (1991) 45. నిర్బంధ ప్రసూతి సెలవు విధానాలు, పేద మహిళలకు విడాకుల హక్కు, చట్టబద్ధమైన సహజీవనం కోసం కుటుంబ యూనిట్లను సంకుచితంగా నిర్వచించే గృహ నిబంధనలు, కులాంతర వివాహం, లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య సేవలను పొందడం మరియు స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించడం వంటివి నిషేధించాయి.

కోర్టులు చారిత్రక అణచివేతను పరిష్కరించడానికి చట్టపరమైన పూర్వ సందర్భాన్ని రూపొందిస్తున్న తరుణంలో క్వియర్ సంబంధాల చట్టపరమైన గుర్తింపు, తద్వారా వచ్చే సామాజిక , ఆర్ధిక హక్కుల విషయాలని చేపడతాయని ఆశిస్తున్నప్పుడు, ఇటువంటి విధానాలకి న్యాయ సమీక్ష ప్రమాణాలని మార్చే శక్తి ఉంది.

**2.3.2** అన్నిటికన్నా అద్భుతమైన పరిణామం *మధు & ఇతరులు vs ఉత్తరాది రైల్వేస్ & ఇతరులు*[82] లో ఢిల్లీ హైకోర్టు తీసుకున్న నిర్ణయం. ఇందులో ఒక భార్య, కూతురు భర్త/తండ్రికి కి ప్రభుత్వ యజమాని (ఉత్తర రైల్వేస్) చే ఇవ్వబడే మెడికల్ భీమా, ఉద్యోగ ప్రయోజనాలని దావాని కోర్టు విన్నది. ఆ నిబంధనలు విధానపరమైనవేనని, ఉద్యోగి ఎవరిని నామినీ గా పేర్కొన్నా కూడా కుటుంబ సభ్యులు, సదరు ఉద్యోగి మీద ఆధారపడిన వారు ఆ ప్రయోజనాలకు అర్హులేనని కోర్టు ప్రకటించింది. (12వ పేరా).ఐతే కేవలం ఈ సమస్య వరకు మాత్రమే పరిమితం అవ్వలేదు.

**2.3.3** కోర్టు పరోక్ష వివక్ష పై తన విశ్లేషణలని ముందుమాటగా ఉంచి ఈ పరిశీలనలు చేసింది:

“ అపీలు చేసిన  వాళ్ళు మహిళలు అనే ఒక ప్రత్యేక సముదాయానికి చెందిన వాళ్ళని కోర్టు గుర్తించాలి. కొన్ని సముదాయాలు చారిత్రకంగా అణచివేయబడ్డాయనే సూత్రాన్ని  రాజ్యాంగంలో ఆర్టికల్స్ 15,16 గుర్తిస్తాయి. రాజ్యాంగం అమలు పరచిన తర్వాత ప్రభుత్వ చర్యల వల్ల (ఆర్టికల్స్ 15(4), 16(4) లో మినహాయింపులలో లేనివి)జరిగే వివక్ష భరించరానిది. ఈ విధంగా మహిళల సంక్షేమం కోసం నిశ్చయాత్మకమైన చర్యలకి అనుమతి ఉండగా రాజ్యాంగం మహిళల పట్ల వివక్ష అనుమతించదు.

ఉత్తరాది రైల్వేస్ చర్యల వాళ్ళ ఈ ప్రత్యేక వర్గానికి ప్రయోజనాలు, హక్కులు నిరాకరించబడ్డాయి కాబట్టి ఆ చర్యలు, వాటి ప్రభావాలు వివక్ష పూరితమైనవా అనేది నిశితంగా పరీక్షించాలి. అప్పీలు చేసిన వాళ్లకి ఆరోగ్య కార్డు నిరాకరించడానికి కారణం వాళ్ళు మహిళలు అవ్వడం కాదని, వారి భర్త, తండ్రి అవసరమైన ప్రకటన చేయకపోవడమేనని ఉత్తరాది రైల్వేస్ వాదించింది. ఐతే ఈ వివరణ సరిపోదు. ఉత్తరాది రైల్వేస్ ఇచ్చిన కారణాలు అప్పీలుదారులు మహిళలు అవ్వటం వలన ఉద్దేశపూర్వకంగా వివక్ష చూపించలేదని చెప్పడం సరిపోదు. చట్టం శూన్యం లో పని చేయదు, ఉత్తరాది రైల్వేస్ తర్కం, పర్యవసానంగా వచ్చిన నిర్ణయం అది ఉన్న సామాజిక నేపథ్యంలో, వాస్తవ ప్రపంచంలో ప్రభావాలు ఎలా ఉంటాయో పరిశీలించాలి. తటస్థంగా అనిపించే నిర్ణయాలు కూడా రాజ్యాంగ రక్షణ ఉన్న వర్గాలపై అసమాన ప్రభావం కలిగించవచ్చు.”(16-17 పేరాలు)

**2.3.4** ఈ సందర్భంగా పరోక్ష వివక్ష పై అంతర్జాతీయ చట్ట పరిణామాలని కోర్టు పరిశీలించింది. కౌన్సిల్ ఆఫ్ యూరోప్ డిరెక్టివ్ ని కోర్టు ప్రస్తావించింది (2000/78/EC, తేదీ 27 ఫిబ్రవరి 2000), అందులో పరోక్ష వివక్షకి నిర్వచనం ఇలా ఉంది:

“ఒక నిబంధన, ప్రమాణం లేదా పాటింపులు ఒక చట్టబద్ధమైన లక్ష్యంతో నిష్పాక్షికంగా సమర్ధించబడితే, ఆ లక్ష్యం పొందడానికి దారి సరైనది, అవసరమైనది ఐతే తప్ప ఆ తటస్థంగా ఉండే నిబంధన, ప్రమాణం

82 2018 SCC Online Del 6660

లేదా పాటింపులు ఒక నిర్దిష్ట జాతి లేదా జాతి మూలానికి చెందిన వ్యక్తులని మిగతా వాళ్ళతో పోలిస్తే ప్రతికూలతలోకి నెట్టివేస్తే, పరోక్ష వివక్ష జరుగుతుందని చెప్పగలము"

**2.3.5** ఢిల్లీ కోర్టు యూరోపియన్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ లో ఒక కేసుని ప్రస్తావించింది. కుటుంబం, పిల్లల కోసం పురుషులతో పోలిస్తే మహిళలు పార్ట్ టైం ఉద్యోగం చేసే అవకాశం ఎక్కువ కాబట్టి పదిహేను సంవత్సరాలు ఫుల్ టైం పని చేస్తేనే పెన్షన్ కి అర్హులు అనే ఉపాధి నియమం మహిళల పట్ల వివక్ష చూపిస్తుందని ఆ కేసులో తీర్పు.[83]

**2.3.6** కెనడియన్ సుప్రీంకోర్టు నిర్ణయాన్ని కూడా ఢిల్లీ కోర్టు గుర్తించింది, అందులో 'అసమాన ప్రభావం' సూత్రాన్ని ఇలా నిర్వచించారు:

*"ఏదైనా వ్యత్యాసం, ఉద్దేశపూర్వకం అయినా కాకపోయినా కానీ ఒక వ్యక్తి లేదా సముదాయం యొక్క వ్యక్తిగత లక్షణాల ఆధారంగా ఉంటే, అందువలన ఇతరులపై విధించని భారాలు, బాధ్యతలు లేదా అప్రయోజనాలు ఆ వ్యక్తి లేదా సమూహం మీద విధిస్తే, లేదా సమాజంలో ఇతరులకి ఉన్న అవకాశాలు, ప్రయోజనాలు, అనుకూలతల అందుబాటుని ఆ వ్యక్తి లేదా సమూహానికి అందకుండా చేస్తే"*[84]

**2.3.7** కెనడియన్ సుప్రీం కోర్ట్ మరొక సందర్భంలో ఈ భావనను ముందుకు తెచ్చింది:

*"...ప్రతికూల ప్రభావ వివక్ష అనే ఒక వాదం ఉంది. కొన్ని నిజమైన వ్యాపార కారణాల వల్ల ఒక యజమాని పైకి తటస్థంగా కనిపిస్తూ ఉద్యోగులందరికీ వర్తించే ఒక నియమం లేదా ప్రమాణాన్ని ప్రవేశపెట్టి, కానీ ఒక ఉద్యోగి లేదా ఉద్యోగుల సమూహం యొక్క కొన్ని ప్రత్యేక లక్షణాల వల్ల, ఉద్యోగులలో ఇతరులకి లేని బాధ్యతలు, అపరాధ రుసుములు, పరిమిత పరిస్థితులు ఆ ఉద్యోగి లేదా ఉద్యోగుల సమూహం మీద ఉంటే ఆ నియమం ఒక నిషేధిత కారణం వల్ల వివక్షత ప్రభావం ఉంటే.*

*...ఒక ఉపాధి నియమం మంచి ఆర్థిక లేదా వ్యాపార కారణాల కోసం ఎంత నిజాయితీగా చేసినా, ఎవరిని ఉద్దేశించి చేసారో వాళ్లందరికీ సమానంగా వర్తించినా కూడా ఒక వ్యక్తి లేదా సమూహానికి ప్రభావం పడితే ఆ నియమం వివక్ష ఉన్నది కావచ్చు."*[85]

**2.3.8** దక్షిణాఫ్రికా రాజ్యాంగ న్యాయస్థానం పరోక్ష వివక్షపై కొన్ని సాదృశ్యమైన పరిశీలనలు చేసింది:

*"పరోక్ష వివక్ష సూత్రం, నాకు అర్థం అయినంత వరకు, వివక్ష స్పష్టమైన తటస్థ ప్రమాణాల వెనుక మారువేషంలో దాగి ఉన్న పరిస్థితులను ఎదుర్కోవడానికి, లేదా ఇప్పటికే చారిత్రక అధీనత వల్ల ప్రతికూలమైన ప్రభావాలతో అప్పటికే దెబ్బ తిని, వారికి హాని చేసే ఉద్దేశం లేని చర్యల ప్రభావంతో వారి*

---

83 *Bilka-Kaufhas GmbH v Webber von Hartz*, (1986) ECR 1607

84 *Andrews v Law Society of British Columbia*, [1989] 1 SCR 143. HIV/AIDS (నివారణ మరియు నియంత్రణ) చట్టం, 2017వివక్షపై ఇదే విధమైన నిర్వచనాన్ని పొందుపరిచింది, ఇది దక్షిణాఫ్రికాలో సమానత్వం మరియు అన్యాయమైన వివక్షను నిరోధించే చట్టం, 2000 నుండి తీసుకోబడింది

85 *Ontario Human Rights Commission and O'Malley v Simpsons-Sears Ltd*., [1985] 2 SCR 536

*ప్రతికూలత మరింత తీవ్రత్తరం అయ్యి లేదా పాతుకుపోయినప్పుడు అభివృద్ధి చేయబడింది.*

ఎన్నో కేసుల్లో, ముఖ్యంగా ఎక్కడైతే పరోక్ష వివక్ష ఆరోపణలు ఉన్నాయో, బాధితులు తమ మీద వివక్ష జరిగిందని మాత్రమే కాకుండా అన్యాయమైన ఆ వివక్ష ఉద్దేశపూర్వకంగా చేసినట్టు నిరూపించుకునే పరిస్థితి వస్తే రక్షణ అనే ఉద్దేశం ఓడిపోయినట్లే. వివక్ష అనే ఉద్దేశం ఉన్నది కాకుండా వేరే కారణాల వల్ల వివక్ష జరిగితే, ఈ సమస్య మరింత తీవ్రతరం అవుతుంది." [86]

**2.3.9** నియామకాల్లో ఆప్టిట్యూడ్ పరీక్షల నిబంధన అనే కేసులో యూఎస్ సుప్రీం కోర్టు ఇలా చెప్పింది: అందరికి ఒకే రకమైన పరీక్ష నిర్వహించినప్పటికీ , ఆఫ్రికన్ అమెరికన్ విద్యార్థులు వేరు చేయబడ్డ స్కూళ్లలో చాలా కాలం పాటు నాణ్యత లేని చదువు అంది ఉంటుంది కాబట్టి ఉపాధి పాలసీ ఆఫ్రికన్ అమెరికన్ వ్యక్తులని ఉపాధి వనరులకి దూరం చేయడంతో భిన్నమైన ప్రభావం ఉంటుంది. [87]

**2.3.10** మధు లో ఈ విశ్లేషణని ముందు పెడుతూ ఉత్తరాది రైల్వేస్ అప్పీలుదారులకి మెడికల్ ప్రయోజనాలని నిరాకరించడం మహిళా వర్గానికి అసమానమైన ప్రభావం చూపిందని ఢిల్లీ హై కోర్టు చెప్పింది. ఆధారపడినవాళ్లలో చాలా వరకు మహిళలు పిల్లలే ఉండే అవకాశం ఉన్నందున, వారికి ప్రయోజనాలు అందాలంటే ఉద్యోగిని డిక్లరేషన్ చేయమని తప్పనిసరి చేయడం వల్ల రైల్వే అధికారులు ఆ మహిళలకి పిల్లలకి మెడికల్ సేవలు నిరాకరించి వారిని ప్రమాదంలో పెడుతున్నారనే విశ్లేషణతో కోర్టు నిర్ణయం కొనసాగింది.
అటువంటి నిర్ణయం యొక్క అంతిమ పరిణామం మహిళల వర్గం పై అసమాన ప్రభావాన్ని కలిగి ఉంటుంది, భారతదేశంలో మహిళలు గురైన చారిత్రాత్మక నిర్యాయం తీసుకునే స్వేచ్ఛ అధికారా తిరస్కరణను ఇది శాశ్వతం చేసేలా ఉంటుంది (29 – 30 పేరాలు).

**2.3.11** ఇలాంటి విశ్లేషణనే ఢిల్లీ హైకోర్టు *ఇన్స్పెక్టర్ (మహిళా) రవీనా vs యూనియన్ ఆఫ్ ఇండియా & ఇతరులు*[88]లో వినియోగించింది. ప్రభుత్వోద్యోగంలో సీనియారిటీని నిర్ణయించే నిబంధనల్లో మహిళా ఉద్యోగులకి పురుష ఉద్యోగులకి ఒకే లాంటి పరిమాణాలు వర్తింపజేయడం వల్ల రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15(1), 16(2), 21 ఉల్లంఘింపబడుతున్నాయి, ఎందుకంటే గర్భవతిగా ఉన్న మహిళా ఉద్యోగులకు అలాంటి నిబంధనలు పాటించడం కష్టతరం అనేది వారు లెక్కలోకి తీసుకోవడం లేదు. గర్భం వల్ల వివక్షకు బాహ్య ప్రస్తావన అభ్యర్థన లేకపోయినంత మాత్రాన కోర్టు ను రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పూర్తి న్యాయం చేయకుండా ఆపలేదన్నారు. ఈ విశ్లేషణ ద్వారా ఆర్టికల్ 15 కింద మతం,జాతి,కుల, లింగ, పుట్టిన చోటు ఆధారంగా జరిగే పరోక్ష వివక్ష విశ్లేషణలు చేపట్టడానికి, రాజ్యాంగ న్యాయస్థానాల బాధ్యతల రూపం ఎలా ఉంటుందో సూచిస్తుంది,

**2.3.12** నవతేజ్ తీర్పు లో కోర్టు తన ప్రభావ విశ్లేషణలో మధు కేసు తీర్పు లో నిర్దేశించిన పరీక్షను వర్తింపజేసింది, సెక్షన్ 377, IPC నోటి మరియు అంగ సంపర్కాన్ని ద్వారా చేసే సెక్స్ ని అందరికీ

---

86 *City Council of Pretoria v Walker Case*, CCT 8/97

87 *Griggs v Duke Power Co.*, 401 US 424 (1971)

88 *Writ Petition (Civil) No. 4525/2014 disposed of by final order and judgment dated 06.08.2015*

సమానంగా వర్తించే విధంగా నేరంగా పరిగణించినప్పటికీ, ఈ సెక్స్ చర్యలు స్వలింగ సంపర్కులతో దగ్గరి సంబంధం కలిగి ఉన్నాయని, అందువల్ల ఈ చట్టం ఆర్టికల్ 15ను ఉల్లంఘించిందని పేర్కొంది. (1) ఇది ఎల్.జి.బి.టి.క్యూ. కమ్యూనిటీపై ప్రతికూలత పరిస్థితులకు, బహిష్కరణ మరియు అవమానమని, అగౌరవానికి గురి చేసే వ్యవస్థని ఏర్పాటు చేసింది.[89]

**2.3.13** Lt.Col నితీష vs యూనియన్ ఆఫ్ ఇండియా[90] లో పరోక్ష వివక్షపై, తటస్థంగా ఉన్న చట్టాల (బాహ్యంగా అందరికి సమానం అని ఉన్నటు వుండే చట్టాలు) అసమాన ప్రభావం విషయంలో సుప్రీం కోర్టు ఒక వినూత్నమైన నిర్ణయం తీసుకుంది. ఇలాంటి విశ్లేషణకి మూలం వాస్తవిక సమానత్వం, దానికి పునాది సూత్రాలను కోర్టు ఇలా పేర్కొంది:

*" ముందుగా, స్థాయి లేదా బయటి వాళ్ళు అవ్వడం వల్ల ఉండే ప్రతికూలత చక్రాన్ని విచ్చిన్నం చేయడం దీని లక్ష్యం. సమానత్వంలో పునఃపంపిణీ కోణాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. రెండవది, గౌరవాన్ని విలువని పెంచడానికి ప్రోత్సహించడం దీని లక్ష్యం, తద్వారా ఒక సమూహానికి చెందిన గుర్తింపు కారణంగా ఉండే అపోహల్ని, మూస ఆలోచనలని, అవమానాన్ని, హింసని పరిష్కరించడం. ఇది గుర్తింపు కోణాన్ని ప్రతిబింబిస్తుంది. మూడవది, సమానత్వానికి అనుసరణ ధరగా చెల్లించకూడదు. అందుకు బదులు అది వ్యత్యాసాలని చోటు కలిపించి నిర్మాణాత్మక మార్పులని సాధించాలి. ఇది పరిణామాత్మక కోణాన్ని ప్రతిబింబిస్తుంది. ఆఖరుగా వాస్తవిక సమానత్వం సామాజికంగా రాజకీయంగా అందరిని కలుపుకునేదిగా ఉండాలి. ఇది భాగస్వామ్య కోణం. (56వ పేరా)*

**2.3.14** పరోక్ష వివక్ష దావాకి స్పందిచేటప్పుడు రాజ్యాంగ న్యాయస్థానం బాహ్యంగా అందరి పట్ల సమానంగా కనింపించే ఆ నిబంధన, ప్రమాణం లేక పాటింపు (పి.సి. పి) తటస్థంగా కనిపించేద్దై బలహీన సముదాయాలపై తీవ్రమైన, అసమానమైన ప్రభావం చూపిస్తుందా అనేది పరిశీలించాలి. అలాంటి చట్ట నిబంధనలు సామాజిక, ఆర్థిక, రాజకీయ వెలివేత, మానసిక, శారీరక హాని రూపంలో ప్రతికూలతని బలపరచి, శాశ్వతం చేసి, లేదా మరింత తీవ్రతరం చేసే ప్రభావం చుపిస్తాయా అని పరిశీలించాలి. దరఖాస్తుదారులు ఎదుర్కొన్న వ్యవస్థాగత, చారిత్రక నష్టాల నేపథ్యంలో దీన్ని చూడాలి.

**2.3.15** తన మీద ఆరోపించిన చర్యలు చెల్లుబాటు అయ్యేవిగా సమర్థించుకునే భారాన్ని ప్రతివాది భరించాలి, ఆ పి.సి. పి చట్టబద్ధమైన లక్ష్యానికి తోడ్పడుతుందని, దాని స్థానంలో తక్కువ వివక్ష ఉన్న ప్రత్యామ్నాయాలతో భర్తీ చేయలేరని నిరూపించాలి. అంత కఠినమైన పరిశీలన ఉంటేనే ప్రత్యామ్నాయాలు అన్వేషిస్తేనే పరోక్ష వివక్ష సిద్ధాంతం యొక్క పూర్తి సామర్థ్యాన్ని కోర్టు సాధించగలదు.

**2.3.16** వ్యవస్థాగత వివక్ష నిర్మూలించాలంటే, అలాంటి చట్టపరమైన సవాళ్లు ఎదుర్కొన్నప్పుడు రాజ్యాంగ న్యాయస్థానాల బాధ్యత పీసీపీ ని కొట్టివేయడం, బాధితులకి జరిగిన నష్టానికి తగ్గ పరిహారం

---

89 *Id at 4, paras. 395-396*

90 *2021 SCC Online SC 261*

ఇవ్వడం వరకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో హాని కలిగే అవకాశాలు తగ్గించే సాధనాలని అందించి, సామాజిక పునఃపంపిణీ సులభతరం చేసే దిశగా తగిన సహాయ చర్యలని, పరిష్కారాలని కూడా తాయారు చేయాలి (90వ పేరా). ఉదాహరణకి, ఒక పని ప్రదేశంలో ఒక సమూహం నుంచి వివక్ష జరిగిందనే ఫిర్యాదు వచ్చినప్పుడు అందుకు పరిష్కారంగా ఒక ఉపాధి ఈక్విటీ కార్యక్రమం (ఉద్యోగులందరికీ సమాన అవకాశాలు) చేయచ్చు. అలా చేయడం వల్ల వ్యవస్థాగత వివక్షని ఎదుర్కొనడమే కాక ఇంతకూ మునుపు మినహాయించిన గ్రూపుకి పని ప్రదేశంలో వైఖరులలో ఉండే మూస ఆలోచనలని ఎదుర్కుని తమ సామర్థ్యాన్ని నిరూపించుకునే, అవకాశం దొరుకుతుంది. ఈ విధంగా తమ సంస్థాగత విధానాల పునర్నిర్మాణాన్ని ప్రభావితం చేసే సాధికారతకు మునుపు మినహాయింపబడ్డ సమూహానికి స్థానం ఇచ్చేలా ధృవపరుస్తుంది.

**2.3.17** మహారాష్ట్రలో బహిరంగ ప్రదేశాల్లో పబ్లిక్ టాయిలెట్లని మెరుగుపరచి , పారిశుధ్య సౌకర్యాలని అందుబాటులోకి తేవాలని మహిళా హక్కుల సంస్థలు వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (PIL) మిలన్ సర్యజని & ఇతరులు vs పూణే మున్సిపల్ కమీషనర్[91] లో బొంబాయి హైకోర్టు బహిరంగ పారిశుధ్య సౌకర్యాల లేమి వల్ల కలిగే జెండర్ ఆధారంగా ఉండే ప్రభావాన్ని విశ్లేషించింది. ఐతే ఈ కేసులో ఆర్టికల్ 15 కింద అధికారిక ప్రకటన ఇవ్వకుండానే ఆగిపోయింది. అలా అయినా కూడా ఒక కోర్టు బాధ్యత సామాజిక , ఆర్థిక, చట్టపరమైన వివక్ష, అన్యాయం లాంటి పొరలను విప్పడం కూడా అని ప్రదర్శించిన ఈ విశ్లేషణ ఆమోద యోగ్యమైనది.

**2.3.18** పబ్లిక్ టాయిలెట్లు లేకపోవడం అందరి మీద ప్రభావం చూపించేది అయినా మహిళలని ప్రత్యేకంగా ప్రభావితం చేస్తుందని బొంబాయి హై కోర్టు పేర్కొంది. మహిళలకి ఇప్పటికే పురుషుల కన్నా చాలా తక్కువ బహిరంగ ప్రదేశాలు అందుబాటులో ఉన్నాయి. మహిళలు తరచుగా పిల్లల సంరక్షణ, ఇంటి బాధ్యతలని, అదనంగా వృత్తిపరమైన శ్రమ కూడా కలిపి చేస్తారు, దాంతో వారి ప్రయాణం గుణాత్మకంగా ఉంటుంది. ఇది పురుషుల పనికి, ప్రయాణానికి భిన్నంగా ఉంటుంది. దీని వల్ల పబ్లిక్ టాయిలెట్లని మెరుగుపరచి , పారిశుధ్య సౌకర్యాలని అందుబాటులోకి తేవడం అవసరం. ఋతుక్రమం సమయంలో ఉండే అవసరాల వల్ల టాయిలెట్ల అవసరం మరింత ఎక్కువగా ఉంటుంది. వీటికి తోడు పెద్దవాళ్ళకి, వైకల్యాలున్న వ్యక్తుల, పిల్లల సంరక్షణ బాధ్యత మహిళలకే ఉండడం వల్ల రెస్ట్ రూమ్ కి ఎక్కువ సార్లు వెళ్లి రావడం అనే భారం కూడా వాళ్లపైనే ఉంటుంది. (45-46 పేరాలు).

**2.3.19** బహిరంగ ప్రదేశాలకి ప్రయాణాలకి సరైన వసతులు కోరుకుంటూ వికలాంగుల హక్కుల కార్యకర్తలు వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం జీజా ఘోష్ vs యూనియన్ ఆఫ్ ఇండియా[92] లో ప్రజా రవాణా వైకల్యం ఉన్న వ్యక్తుల అవసరాలకి అనుగుణంగా ఉండాలని సుప్రీం కోర్టు నిర్దేశాలు జారీ చేసింది. చారిత్రాత్మకంగా అట్టడుగు వర్గాల వారి వివక్ష యొక్క దావాలను పరిష్కరించడానికి కోర్టు ఈ క్రింది చట్టపరమైన సూత్రం ఉద్ఘాటించి చెప్పింది:

" సమానత్వం అంటే వివక్ష జరగకుండా నివారించడమే కాదు (ఉదాహరణకి, వివక్ష వ్యతిరేక చట్టాలని ప్రవేశపెట్టి ప్రతికూల వ్యవహారం నుంచి వ్యక్తులకి రక్షణ కల్పించడం), కానీ సమాజంలో సమూహాలపై

91 2015 SCC Online Bom 6256
92 (2016) 7 SCC 761

జరిగే వ్యవస్థాగత వివక్షని నివారించడనికి మించి చేయాలి. ఇంకా బలంగా చెప్పాలంటే సానుకూల హక్కులు, నిశ్చయాత్మక చర్యలు, చోటు కల్పించడం అనే ఆలోచనలకి అనుగుణంగా పని చేయడం"(40-43 పేరాలు).

**2.3.20** జాతీయ ఆహార భద్రతా చట్టం, 2013 కింద ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కుల విషయంలో సచివ్ ఖద్యా & ప్రసంస్కరన్ మంత్రాలయ్ [93] ద్వారా ఆశిష్ కుమార్ మిశ్ర vs భారత్ సర్కార్ లో అలాహాబాద్ హైకోర్టు ఇలాంటి విశ్లేషణనే అనుసరించింది. జీవితంలో అన్ని రంగాలలో వివక్ష నిర్మూలించడం ట్రాన్స్ జెండర్ వ్యక్తులు గౌరవంతో బ్రతకడానికి ఉన్న హక్కులో ఒక భాగం అని కోర్టు పేర్కొంది. ఐతే పేదరికం, అణచివేత ట్రాన్స్ జెండర్ వ్యక్తుల జీవితంలో భాగం కాబట్టి సామాజిక భద్రత కల్పించడానికి ప్రభుత్వ బాధ్యతని కూడా చట్టం గుర్తించాలి.

**2.3.21** పైన చర్చించిన కేసులన్నీ కోర్టులు పాటిస్తున్న రాజ్యాంగ పరివర్తనానికి ఉదాహరణలు కూడా. మధు, రవీనా, నితీష, మిలన్ సర్యజని లో కోర్టులు ప్రధానంగా సామాజిక, ఆర్థిక హక్కుల రక్షణకి (ఆరోగ్య సంరక్షణ, ఉపాధి, పారిశుధ్య సౌకర్యాలు) సంబంధించిన ప్రశ్నలు ఎదుర్కొన్నాయి, ఇందులో ప్రభుత్వ చర్య, చట్టం, విధానాలని ఇంకా మెరుగు పరచడానికి సమానత్వం,లింగ ఆధారిత వివక్ష వ్యతిరేక విశ్లేషణని ముందుకి తీసుకెళ్లింది, దీని ద్వారా ప్రభుత్వం యొక్క పని, చేసే చట్టం విధి విధానాలు రూపకల్పన లో దోహదపడుతుంది. మరో వైపు జీజా ఘోష్ లో,బహిరంగ ప్రదేశాల్లో, ఆహార భద్రతలో కొన్ని సడలింపుల ద్వారా సామాజిక, ఆర్థిక హక్కులు కల్పించడానికి ధృడంగా కట్టుబడి ఉండి కోర్టులు ఆరోగ్య స్థితి, జెండర్ గుర్తింపు ఆధారంగా సమానత్వం, వివక్ష లేకుండా ఉండడానికి ఒక సమగ్రమైన దిశని ఇచ్చాయి. ఈ కేసులు కోర్టులకి చారిత్రక బహిష్కరణకు గురి అయ్యే క్వియర్ వ్యక్తులకి న్యాయం చేయడానికి ఒక గట్టి నిర్దేశాన్ని ఇస్తాయి.

## 2.4 సామాజిక, ఆర్థిక హక్కులు అందరిని కలుపుకొని ఉండేలా చేయడం

**2.4.1** వైవాహిక స్థితి ఒక సంబంధం చట్టపరమైన గుర్తింపుని మాత్రమే సూచించదు, పెళ్లి, విడాకులు, నిర్వహణ, సంరక్షకత్వం, దత్తత, ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలు, ఆస్తి హక్కులు, ఇల్లు, భాగస్వామి కి వచ్చే ప్రయోజనాలతో పాటు మరిన్ని విషయాల్లో హక్కులు, బాధ్యతలని నియంత్రించే సాధనం కూడా. అదనంగా, వైవాహిక స్థితి ప్రత్యేకంగా అలాంటి హక్కుల లభ్యతని పరిమితం చేస్తుంది; హెటెరో సెక్సువల్ అవివాహిత సంబంధాల నేపథ్యంలో "వివాహ స్వభావంలో సంబంధాలని" సమీక్షిస్తే, దాదాపు ఎలాంటి మినహాయింపులు లేకుండా చట్టం తప్పనిసరిగా వివాహానికి ప్రాధాన్యతనిస్తుంది. సెక్యులర్ మరియు వ్యక్తిగత చట్టాల మిశ్రమంగా ఉన్న ఈ సామాజిక, ఆర్థిక హక్కులకి సంబంధించిన చట్టం జెండర్, హెటెరో సెక్సువాలిటీ, ఒకే భాగస్వామిని కలిగి ఉండడం, దాంపత్యం అనే బైనరీలతో (ద్వందాలతో) తయారు చేయబడ్డాయి. ఫలితంగా, ఆ చట్టం అవివాహిత వ్యక్తులని, క్వియర్ సంబంధాలని, వారి సామాజిక, ఆర్థిక , చట్టపరమైన ఆందోళనలని వ్యవస్థాత్మకంగా మినహాయిస్తుంది.

**2.4.2** పెళ్లి, కుటుంబాన్ని హక్కులు పొందే కేంద్రంగా చేసి ఆ సంబంధాల్లో ఉన్న వ్యక్తులకి మాత్రమే

93 (2015) 4 All LJ 339

ప్రయోజనాలు అందేలా చేయడం వల్ల సామాజిక భద్రత ఒక హక్కుగా కల్పించడంలో ప్రభుత్వం ప్రాథమిక పాత్ర దారి మళ్లడంపై క్వియర్ స్వరాలు విమర్శించాయి.[94] అందువలన పరివర్తన రాజ్యాంగవాదంలో పాతుకుపోయిన చట్టపరమైన వ్యూహం తనని తాను కేవలం వైవాహిక స్థితిలో సమానత్వానికి మాత్రమే పరిమితం చేయకుండా వైవాహిక స్థితితో సంబంధం లేకుండా విభిన్న రకాల సంబంధాల నెట్వర్క్ లలో ఉండే అవివాహితులు, విడాకులు తీసుకున్నవారు, వితంతువులు, క్వియర్ వ్యక్తుల ప్రాథమిక హక్కుల రక్షణ కోసం కూడా ప్రయత్నించాలి. అటువంటి ప్రక్రియ పునర్విభజన కష్టాలకి ప్రాధాన్యతనిచ్చే శ్రామిక వర్గ దళిత, క్వియర్ సముదాయాల హెచ్చిన ఉపాంతీకరణని, వెలివేతని కూడా పరిష్కరించాలి, అలాగే వారి సామాజిక, ఆర్థిక, చట్టపరమైన సమస్యలని కూడా ఈ ప్రక్రియలో సమగ్రంగా చేర్చాలి.[95]

## I. ఆరోగ్య సంరక్షణ

**2.4.3.** అత్యవసర పరిస్థితుల్లో (టెర్మినల్ లేదా ఇతరత్రా) ఒక వ్యక్తికి తన సాధారణ ఆరోగ్య సంరక్షణకు విషయాలకు సంబంధించి సమ్మతి ఇచ్చే సామర్థ్యం లేనప్పుడు ఆ సమ్మతిని ఇచ్చే చేసే సామర్థ్యం, ఆరోగ్య సంస్థలు సాధారణంగా దగ్గరి బంధువులు లేదా కుటుంబ సభ్యుల వి మాత్రమే గుర్తిస్తాయి, క్వీర్ సంబంధాలకు ఈ హక్కును నిరాకరిస్తాయి. ఇది క్వియర్ వ్యక్తులు వారి భాగస్వాములను తమ వైద్య సంప్రదింపులు మరియు సంబంధిత నిర్ణయాత్మక ప్రక్రియలలో భాగంగా చేయనివ్వకుండా చేస్తాయి.

**2.4.4**. 2018లో, కామన్ కాజ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు[96] లో సుప్రీం కోర్ట్ సమ్మతి ఇవ్వగల సామర్థ్యం ఉన్న వయోజనుల కు మరణించే ప్రమాదం ఉన్నప్పటికీ స్వయం నిర్ణయాధికారం మరియు స్వయంప్రతిపత్తితో వైద్య చికిత్సను తిరస్కరించే ప్రాథమిక హక్కు ఉందని ప్రకటించింది. దీనికి సంబంధించి, ప్రాణాంతకంగా అనారోగ్యంతో ఉన్న వ్యక్తి లేదా జీవశ్చవం ల ఉన్న స్థితిలో ఉన్న వ్యక్తి (నిర్వాహకుడు) ముందస్తు ఆదేశాలను (అడ్వాన్స్ డైరెక్టివ్) అనుసరించి రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం వైద్యులు చికిత్స నిలిపివేయవొచ్చు. అడ్వాన్స్ డైరెక్టివ్‌లను అమలు చేసే ప్రక్రియను సులభతరం చేయడానికి కోర్టు మార్గదర్శకాలను సూచించింది మరియు అడ్వాన్స్ డైరెక్టివ్ అమలు చేయడంలో సంరక్షకులు, దగ్గరి బంధువులు లేదా కార్యనిర్వాహకుని కుటుంబ సభ్యుల పాత్రను వివరించింది (పారా 198 - 201).

**2.4.5**. మెంటల్ హెల్త్‌కేర్ యాక్ట్, 2017 మరొక ఉదాహరణను అందజేస్తుంది, ఇది ఒక వ్యక్తి మానసిక అనారోగ్యం కోసం వారు ఎంచుకునే సంరక్షణ మరియు చికిత్స విధానాన్ని పేర్కొనడానికి అడ్వాన్స్ డైరెక్టివ్ చేయడానికి హక్కును అందిస్తుంది. ఈ నేపథ్యంలో నియమించిన ప్రతినిధుల నియామకాన్ని కల్పించే చట్టంలోని సెక్షన్ 14, 'బంధువుల'తో పాటు ఇతర వ్యక్తులను కూడా ప్రతినిధుల గా నియమించుకోవడానికి వీలు కల్పిస్తుంది. క్వీర్ వ్యక్తికి నిర్ణయం తీసుకోగల సామర్థ్యం లేనప్పుడు వారి

---

94 Against Equality: Queer Critiques of Gay Marriage, Edited by Ryan Conrad & Introduction by Yasmin Nair

95 Re-Cast(e)ing Navtej Singh v. Union of India, Gee Imaan Semmalar, NUJS Law Review, 13 NUJS L. Rev. 3 (2020)

96 (2018) 5 SCC 1

మానసిక ఆరోగ్య సంరక్షణ యొక్క ఉత్తమ ప్రయోజనాల ను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకునేందుకు క్వీర్ వ్యక్తులు వారి భాగస్వాములు, స్నేహితులు లేదా బంధువుల లేదా ఇతర వ్యక్తులను వారి సంరక్షణ కి సంబందించిన నిర్ణయాలు తీసుకునే ప్రతినిధులుగా నామినేట్ చేయడానికి చట్టంలోని ఈ నిబంధన అనుమతించవచ్చు. అయితే, ఈ నిబంధన కేవలం మానసిక ఆరోగ్య సంరక్షణకు మాత్రమే పరిమితం చేయబడింది.

**2.4.6.** కొన్ని వరుస కేసులలో, మరియు ఇటీవలే రజనీ హరిఓమ్ శర్మ v యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు[97] లో బాంబే హైకోర్టు భర్త మరియు కుటుంబ ప్రయోజనాల కోసం, భర్త ఆరోగ్య సంరక్షణ నిర్ణయాలు తీసుకోవడం కోసం, ఎస్టేట్ నిర్వహణ కోసం కోమాలో ఉన్న తన భర్తకు సంరక్షకురాలిగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చింది. కామన్ కాజ్ మరియు రజనీ హరిఓమ్ శర్మ విషయాలలో ప్రకటించిన చట్టం ప్రకారం కుటుంబ సభ్యులు లేదా దగ్గరి బంధువులకు, అంటే పెళ్లి లేదా రక్త సంబంధం ఉన్న  వారికీ ప్రాధాన్యతను ఇచ్చారు కాబట్టి, సాధారణ లేదా అత్యవసర ఆరోగ్య సంరక్షణకు సంబంధించి క్వియర్ వ్యక్తులు వారి తరపున వ్యవహరించే వారి భాగస్వాములను, స్నేహితులను లేదా ఇతర వ్యక్తులను నియమించకుండా మినహాయించబడతారు.

**2.4.7.** అదనంగా, క్వీర్ కమ్యూనిటీ శారీరక మరియు మానసిక ఆరోగ్యం యొక్క అత్యున్నత స్థాయిని సాధించడానికి ఉన్న అనేక సవాళ్లు, క్వీర్ సంబంధాల యొక్క చట్టపరమైన గుర్తింపును కలిగించాలి అనే డిమాండ్ తో జెండర్ గుర్తింపు, లైంగికతతో,లేదా వైవాహిక స్థితి తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ ఆరోగ్య హక్కు ప్రాథమిక హక్కుగా వుండాలి అనే డిమాండ్ జోడించాలిసిన అవసరం సూచిస్తుంది.

**2.4.8.** ముందుగా చెప్పినట్లుగా, ట్రాన్స్ వ్యక్తుల జెండర్ గుర్తింపు యొక్క స్వీయ-నిర్ణయ హక్కును NALSA గుర్తించింది మరియు పురుషుడు, స్త్రీ లేదా ట్రాన్స్ జెండర్  (థర్డ్ జెండర్‌తో సహా) గా చట్టపరమైన గుర్తింపును మంజూరు చేయాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. లింగ మార్పిడి సర్జరీ తప్పనిసరి అని ఎలాంటి ఒత్తిడి చేసిన అది చట్టవిరుద్ధం మరియు అనైతికం అని కూడా ఈ తీర్పు చెప్పుంది.. ఏది ఏమైనప్పటికీ, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం, 2019[98] ప్రకారం చట్టపరమైన జెండర్ గుర్తింపు కోసం రెండు-దశల ప్రక్రియ ట్రాన్స్ వ్యక్తులు వారి జెండర్ ని వారే గుర్తించుకునే స్వీయ-నిర్ణయ హక్కును పూర్తిగా  ఉల్లంఘిస్తుంది ఎందుకంటే ఇది స్త్రీ/పురుషులుగా గృతిన్చుకునే  ట్రాన్స్ వ్యక్తులు కచ్చితంగా లింగ మార్పిడి సర్జరీ చేసుకోవాలి అని నిబ్బందన కచ్చితం చేసింది. ఇది వారి వ్యక్తిగహ స్వేచ్చ, వారి శరీరం పై వారికీ ఉన్న అధికారాన్ని కూడా కాలరాస్తుంది. ఇటువంటి అనాలోచిత చట్టపరమైన పరిణామాలు అరుణ్‌కుమార్‌లోని మద్రాస్ హైకోర్టు నిర్ణయాన్ని అణగదొక్కే ప్రమాదం ఉంది (ఇది స్వయం నిర్ధారణ ఆధారంగా ట్రాన్స్ లేదా ఇంటర్‌సెక్స్ మహిళ చట్టబద్ధంగా మహిళ అని పేర్కొంది), మరియు ట్రాన్స్ మరియు ఇంటర్‌సెక్స్ వ్యక్తులు లింగ మార్పిడి చికిత్స చేసుకోకపోతే వారు పెళ్లి చేసుకునే హక్కుకి కూడా దూరం చేయబడుతారు.

**2.4.9.** క్వియర్ వ్యక్తి ఏదైనా రేలషన్  లేదా అనే దాని తో సంబంధం లేకుండా క్వీర్ వ్యక్తులు మరియు కమ్యూనిటీలకు కీలకమైన ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నాయి. నిజానికి, క్వియర్ వ్యక్తుల ఆరోగ్య హక్కుల

97  2020 SCC Online Bom 880

98 Sections 4-7, *Transgender Persons (Protection of Rights) Act,*

ను పొందడడం అనేది సన్నిహిత సంబంధాలను ఏర్పరుచుకునే హక్కు తో పాటు వారి పౌర మరియు రాజకీయ హక్కులను పొందడానికి వారికి శక్తినిస్తుంది.

**2.4.10.** HIV/AIDS హై రిస్క్ ఉన్న గ్రూపులను అసమానంగా ప్రభావితం చేస్తూనే ఉంది - సెక్స్ వర్కర్లు, ట్రాన్స్ వ్యక్తులు మరియు పురుషులతో లైంగిక సంబంధం కలిగి ఉన్న పురుషులు.[99] 2000 సంవత్సర ప్రారంభంలో HIV (PLHIV)తో జీవిస్తున్న వ్యక్తులను ఆరోగ్య సంరక్షణ యాక్సెస్ నుండి మినహాయించడాన్ని సవాలు చేస్తూ వచ్చిన పిటిషన్లకు స్పందిస్తాయి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 మరియు 21[100] ప్రకారం HIV/AIDS-సంబంధిత చికిత్స సార్వత్రికంగా అందుబాటులో ఉండడం ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు ప్రకటించింది. ఈ కమ్యూనిటీలు తాము ఎదురుకుంటున్న సామాజిక మరియు ఆర్థిక వివక్షను పరిష్కరించడానికి ప్రజారోగ్య చట్టాన్ని కోరుతూ చేసిన పోరాటాల ఫలితంగా[101] HIV/AIDS (నివారణ మరియు నియంత్రణ) చట్టం, 2017 (HIV చట్టం) అమలులోకి వచ్చింది.

**2.4.11**. ఒక లక్ష్యం అనుసారంగా సమస్యను పరిష్కరించే దిశగా చేసే పనులకు తగ్గుతున్న బడ్జెట్ కేటాయింపులు తో పాటు, మాదకద్రవ్యాల ఉపయోగిస్తు చేసే లైంగిక సంపర్కం ('కెమ్ సెక్స్') ద్వారా పెరుగుతున్న కొత్త హెచ్ఐవి ఇన్‌ఫెక్షన్‌లను పరిష్కరించడంలో నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (NACO) అసమర్థతతో కమ్యూనిటీలను సమీకరించడం ద్వారా మరియు హాని తగ్గించే కార్యక్రమాలపై ఆధారపడటం ద్వారా ఇప్పటి వారికి హెచ్ ఐ వి ని వ్యాప్తిని నియంత్రణలో పెట్టడం కోసం చేసిన పని ఫలితాలు వెన్నకి పోతున్నాయి అనేది తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.[102] హెచ్ఐవి చట్టం ప్రకారం ప్రభత్వం హెచ్ఐవి తో జీవిస్తున్న వారికీ అందరికి అంటి-రిట్రోవైరల్ మందులు 'సాధ్యమైనంత వరకు' ఇవ్వాలి. ఈ 'సాధ్యమైనత వరకు' అనే పదజాలం విస్తృతమైన కమ్యూనిటీ సంప్రదింపుల ఆధారంగా రూపొందించి ప్రభుత్వనికి ఇచ్చిన ముసాయిదా చట్టం లో లేదు. ఈ పదజాలం ప్రభుత్వం ఆరోగ్య హక్కును సంరక్షించాలిసిన తన బాధ్యత నుండి వెనకడుగు వేస్తుంది ఏమో అని హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తుల కమ్యూనిటీలలో, హెచ్ఐవి పై పని చేసే సంస్థలలో ఆందోళన కలగా చేసింది.[103] ఆర్థిక వనరులు జీవితాన్ని కాపాడే మందులు, చికిత్స ఇవ్వనంత వరకు వివక్షకు వ్యతిరేకంగా చేసే ప్రభుత్వ చర్యలు ఏవి సరిపోవు అనే ఆందోళన నుండి ఈ విమర్శ వస్తుంది.[104]

**2.4.12**. కోవిడ్-19 మహమ్మారి ఇప్పటికే సమాజపు అంచులలో జీవిస్తున్న వారు ముందుగా ఉన్న సామాజిక-ఆర్థిక కారకాల కారణంగా వారి దుర్బలత్వం ఎలా విస్తరించిందో చూపించింది. ట్రాన్స్ సెక్స్ వర్కర్లతో సహా ట్రాన్స్ వ్యక్తులు, హెచ్ఐవి/ఎయిడ్స్ ఉండడం వాళ్ళ, సహ-అనారోగ్యం మరియు లాక్‌డౌన్ పరిమితుల కారణంగా పబ్లిక్ హెల్త్‌కేర్ అందుబాటులో లేకపోవడం కారణంగా కోవిడ్ -19కి గురయ్యే అధిక ప్రమాదాన్ని ఎదురుకుంటున్నారు. ట్రాన్స్ వ్యక్తుల జీవిత వాస్తవాలను గుర్తిస్తూ ఇచ్చే హెల్త్ సర్వీసెస్

99 India HIV Estimates 2019 Report, National AIDS Control Organization, Ministry of Health and Family Welfare, Government of India @ pgs. 15-17

100 Order dated 16.12.2010 in *Sankalp Rehabilitation Trust v Union of India*, Writ Petition (C) 512/1999

101 The HIV/AIDS Bill, 2007: Positive Dialogue, Lawyers Collective HIV/AIDS Unit (July 2007)

102 Chemsex and the failure of new HIV prevention strategies in India, Cornelis Rijneveld, 31 August 2020, Caravan

103 Section 14 of the HIV Act

104 Loophole in HIV/AIDS Bill passed by Rajya Sabha draws criticism from patients, health experts, Menaka Rao and Priyanka Vora, Mar 22 2017, *Scroll.in*

మరియు అందుబాటులో వుండే గృహాల అందించడంలో రాష్ట్రం చర్యలు తీసుకోక పోవడం వల్ల ట్రాన్స్, ఇంటర్‌సెక్స్ మరియు ఇతర జెండర్ మైనారిటీలు పుట్టిన కుటుంబాల తో వుంటూ వారి హింసని ఎదురుకోవడం తప్ప వేరే అవకాశం లేక మానసిక ఆరోగ్య సంక్షోభానికి గురి అయ్యారు.[105]

**2.4.13.** ట్రాన్స్ జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం, 2019 ప్రకారం పబ్లిక్ హెల్త్‌కేర్‌లో భాగంగా తాము గుర్తించు కునే జెండర్ కి అనుగుణంగా తమ శరీరాన్ని మార్చుకోవడానికి అవసరమయ్యే సర్జరీ మరియు హార్మోన్ థెరపీని[106] అందించడానికి తగిన ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని మరియు ఇప్పటికే ఉన్న వైద్య పాఠ్యాంశాలు మరియు పరిశోధనలను సమీక్షించి ట్రాన్స్ వ్యక్తుల ఆరోగ్యానికి సంబందించిన హెల్త్ ఆందోళనలు నివారించే దిశగా సమీక్షించాలి.[107] సెప్టెంబర్ 2021లో, ఒక కమ్యూనిటీ-ఆధారిత సంస్థ చేసిన పిటిషన్‌పై స్పందిస్తూ, కేరళ హైకోర్టు అండర్-గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ (న్యూఢిల్లీ)ని లెస్బియన్, గే, బైసెక్సువల్ మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల ఆరోగ్య సంరక్షణ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే ఉన్న వైద్య పాఠ్యాంశాలు మరియు పరిశోధనలను సమీక్షించాలని ఆదేశించింది.[108]

**2.4.14.** నేషనల్ ట్రాన్స్‌ఫ్యూజన్ కౌన్సిల్ జారీ చేసిన బ్లడ్ డోనర్ సెలక్షన్ మరియు బ్లడ్ డోనర్ రెఫరల్, 2017 మార్గదర్శకాల ప్రకారం ట్రాన్స్ జెండర్ చేసిన వ్యక్తులు, పురుషులతో లైంగిక సంబంధం కలిగి ఉన్న పురుషులు, మహిళా సెక్స్ వర్కర్లు మరియు డ్రగ్స్ వాడే వ్యక్తులు అర్హతగల రక్తదాతల నుండి మినహాయించారు మరియు NACO వారిని తిరస్కరించి సమాజంలో సమానత్వం పాల్గొనే మరియు గౌరవంగా జీవించే హక్కుకి దూరం చేస్తుంది. COVID-19 మహమ్మారి ప్రబలంగా వున్నపుడు ఈ మార్గదర్శకాల వాస్తవ మరియు అసమాన పరిణామాలను చూపించాయి. రోగి సంరక్షణ కోసం రక్తం మరియు ప్లాస్మా కోసం డిమాండ్ పెరిగినప్పటికీ, రక్త దానం నుండు మినహాయించబడిన వారు అత్యవసర పరిస్థితుల్లో కుటుంబానికి మరియు స్నేహితులకు అటువంటి ప్రాణాలను రక్షించే వనరులను అందించే అవకాశాన్ని కోల్పోయారు. ప్రస్తుతం, సుప్రీం కోర్టు ఈ మార్గదర్శకాలు ఏకపక్షంగా, అశాస్త్రీయంగా మరియు వివక్షతతో కూడినదిగా వున్నాయి అని వేసిన రాజ్యాంగపరమైన సవాలును విచారిస్తోంది.[109]

**2.4.15.** 'కన్వర్షన్ థెరపీ' (ఎల్.జి.బి.టి.క్యూ.ఐ.ఏ+ వ్యక్తుల జెండర్, లైంగికత సరి చేస్తాం అనే నెపం తో చేసే భూటకపు చికిత్స) ని ఖండిస్తూ అత్యున్నత మెడికల్ వ్యవస్థల వైద్య నిపుణుల నుండి అధికారిక ప్రకటనలు ఉన్నప్పటికీ,[110] ఈ కన్వర్షన్ థెరపీ నిరాటంకంగా కొనసాగుతుంది మరియు క్వీయర్ వ్యక్తులు వారి లైంగికత, లేదా స్వీయ-నిర్ధారణ జెండర్ ఐడెంటిటీ ని వ్యక్తీకరించడం వల్ల వారి ఆరోగ్యం, జీవితం,

105 Vikramaditya Sahai, Aj Agrawal and Almas Shaikh, 'Exclusion Amplified: Covid-19 and the Transgender Community', (CLPR, Bangalore, 2020)

106 Rule 10 read with Annexure II of the *Transgender Persons (Protection of Rights) Rules, 2020*

107 Section 15, *Transgender Persons (Protection of Rights) Act, 2019*

108 *Queerythm v National Medical Commission and Ors*., WP(C) No. 18210 of 2021, disposed of by final order dated 07.09.2021

109 *Thangjam Santa Singh @ Santa Khurai v Union of India and Ors*., WP(C) No. 275/2021

110 Official Statement of Indian Association of Clinical Psychologists regarding 'conversion therapy' and approach towards lesbian, gay, bisexual and transgender persons, No. IACP/Office/Position Statement/02, dated 21 May 2020; Position Statement of Indian Psychiatric Society regarding LGBTQ, Ref: IPS/HGS/20-22/0311, dated 11.06.2020

స్వేచ్ఛ పై విపరీత పరిణామాలను ఎదురుకుంటున్నారు. అటువంటి అశాస్త్రీయమైన మరియు హానికరమైన వైద్య విధానాలు చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించాలని ఒక కమ్యూనిటీ-ఆధారిత సంస్థ కేరళ హైకోర్టులో రిట్ పిటిషన్‌ను దాఖలు చేసింది.[111]

**2.4.16**. క్వియర్ వ్యక్తుల లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య హక్కులను బలోపేతం చేయడం లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. దేశంలో లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య సేవల స్థితిపై ఇటీవలి సమీక్ష ప్రకారం, వ్యవస్థాగత నిర్మాణం ద్వారా నే చాలా ప్రభుత్వ మరియు ప్రైవేట్ హెల్త్‌కేర్ సేవలు వివాహిత, హెటిరో సెక్సువల్ మహిళల ఆరోగ్య సంరక్షణ అవసరాలకు మాత్రమే ప్రతిస్పందిస్తాయి అని మరియు అందువల్ల ఒంటరి మరియు క్వియర్ మహిళల ఆందోళనల ను పాటించుకోవు అని తెలుస్తుంది. జాతీయ ఆరోగ్య మిషన్ ఆదేశం ప్రకారం రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్య కార్యక్రమం (RKSK) మరియు కౌమార పునరుత్పత్తి మరియు లైంగిక ఆరోగ్యం (ARSH) కార్యక్రమాలు కూడా లెస్బియన్, గే, బై సెక్సువల్ మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల కోసం లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య సేవలకు సురక్షితమైన మరియు సమానమైన విదంగా అందించడంలో లోపించినట్లు నివేదించబడింది. జెండర్-ఆధారిత హింస (క్వియర్ మరియు ఇంటర్‌సెక్స్ వ్యక్తులతో సహా) నుండి బయటపడిన వారి కోసం ఆరోగ్య మంత్రిత్వ శాఖ ద్వారా తయారుచేయ బడ్డ వైద్య-చట్టపరమైన సంరక్షణ ప్రోటోకాల్‌లు (నియమాలు, పద్ధతులు) దేశవ్యాప్తంగా ఇప్పటికి చాలా వరకు అమలు చేయబడడం లేదు.[112]

**2.4.17**. ట్రాన్స్ మరియు ఇంటర్‌సెక్స్ మెడికల్ ప్రాక్టీషనర్లు, కమ్యూనిటీ సభ్యులు మరియు సంస్థలు ఇచ్చిన దరఖాస్తుకు స్పందిస్తూ ఢిల్లీ కమిషన్ ఆన్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (DCPCR) ఇంటర్‌సెక్స్ (శారీరికంగా ఏ లింగం అని చెప్పడానికి వీలుపడని లక్షణాలతో పుట్టిన పిల్లలు) శిశువులు మరియు పిల్లలకు వైద్యపరంగా ప్రాణాపాయ కేసులు మినహా, అనవసరమైన, సెక్స్-సెలెక్టివ్ (ఎదో ఒక సెక్స్ గా సరి చేస్తూ) సర్జరీలను నిషేధించాలని ఢిల్లీలోని NCT ప్రభుత్వానికి ఒక సలహాను జారీ చేసింది.[113] DCPCR రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మరియు సాంఘిక సంక్షేమ శాఖకు ఇంటర్‌సెక్స్ కమ్యూనిటీకి తగిన ప్రాతినిధ్యం ఉండేలా కమిటీలను ఏర్పాటు చేసి, ఈ విషయాన్ని పరిశీలించి, చర్య తీసుకున్న నివేదికను సమర్పించాలని సూచించింది. ప్రస్తుతం, అదే ప్రతినిధులు DCPCR యొక్క సలహాపై చర్య తీసుకునేలా ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలు చేసిన PIL ఈ విషయంపై ఢిల్లీ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. తమిళనాడు మరియు NCT ఆఫ్ ఢిల్లీ తప్ప, జాతీయ లేదా రాష్ట్ర-స్థాయి లో వైద్య సిబ్బందికి ఎలాంటి చట్టాలు లేదా విధాన మార్గదర్శకాలు లేవు.[114]

## II. భరణం

**2.4.18** ముస్లిం మహిళలు (విడాకుల తర్వాత హక్కుల రక్షణ) యాక్ట్, 1986 లాగా భార్య పిల్లలకి అర్హత

111 *Queerala v State of Kerala and Ors*., Writ Petition (Civil) No. 21202/2020

112 Country Assessment of Human Rights in context of Sexual and Reproductive Health Rights, A study undertaken for National Human Rights Commission, Report 2018 by SAMA Resource Group for Women and Health, Partners for Law in Development

113 Delhi Commission for Protection of Child Rights, No.F/DCPCR/20-21/Health & Nutrition/Project File-VIII/1329495, dated 13. 01.2021

114 *Srishti Madurai Educational Research Foundation v Govt. Of NCT of Delhi and Ors*., WP(C) No. 8967/2021

మంజూరు చేసిన వివిధ చట్టాల కింద సంబంధాలలో ఆధారపడిన వారికి ఇచ్చే భరణం ఆ వ్యక్తుల వైవాహిక స్థితి మీద ఆధారపడి ఉంటుంది. హిందూ వివాహ చట్టం 1955 లో భాగస్వామి నుంచి భరణం కోసం దావా వేయడానికి ఇరు జెండర్ వ్యక్తులకు అవకాశం ఇచ్చే నియమం ఉంది,[115] ఇది పెళ్ళి తో ముడి పడిన ఇద్దరి వ్యక్తులకు సమానత్వ సూత్రం ప్రకారం స్వతంత్ర ఆదాయం లేని లేదా తమని తాము చూసుకునే సామర్ధ్యం లేని భర్తలకు ప్రయోజనాలు అందుకోవడానికి సాధ్యమయ్యేలా చేస్తుంది.[116] మైంటెనెన్స్ లో (భరణం లో) కనీసం ఆహారం, బట్టలు, ఉండడానికి చోటు, వైద్య సహాయం, చికిత్స కల్పించాలని చట్టపరమైన విధి ఉంది. [117]

**2.4.19** సాధారణంగా భరణానికి సంబంధించిన లేదా ఆస్తి వారసత్వం విషయాలలో అవివాహిత జంటగా సహజీవనం చేసే వ్యక్తుల నిజమైన చట్టపరమైన వారసుల నిర్ధారణ చేసే అవసరం ఉండే కేసుల్లో వివాహం అయ్యినట్టు ఊహించే సిద్ధాంతం (ది డాక్ట్రీన్ అఫ్ ప్రేసుంప్షన్ అఫ్ మ్యారేజ్) న్యాయస్థానాలచే అభివృద్ధి చేయబడింది.

**2.4.20** ముందు ప్రైవీ కౌన్సిల్[118] చే ప్రకటించబడి నేడు సుప్రీం కోర్టు[119] చే ప్రయోగించబడుతున్న బాగా స్థిరపడ్డ చట్ట నియమం ఏంటంటే కొన్నేళ్ల పాటు ఒక మహిళ ఒక పురుషుడు ఒకే చోట కలిసి జీవిస్తే దాన్ని సవాలు చెయ్యొచ్చినప్పటికీ కూడా పెళ్లి చేసుకుని జీవిచినట్టే అవుతుంది, అంటే వాళ్లిద్దరూ భార్య భర్తలుగా జీవిస్తున్నట్టు, (వాళ్ళకి పుట్టిన పిల్లలు అక్రమ సంతానం కాదు).

**2.4.21** పెళ్లి, పుట్టుక లేదా దత్తత ద్వారా కుటుంబంలో ఆధారపడిన వాళ్లకి భరణం ఇవ్వాలని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 (సీఆర్ పీసీ) లో సెక్షన్ 125 (భార్య, పిల్లలు, తల్లిదండ్రులకి భరణం ఇవ్వాలని ఆదేశం) లో ఉంది. ఈ సెక్షన్ యొక్క సాంప్రదాయ న్యాయ వివరణ పరిధి పరిమితంగా ఉండి చట్టరీత్యా పెళ్లి చేసుకున్న భార్యలకి వర్తిస్తుంది.[120] ఐతే ఇటీవలె కోర్టులు ఒక వ్యక్తికి ముందే పెళ్ళయిందన్న విషయం తెలియకుండా ఆ పెళ్ళైన వ్యక్తితో సంబంధం పెట్టుకున్న మహిళకు కూడా ప్రయోజనాలు అందాలని ఉద్దేశపూర్వకంగానే చట్టాన్ని వివరించాయి.[121] అదనంగా కోర్టులు పెళ్లి జరిగిందనే ఆలోచన ప్రకారం చట్టంలోని ఈ నియమాన్ని విస్తృతంగా వివరించి పురుషులతో అవివాహిత సంబంధాలలో ఉన్న మహిళలకు ఆర్ధిక హక్కులు ఇస్తున్నాయి.[122]

**2.4.22** సిఆర్పిసి లోని సెక్షన్ 125, చట్ట యొక్క మహిళలు, పిల్లలు ఎటువంటి ఆధారం లేకుండా ఉన్న స్థితిని, పేదరికాన్ని నివారించాలి అన్న లక్ష్యాన్ని మీద ఆధారపడి కోర్టులు అలాంటి పురోగమిస్తున్న

---

115 Sections 24-25 of *Hindu Marriage Act, 1955*

116 *Rani Sethi v Sunil Sethi*, 179 (2011) DLT 414

117 Section 3(b) of *Hindu Adoptions and Maintenance Act, 1956*; section 2(b) of the *Maintenance and Welfare of Parents and Senior Citizens Act, 2007*

118 *A. Dinohamy v W.L. Blahamy*, AIR 1927 P.C. 185

119 *Bharatha Matha v R. Vijaya Renganathan* (2010) 11 SCC 483

120 *Smt. Yamunabai Anantrao Adhav A v Ranantrao Shivram Adhav* 1988 AIR SC 644; *Savitaben Somabhai Bhatia v State of Gujarat*, Appeal (crl.) 399 of 2005

121 *Badshah v Urmila Badshah Godse* (2014) 1 SCC 188

122 *Chanmuniya v Virendra Kumar Singh Kushwaha* (2011) 1 SCC 141; *Kamala &Ors. v M.R. Mohan Kumar* (2019) 11 SCC 491

ప్రగతిశీల వివరణకి మద్ధతునిచ్చాయి. రాజ్యాంగంలో వ్యక్తీకరించిన తీరులో ఆర్టికల్ 15(3) లో మహిళల కోసం ఉన్న ప్రత్యేక నిబంధనలు, ఆర్టికల్ 39 లో ఉన్న నిర్దేశిక సూత్రాలు ప్రతిబింబిస్తునట్టు మహిళల, పిల్లల సామాజిక, ఆర్థిక ప్రయోజనాలకి సంరక్షించటానికి చట్టం పని చేయాలి. [123]

**2.4.23** "కుటుంబంలో జరిగే ఎలాంటి హింసలో అయినా బాధితులుగా ఉండే మహిళలకి రాజ్యాంగంలో హామీ ఇవ్వబడిన హక్కులకి మరింత సమర్థవంతమైన రక్షణ కల్పించడానికి"[124] గృహ హింస రక్షణ చట్టం, 2005 (డీవీ యాక్ట్) చేయబడింది. డీవీ యాక్ట్"బాధిత వ్యక్తుల"ని సెక్షన్ 2(ఏ ) లో ఇలా నిర్వచించింది:

"ప్రతివాదితో సంబంధం కలిగి ఉన్న, లేదా ఉండిన, మరియు ప్రతివాది వల్ల గృహ హింస కోవలో వచ్చే ఎలాంటి చర్యకు అయినా గురయ్యాను అని ఆరోపించిన మహిళ"

**2.4.24** డీవీ యాక్ట్ లో కొన్ని కీలక నిర్వచనాలు గమనించదగినవి. సెక్షన్ 2(ఎఫ్) లో "డొమెస్టిక్ (కుటుంబ పరమైన) సంబంధం" ఇలా నిర్వచించబడింది.

" ఒకే ఇంట్లో/కుటుంబంలో కలిసి ఉన్న, లేదా గతం లో ఎప్పుడైనా కలిసి ఉన్న ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న సంబంధం, వారు రక్త సంబంధం, పెళ్లి లేదా పెళ్లి లాంటి స్వభావం ఉన్న సంబంధం ద్వారా, దత్తత లేదా ఉమ్మడి కుటుంబంలా కలిసి జీవిస్తున్న కుటుంబ సభ్యులు"

**2.4.25** సెక్షన్ 2(q ) లో ప్రతివాది నిర్వచనం ఇలా ఉంది:

" బాధిత వ్యక్తితో డొమెస్టిక్ (కుటుంబ పరమైన) సంబంధం కలిగిన ఎవరైనా, మరియు ఎవరికి విరుద్ధంగా ఐతే బాధిత వ్యక్తి ఈ చట్టం కింద న్యాయం కోరుతుందో

బాధిత భార్య లేదా పెళ్ళి లాంటి స్వభావం ఉన్న సంబంధంలో ఉన్న మహిళ కూడా భర్త బంధువు మీద లేదా పురుష భాగస్వామి మీద కూడా ఫిర్యాదు చేయగలదు;"

**2.4.26** ఒక మహిళ ప్రతివాదితో కలిసి కుటుంబ పరమైన సంబంధంలో జీవించిన ఇల్లు , ఇంకా ఆ ఇంటికి సంబంధించి మహిళకి లేక ప్రతివాదికి కలిపి అయినా విడివిడిగా అయినా ఎలాంటి హక్కు వున్నా, భాగస్వామ్యం ఉన్న దాన్ని సెక్షన్ 2(s ) లో 'కలిసి నివసిస్తున్న గృహం ని' (షేర్డ్ హౌస్ హోల్డ్) గా నిర్వచించారు

**2.4.27** డీవీ యాక్ట్ బాధిత మహిళకి ప్రతివాది ద్వారా జరిగిన ఉండే "ఆర్థిక హింస"[125] విస్తృత ద్రుష్టి కోణం

123 *Capt. Ramesh Chander Kaushal v Veena Kaushal* AIR (1978) SC 1807

124 Preamble of the DV Act

125 *సెక్షన్ 3(గృహ హింస) 'ఆర్థిక దుర్వినియోగాన్ని' ఇలా నిర్వచిస్తుంది:*

"

తో చూస్తూ దాని నుంచి ఉపశమనం అందిస్తుంది.

**2.4.28** డి. వేలుసామి vs డి. పచ్చయమ్మాళ్ లో[126], "పెళ్లి లంటి స్వభావం ఉన్న సంబంధం" అని పరిగణించాలి అంటే అ సమబంధం లోని వ్యక్తులు కింద ఉన్న నిబంధనలకి అనుగుణంగా ఉండాలి అని సుప్రీం కోర్టు వివరించింది:

**i.** పెళ్లి చేస్కునే చట్టబద్ధమైన వయస్సు ఉండాలి;

**ii.** అవివాహితులు అవ్వడంతో పాటు చట్టబద్ధంగా పెళ్లి చేసుకోవడానికి అర్హులు అయ్యుండాలి;

**iii.** స్వచ్ఛందంగా సహజీవనం చేయాలి; మరియు

**iv.** చెప్పుకోదగ్గ సమయం వరకు తమని తాము భాగస్వాములుగా చూపించుకుంటూ ప్రపంచానికి తెలిసేలా ఉండడం.

**2.4.29** ఈ నిర్ణయం 2010 లో జారీ చేయగా,2013 లో సుప్రీమ్ కోర్ట్ ఇంద్ర శర్మ vs వీకే శర్మ కేసు లో ఇంకా వివరణ ఇస్తూ ఈ వ్యక్తీకరణని మరింత స్పష్టం చేస్తూ మార్గదర్శక సూత్రాలు ఇచ్చింది:[127]

**i.** సంబంధం యొక్క వ్యవధి: అంటే ఒక సంబంధం కొనసాగించడానికి, నిలుపుకోవడానికి చెప్పుకోదగ్గ కాలం, వాస్తవ పరిస్థితుల ఆధారంగా ఇది సందర్భానుసారంగా మారచ్చు.

**ii.** 'కలిసి నివసిస్తున్న గృహం ని' (షేర్డ్ హౌస్ హోల్డ)

**iii.** వనరులు సమకూర్చుకోవడం, ఆర్థిక ఏర్పాట్లు: ఒకరికి ఒకరు సహకారం ఇవ్వడం, లేదా ఇద్దరిలో ఒకరు ఆర్థికంగా సపోర్ట్ చేయడం, బ్యాంక్ అకౌంట్లు పంచుకోవడం, మహిళ పేరు మీద లేదా ఉమ్మడిగా స్థిరాస్తి కొనడం, వ్యాపారంలో దీర్ఘకాలిక పెట్టుబడులు, విడివిడిగా మరియు ఉమ్మడి పేర్ల మీద షేర్లు, తద్వారా దీర్ఘకాలం సంబంధం ఉండడం కోసం;

---

*(a) ఏదైనా చట్టం లేదా ఆచారం కింద బాధిత వ్యక్తికి అర్హమైన అన్ని లేదా ఏదైనా ఆర్థిక లేదా ఆర్థిక వనరులను కోల్పోవడం, కోర్టు ఆదేశానుసారం చెల్లించవచ్చు లేదా ఇతరత్రా లేదా బాధిత వ్యక్తి ఇంటి అవసరాలతో సహా, కానీ బాధిత వ్యక్తి మరియు ఆమె పిల్లలు, ఏదైనా ఉంటే, స్త్రీధన్, ఆస్తి, ఉమ్మడిగా లేదా విడిగా బాధిత వ్యక్తి యాజమాన్యంలో ఉంటే, భాగస్వామ్య గృహానికి సంబంధించిన అద్దె చెల్లింపు మరియు నిర్వహణ వాటికి మాత్రమే పరిమితం కాకుండా ఉండడం;*

*(b) చరాస్తులు లేదా స్థిరాస్తులు, విలువైన వస్తువులు, షేర్లు, సెక్యూరిటీలు, బాండ్‌లు మరియు బాధిత వ్యక్తికి ఆసక్తి ఉన్న లేదా గృహ సంబంధాల కారణంగా ఉపయోగించుకునే హక్కు ఉన్న లేదా ఇతర ఆస్తికి సంబంధించిన ఏదైనా పరాయీకరణ బాధిత వ్యక్తి లేదా ఆమె పిల్లలు లేదా ఆమె స్త్రీధన్ లేదా బాధిత వ్యక్తి ఉమ్మడిగా లేదా విడిగా కలిగి ఉన్న ఏదైనా ఇతర ఆస్తికి సహేతుకంగా అవసరం*

*(c) భాగస్వామ్య గృహానికి యాక్సెస్‌తో సహా గృహ సంబంధాల కారణంగా బాధిత వ్యక్తి ఉపయోగించడానికి లేదా ఆస్వాదించడానికి అర్హత ఉన్న వనరులు లేదా సౌకర్యాలకు నిరంతర ప్రాప్యతపై నిషేధం లేదా పరిమితి.*

126 (2010) 10 SCC 469, para. 31

127 (2013) 15 SCC 755, para. 56

**iv.** ఇంటికి, నివాసానికి సంబంధించి (Domestic) : బాధ్యతని అప్పగించడం, ముఖ్యంగా మహిళలు కు: ఇల్లు నడపడం, శుభ్రపరచడం లాంటి ఇంటిపనులు, వంట చేయడం, ఇళ్ళు గడవడానికి కావలిసిన పని చూసుకోవడం - పెళ్లి వంటి పెళ్లి లాంటి స్వభావం ఉందని సూచిస్తుంది;

**v.** లైంగిక సంబంధం: సెక్స్ కేవలం సుఖం కోసం కాకుండా భావోద్వేగం, సన్నిహిత సంబంధం కోసం, సంతానోత్పత్తి కోసం, తద్వారా భావోద్వేగ మద్ధతు, సాంగత్యం మరియు భౌతిక ప్రేమ, సంరక్షణ మొదలైనవి ఇవ్వడానికి;

**vi.** పిల్లలు: Children: పిల్లల్ని కనడం, వాళ్ళని పెంచడంలో బాధ్యత పంచుకోవడం, వాళ్ళని చూసుకోవడం పెళ్లి లాంటి స్వభావం ఉన్న సంబంధానికి ఉంది అనడానికి బలమైన సూచన;

**vii.** బహిరంగంగా సాంఘికీకరణ: బహిరంగంగా భార్య భర్తలు అని తెలిసేలా ఉండడం, స్నేహితులతో, బంధువులతో, ఇతరులతో భార్యా భర్తల్లా కలవడం;

**viii.** వ్యక్తుల ఉద్దేశం మరియు ప్రవర్తన: వాళ్ళ సంబంధంలో ఎటువంటిది అని అందులో ఉన్న వ్యక్తుల కు ఒకే ఉద్దేశ్యం, వాళ్ళ పాత్ర. బాధ్యతల పట్ల ఒకే ఆలోచన ఉండడం.

**2.4.30** డీవీ యాక్ట్ కింద వచ్చే ప్రయోజనాల కోసం తెలిసి కూడా పెళ్ళైన పురుషులతో సంబంధం పెట్టుకునే మహిళలని మినహాయించి వారికి రక్షణ నిరాకరించడం కోసం, ప్రత్యక్షంగా వివాహేతర సంబంధాలకు జరిమానా విధించడం అనే కారణం కోసం కోర్టులు పైన చెప్పిన నియమాలని డీవీ యాక్ట్ కింద వర్తింపజేశాయి. ఆ రెండు కేసుల్లో ఇలాంటి మినహాయింపుల వల్ల మహిళలకి కలిగే సామాజిక, ఆర్థిక హాని యొక్క అసమాన ప్రభావం గురించి కోర్టులకి పూర్తిగా తెలుసు. ఐతే, వాళ్ళు ఏవైనా లోపాలని సరిదిద్దడానికి “పెళ్లి లాంటి స్వభావం ఉన్న సంబంధాలు” అనే వ్యక్తీకరణ స్పష్టం చేయడానికి పార్లమెంటరీ సవరణ సిఫారసు చేసారు.

**2.4.31** ఈ న్యాయ పరీక్షలు వివాహ సంబంధాల యొక్క మూస ప్రమాణం మీద ఆధారపడి ఉంటాయి. ఇలాంటి పరీక్షలకు గురి చేస్తే, 'వివాహ స్వభావంలో ఉన్న సంబంధాల'ను నియంత్రించే అవసరాలకి తగ్గట్టు ఐతే అనేక వివాహాలు తప్పనిసరి అర్హత సాధించడంలో విఫలం కావచ్చు. అలాంటి సంబంధాలు ఎమ్ చేస్తాయి అనే విచారణ మీద దృష్టి సారించకుండా సన్నిహిత వయోజన సంబంధాలు ఎలా ఉంటాయో అనేది మాత్రమే చూడడం అనే నమూనాకి ప్రాధాన్యత ఇవ్వడం అనే పద్ధతి సమస్యాత్మకంగా ఉండొచ్చు. వ్యక్తుల హక్కులను రక్షించడానికి మరింత విశ్వసనీయ పరీక్షపై దృష్టి పెట్టవచ్చు- భాగస్వామ్య గృహం/సహ నివాస అవసరాలు, సంబంధం యొక్క వ్యవధి, ఆర్థిక, పరస్పర ఆధారపడటం మరియు సంరక్షణ, దావా వేయబడిన హక్కులకు తగినట్టు వర్తించే ప్రమాణాలలో కొంత వెసులుబాటు. హక్కులని నిర్ణయించడానికి దాంపత్యంలో తప్పనిసరి నియమం కూడా (లైంగిక సంబంధం కలిగి ఉండడం లేదా పిల్లల పెంపకం) చెల్లుబాటు అయ్యే ఆధారం సమకూర్చదు, ఎందుకంటే వయోజనుల సంబంధాల్లో ఉండే వైవిధ్యత మరియు సంక్లిష్టత అలాంటి వర్గీకరణను, అధికార పరిధులలో పూర్తిగా ఎప్పుడు ఇమడదు.[128]

128 Cossman, Brenda, and Bruce Ryder. “What is Marriage-Like Like? The Irrelevance of Conjugality” Canadian Journal

**2.4.32** 2016 హీరల్ పి హర్సోరా & ఇతరులు, vs కుసుమ్ నరోత్తందాస్ హర్సోరా & ఇతరులు[129] లో డీవీ యాక్ట్ లో సెక్షన్ 2(q) లో ప్రతివాది నిర్వచనంలో నుంచి 'వయోజన పురుషుడు' అనే పదం సుప్రీం కోర్టు కొట్టివేసింది, దీనివల్ల దరఖాస్తులో ప్రతివాది అనేది జెండర్ తో సంబంధం లేకుండా అయ్యింది, మరియు గృహహింస ఫిర్యాదులో మహిళని ప్రాథమిక ప్రతివాదిగా చేస్తూ చట్టం అనుమతి ఇవ్వబడింది.

**2.4.33** ఈ మధ్య కాలంలో ఆగష్టు 2020లో, చిన్మయి జేనా vs స్టేట్ ఆఫ్ ఒడిశా & ఇతరులు లో[130] ఒక ట్రాన్స్ పురుషుడు, మహిళ ఉన్న జంటకి డీవీ యాక్ట్ వర్తిస్తుందని ఒరిస్సా హై కోర్టు ప్రకటించింది. చట్టపరమైన పరిణామాలు, ప్రత్యేకించి నల్సా మరియు నవతేజ్ లోవి కూడా లెక్కలోకి తీస్కుని తీర్పులో "డీవీ యాక్ట్ లో ఉన్న అన్ని హక్కులు ఈ మహిళకి వర్తిస్తాయి" అని తెలిపింది

**2.4.34** హర్సోరా మరియు చిన్మయి జేనా లో పరిణామాలని మునుపటి విభాగంలో చర్చించిన జెండర్, లైంగికత కేసుల్లో జరిగిన పరిణామాలతో కలిపి చదివితే, శర్మ కేసు ని పునః సమీక్షిస్తే, అది గృహ హింస చట్టం కింద స్వలింగ సంపర్క సంబంధాలు (గే & లెస్బియన్ సంబంధాలు), ఒకరి కంటే ఎక్కువ భాగస్వాములు ఉన్న సంబంధాలను గుర్తించలేదు. భరణం ఇవ్వడం వెనుక చట్టం లక్ష్యం (సాధారణ చట్టం తో పాటు డీవీ యాక్ట్ కూడా) రాజ్యాంగం కింద మహిళల సామాజిక, ఆర్థిక హక్కులని కాపాడడం ఐతే, సామాజిక ప్రమాణాలకు లోబడి ఉండని సంబంధాల్ని మినహాయించడంలో హేతుబద్ధత లేదు.

**2.4.35** డీవీ యాక్ట్ కింద "వివాహ స్వభావం ఉన్న ఒక సంబంధం" అనే వ్యక్తీకరణ ఎల్.బీ.టీ మహిళలు ఉన్న క్వియర్ సంబంధాలకి వర్తిస్తుందా అనే ప్రశ్న హర్సోరా మరియు చిన్మయి జేనా తో వస్తుంది. అటువంటి చట్టపరమైన గుర్తింపు వారి పేరు మీద ఆస్థి లేకున్నా లేదా ప్రయోజనాలతో సంబంధం లేకుండా సంబంధాలలో ఉన్న ఎల్.బీ.టీ మహిళలు ఒకే ఇంట్లో ఉండగలిగే హక్కుని కాపాడుతుంది,(17,19 సెక్షన్లు), గృహ హింస నుంచి రక్షణ(సెక్షన్ 3,18 కలిపి చదవడం), భరణం ఇతర ఆర్థిక ఉపశమనం (సెక్షన్ 20), డీవీ యాక్ట్ కింద గృహ హింస కి నష్ట పరిహారం(సెక్షన్ 22) వంటి హక్కులు కూడా నేరుగా ప్రభావితం అవుతాయి.

**2.4.36** ఐతే శర్మ నియమాలు ప్రమాణాలకు లోబడని సంబంధాలని, కుటుంబాలని ఇంకా ఎక్కువ స్థాయి పరిశీలనాలకి గురి చేస్తూ, మినహాయిస్తాయి. ఇంకా, ప్రపంచం ముందు పెళ్ళైన భాగస్వాముల లాగా తమని తాము చూపించడం అనే తప్పనిసరి నియమం క్వియర్ సంబంధాలకి హానికరం అవ్వచ్చు, ఎందుకంటే అలా బహిర్గతం చేయడం వల్ల వాళ్ళు సామాజిక హానికి, వివక్షకు గురయ్యే అవకాశం ఉంది.

**2.4.37** 2018 లో భరణం మరియు ఇతర ప్రయోజనాలలో సమానత్వం ఇవ్వగలిగే పౌర భాగస్వామ్య నమూనా ద్వారా చట్టపరమైన గుర్తింపు కోసం ఒక ప్రతిపాదన పై లా కమిషన్ ఆఫ్ ఇండియా క్వియర్ సముదాయాలతో చర్చలకు ఆసక్తి చూపించడం గమనించదగ్గ విషయం.[131]

of Family Law 18.2 (2001): 269:236

129 (2016) 10 SCC 165

130 Writ Petition No. 57 of 2020, disposed of by final order dated 24.08.2020

131 Law Commission of India Consultation Paper on Reform of Family Law (August 2018), pgs. 33-34

### III. సామాజిక భద్రత

**2.4.38** ఇప్పటి వరకు చర్చించిన మైంటెనెన్స్ చట్టం ఫ్రేమ్ వర్క్ ఆర్థిక భద్రతతో సంబంధం ఉన్న దావాలకి పరిమితమై ఉంది. ఒంటరిగా,విడాకులు అయిన , భర్త/భార్యని పోగొట్టుకున్న క్వీయర్ వ్యక్తులకు కేవలం వైవాహిక స్థితి మీద ఆధార పది ఆరోగ్యసంరక్షణ, ఆహార భద్రత , ఇల్లు, విద్య వంటి ప్రాథమిక అవసరాలు తీర్చే ఆర్థిక వనరులు అందుబాటులో ఉండవు. పైగా, వీధుల లో పని చేసే శ్రామిక వర్గ క్వీయర్ సముదాయాలు చట్టపరమైన గుర్తింపు తమ స్థితిగతుల్ని మార్చలేదని తెలుసుకుంటారు.

**2.4.39** మునుపు సెక్షన్ లో చర్చించినట్టుగా, భరణం ఇవ్వడం వెనుక చట్టం లక్ష్యం పేదరికాన్ని రూపుమాడం. అలాంటి న్యాయమైన రాజ్య కాంక్ష ఆర్థిక భద్రత కోసం వైవాహిక స్థితినీ ఆధారం చేయకూడదు. అందుకే, వైవాహిక స్థితితో సంబంధం లేకుండా క్వీయర్ వ్యక్తుల హక్కులని కాపాడటానికి సామాజిక భద్రతనీ బలపరిచే ప్రగతిశీల అజెండా తో కలిపి సమానత్వం కోసం డిమాండ్లను చేయాలి, అప్పుడే అణగారిన వర్గాల జీవితాల మీద చట్టం పరివర్తన ప్రభావం ఉంటుంది. క్వీయర్ వ్యక్తుల సమస్యలని శ్రామిక చట్టాల రూపకల్పన తో సమగ్రపరచడం ద్వారా, అలాగే క్వీయర్ వ్యక్తులకి, ఇతర అణగారిన సముదాయాలకు హక్కులు ప్రదానం చేసే ప్రస్తుతం ఉన్న చట్టాలని, విధానాలని బలపరిచి ముందుకి వెళ్ళచ్చు.

**2.4.40** రెండవ జాతీయ కార్మిక కమిషన్ (2002) స్వయం ఉపాధి కార్మికులుగా సెక్స్ వర్కర్లకు సామాజిక భద్రత మరియు అన్ని కార్మిక హక్కుల రక్షణలను మంజూరు చేయాలనీ సిఫార్సు చేసింది.[132] అయితే, కమిషన్ సిఫార్సుల ను అనుసరించి చేసిన ఆన్ సోషల్ సెక్యూరిటీ (2020)[133] లో స్వయం ఉపాధి కార్మికులు, అసంఘటిత కార్మికులు[134] రెండిటి నిర్వచనాలలో ను సెక్స్ వర్కర్ల కు చోటు దక్కలేదు[135] లేదు. ఈ కోడ్ అసంఘటిత కార్మికుల సామజిక భద్రత చట్టం 2008 మరియు ఎంప్లాయ్ స్టేట్ ఇన్సూరెన్స్ చట్టం 1948 - ఒక ప్రముఖ సామజిక భద్రత చట్టం[136] - ఏదైతే 2005 - 2020 వరకు వివిధ పాలసీ ల కింద నిరుద్యోగ భీమా అందించింది. అలాంటి సామాజిక భద్రత విధానాలు సాధారణంగా ఆరోగ్యం, వైకల్యం, ముసలి వయసులో రక్షణ, ఇల్లు, పిల్లల సంరక్షణ, విద్య వంటి అనేకఇతర ప్రయోజనాలను అందుబాటులోకి తెస్తాయి.

**2.4.41** జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కింద పెన్షన్ పథకాలు సాధారణంగా పని యొక్క వ్యవస్థీకృత రంగాలలో వృధా జనాభాపై, వికలాంగులు మరియు  వితంతువులతో జీవిస్తున్న వ్యక్తుల

---

132 Report of The Second National Commission on Labour (2002); Available at: https://www.prsindia.org/uploads/media/1237548159/NLCII-report.pdf

133 2019-2020లో పార్లమెంట్ ఆమోదించిన 4 లేబర్ కోడ్ల క్రింద 29కి పైగా కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవడంపై కార్మిక సంఘాలు విమర్శించాయి, ఇది సామాజిక భద్రతను పలుచన చేసిందని మరియు కార్మిక వ్యతిరేక సంస్కరణలను ముందుకు తెచ్చిందని పేర్కొంది. *See*: New  Labour Codes and their Loopholes, EPW Editorial, Vol. 55, Issue No. 40, 03 Oct 2020; Labour Laws Perform a  Redistributive Function. Diluting Them Has Serious Consequences, Rashmi Venkatesan, The Wire, 29/Sept/2020; Why  the new labour codes leave India's workers even more precariously poised than before, Working People's Charter,  Scroll.in, Sept 23 2020

134 Section 2(86) of Social Security Code, 2020

135 Section 2(75) of Social Security Code, 2020

136 Rajiv Gandhi Shramik Kalyan Yojana (ESIC, 2005); Atal Beemit Vyakti Kalyan Yojana (ESIC, 2018)

పేదరిక ఉపశమనం కోసం దృష్టి పెడుతుంది. అయినప్పటికీ, సామాజిక ఉద్యమాలు అటువంటి సామాజిక భద్రత చర్యల నుండి మినహాయించబడిన అత్యధిక మెజారిటీ ఉన్న అసంఘటిత రంగ కార్మికుల సమీకరిస్తున్నాయి, అలాగే సెక్స్ వర్కర్లు, ట్రాన్స్ వ్యక్తులు మరియు HIV తో జీవిస్తున్న వ్యక్తులు వంటి ఇతర వెనుకబడిన సమూహాలు, చారిత్రాత్మకంగా పని చేసే వ్యవస్థ అవకాశాల నుంచి అట్టడుగున ఉన్న కారణంగా ఎవరి దుర్బలత్వాలు వయసుకి మించి ఉంటాయో, అలాంటి సముదాయాలని సమీకరిస్తున్నాయి.[137] స్త్రీతత్వ పేదరికాన్ని పరిష్కరించడానికి ఒంటరి స్త్రీలు (పేదరికం, విడాకులు, విడిపోయిన, పెళ్లి కాని వాళ్ళు, మహిళలు నడిపించే ఇళ్ళు), కూడా ఇందులో చేర్చాలిసిన అవసరం వుంది.

**2.4.42** హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వ్యక్తులకి, వారి కుటుంబాలకి ఇప్పటికే ఉన్న సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, అలాగే వారి ఆర్థిక సామజిక అవసరాలు తీర్చేలా సంక్షేమ పథకాలు రుపొంచించాలి అని హెచ్.ఐ.వి యాక్ట్ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకి ఆదేశాలు ఇచ్చింది - ఇది ట్రాన్స్ వ్యక్తులు, సెక్స్ వర్కర్లు, పురుషులతో సెక్స్ లో పాల్గొనే పురుషులు, హెచ్.ఐ.వి తో జీవిస్తున్న క్వియర్ వ్యక్తులకి కొంత ఉపశమనాన్ని కలిగించొచ్చు.[138]

**2.4.43** అలాగే ఇటీవల చేసిన ట్రాన్స్ జెండర్ వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం, 2019 ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే ఉన్న సంక్షేమ పథకాలు ట్రాన్స్ వ్యక్తులకి కూడా అందుబాటులోకి తేవాలని, అలాగే వాళ్ళ సామాజిక, ఆర్థిక అవసరాలను త్వరిత గతిన తీర్చే సంక్షేమ పథకాలను రూపొందించమని ఆదేశాలు జారీ చేసింది.[139] ఈ చట్టం కింద చేసిన నియమాలు ఆయా ప్రభుత్వాలు వైద్యసంరక్షణ, విద్య, ఇల్లు, ఆహార భద్రత, పెన్షన్, ఉపాధి, ఆర్థిక సేవల్లో చేర్చడం వంటి సంక్షేమ పథకాల రూపకల్పన మీద దృష్టి పెట్టాలని స్పష్టం చేసింది.[140]

### IV. ఆస్తి హక్కులు

**2.4.44** ఒక వ్యక్తి మరణానంతరం తన ఆస్తి చట్టంలో రెండు మార్గాల్లో పంపిణీ అవుతుంది:

**i.** వీలునామా ద్వారా వారసత్వం, ఇది ముఖ్యంగా భారతీయ వారసత్వ చట్టం,1925 ద్వారా నియంత్రించబడుతుంది, ముస్లింలకు తప్ప మిగతా అన్ని సముదాయాలకు వర్తిస్తుంది.

**ii.** విల్లు రాయబడని వారసత్వం (వీలునామా లేని పక్షంలో), దీన్ని భారతీయ వారసత్వ చట్టంతో పాటు కమ్యూనిటీ నిర్దిష్ట చట్టాలు, ఆచారాలు నియంత్రిస్తాయి.

**2.4.45** హిందూ వారసత్వ చట్టం, 1956 హిందువుల కు వీలునామా లేని పక్షంలో వర్తిస్తుంది. పార్సీలు,

137 Summary Report of 8 States Study on Implementation of National Social Assistance Programme, Tata Institute of Social Sciences and Pension Parishad (February 2015)

138 Section 15 of the HIV Act

139 Sections 8 and 14 of the Trans Act

140 Rule 10 read with Annexure II of the *Transgender Persons (Protection of Rights) Rules, 2020*

ముస్లింలకి సాంప్రదాయ చట్టం వర్తిస్తుంది. ముస్లిం పర్సనల్ చట్టం (షరియత్) అప్లికేషన్ యాక్ట్ , 1937 ముస్లిం సముదాయానికి అదే క్రోడీకరిస్తుంది. భారతీయ వారసత్వ చట్టం చట్టపరమైన వారసులకి చనిపోయిన వ్యక్తికి ఎంత దగ్గరి బంధం ఉందో అన్న విషయానికి ప్రాధాన్యత ఇస్తే, కమ్యూనిటీ నిర్దిష్ట చట్టాలలో ఆడ, మగ వారసులకు వివిధ పథకాలున్నాయి (పెళ్లి ద్వారా, పుట్టుక లేదా దత్తత ద్వారా).[141] అదనంగా, ప్రత్యేక వివాహ చట్టం, 1954 లో సెక్షన్స్ 21, 21A ప్రకారం (హిందువులు తప్ప) ఈ చట్టం కింద్ నమోదైన పెళ్లిలో ఆస్తి వారసత్వం కోసం భారతీయ వారసత్వ చట్టం ద్వారా నియంత్రించబడుతుంది.

**2.4.46** విద్యాధరి & ఇతరులు vs సుక్రానా బాయి & ఇతరులు[142] అనే ఒక అరుదైన కేసులో, ఒక వ్యక్తితో 20 ఏళ్ళు సహజీవనం చేసి, నలుగురు పిల్లల్ని కని పెంచిన మహిళకి ఆ వ్యక్తి మరణానంతరం వైవాహిక స్థితికి అవతల పెన్షన్, బీమా, ప్రోవిడెంట్ ఫండ్, ఇతర మరణానంతర ప్రయోజనాలు వచ్చేలా వారసత్వ సర్టిఫికేట్ ని సుప్రీం కోర్ట్ ఇచ్చింది. మరణించిన వ్యక్తి చట్టబద్ధంగా వివాహం చేసుకున్న భార్య పోటీగా దావా వేసినప్పటికీ కోర్టు ఆమె వంతుని రక్షిస్తూ, చట్టపరమైన వారసులందరికి సమాన వాటా ఇచ్చింది. చట్టం కింద 'డి ఫ్యాక్టో భార్య' చట్టపరమైన వారసురాలు కాదని, కేవలం చనిపోయిన వ్యక్తి ఆస్తులని చట్టం గుర్తించిన వారసుల కోసం (పిల్లలు, చట్టపరమైన భార్య) ఆస్తిని ఒక ట్రస్ట్ రూపం లో సంరక్షకురాలిగా మాత్రమే ఉంటుంది అని స్పష్టం చేసింది. ఐతే చనిపోయిన వ్యక్తి పైన చెప్పిన ప్రయోజనాలకు ఆమెని నామినీగా పెట్టినందుకు డి ఫ్యాక్టో భార్య భారతీయ వారసత్వ చట్టం సెక్షన్ 372 కింద వారసత్వ సర్టిఫికేట్ కోసం చట్టబద్ధంగా దరఖాస్తు చేసుకోగలిగింది. ఏ వ్యక్తి దావా చేస్తున్నారో వారు ఏ హక్కుతో పిటిషన్ వేసారో తెలపాలి. ఇటువంటి పరిణామాలు వివాహ స్వభావం గల క్వియర్ సంబంధాల గుర్తింపుని(సహజీవన సంబంధాలు), పెన్షన్, బీమా, ప్రోవిడెంట్ ఫండ్, వాటి నుండి వచ్చే ఇతర మరణానంతర ప్రయోజనాలు వంటి ఆర్థిక హక్కుల అందుబాటు గురించి ప్రశ్నలకి సమాధానమిస్తుంది, ఎందుకంటే చట్టపరమైన కుటుంబం మరియు వైవాహిక సంబంధాల పరిధిని డి ఫ్యాక్టో భాగస్వామిని చేర్చుకునేందుకు విస్తరిస్తుంది.

**2.4.47** వారసత్వ చట్టంలో మినహాయింపు ట్రాన్స్ జీవితాల పైనిజమైన మరియు తటస్థ సామజిక ఆర్థిక పరిణామాలు చూపిస్తుంది అని ఎల్.బీ.టి కలెక్టివ్ లు స్పందిస్తూ జెండర్ సమానత్వం, విభిన్న కుటుంబాల గుర్తింపు కోసం పిలుపుని ఇచ్చారు.[143]

**2.4.48** స్వీటీ vs జనరల్ పబ్లిక్ లో[144] 2016లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు వారసత్వాన్ని నియంత్రించే చట్టపరమైన సూత్రాలపై గురు-చేల పరంపరలో కిన్నర్ ఆచారం ప్రకారం ఆస్తి కి సంబంధించి నిర్ణయం ఇచ్చింది. చనిపోయిన ట్రాన్స్ వ్యక్తి తన గురువుగా అప్పీలుదారు పేరు రేషన్ కార్డ్, బ్యాంక్ ఖాతా తదితరాల్లో ఉన్నందున తనే చనిపోయిన వ్యక్తి ఆస్తికి చట్టపరమైన వారసులనీ కోర్టు చెప్పింది. కేవలం మరణించిన ట్రాన్స్ వ్యక్తి యొక్క (మతపరమైన) కమ్యూనిటీ-నిర్దిష్ట పేరు ఆధారంగా, అందులోనూ అప్పీలుదారు తన సంబంధం గురు-చేల పరంపరచే ఏర్పర్చబడింది అని సాక్ష్యాధారాలతో విజయవంతంగా నిరూపించినప్పుడు హిందూ వారసత్వ చట్టం, 1956 వర్తింపజేయడానికి ఎటువంటి

141 *Id* at 50, pgs.24-25

142 (2008) 2 SCC 238, paras. 11-15

143 *Id* at 46

144 AIR 2016 HP 148

అనాలోచన లేదని కోర్టు చెప్పింది (12-14 పేరాలు). 1989లో మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు గురు-చేలా సంప్రదాయం ప్రకారం ఆస్తి వారసత్వం చట్టప్రకారం చెల్లుబాటు అవుతుంది అనే నిర్ణయాన్ని సమర్ధించింది, మరియు ఇది ప్రజా విధానానికి వ్యతిరేకం కాదని ప్రకటించింది.[145] ఈ కేసులు హిజ్రా ఘరానాలు/ గృహాలు వంటి చట్టంలో వివాహేతర బంధుత్వాలకు ముఖ్యమైన గుర్తింపుని, అలాగే విభిన్న కుటుంబ వ్యవస్థల కింద ఆర్థిక హక్కులను పొందడానికి వెసులుబాటు ఇచ్చింది.

**2.4.49** వీలునామా లేని వారసత్వం కోసం భారతీయ వారసత్వ చట్టం లేదా కమ్యూనిటీ నిర్దిష్ట చట్టాల ద్వారా నియంత్రించబడే ట్రాన్స్ వ్యక్తులు పెళ్లి, పుట్టుక లేదా దత్తత ద్వారా సంక్రమించే ఆస్తి చట్టాలు తమని వెలివేసేవిగా ఉన్నాయని భావించవచ్చు, ఎందుకంటే ఈ వ్యవస్థల్లో ట్రాన్స్ వ్యక్తులు తమ కుటుంబాలను, గృహస్థునీ ఎలా నిర్వహించుకుంటారు అనే అవగాహన ఉండదు కాబట్టి, వీటి వరకు భారతీయ వారసత్వ చట్టం, కమ్యూనిటీ నిర్దిష్ట చట్టాలలో జెండర్ గుర్తింపు ఆధారంగా పరోక్ష వివక్ష ఉండవచ్చు (మధు, నవతెజ్, నితీష)

**2.4.50** ఈ మధ్య జరిగిన ఒక చట్ట పరిణామంలో, ఉత్తరప్రదేశ్ రెవెన్యూ కోడ్ 2006 కింద కుటుంబం నిర్వచనాన్ని ఆగష్టు 2020లో ఉత్తరప్రదేశ్ సవరించి 'మూడవ జెండర్' వ్యక్తులని (భాగస్వాములుగా, పిల్లలుగా) వ్యవసాయ భూమిలో[146] వారసులుగా చేర్చారు.

## V.నివాస హక్కు /సదుపాయం

**2.4.51** క్వియర్ వ్యక్తుల కు అద్దె ఇళ్లలో భద్రతను కలిగి ఉండరు, బలవంతంగా పంపించి వేయబడతారు. భారదేశమంతటా ఉన్న అద్దె చట్టాలు, ఢిల్లీ, కర్ణాటక, పంజాబ్ లో ఉన్న వాటి లాగ అద్దె వసతిలో అద్దె తీసుకున్న వాళ్ళతో పెళ్లి, పుట్టుక, దత్తత ద్వారా బంధుత్వం ఉన్న వాళ్ళు మాత్రమే అర్హులనే ఆలోచనలో పాతుకుపోయి ఉన్నాయి.[147]

**2.4.52** అద్దె చట్టాల కింద కుటుంబాన్ని హెటెరో నార్మెటివ్ రూపంలో చూడడం తో పాటు, మహారాష్ట్ర[148], వెస్ట్ బెంగాల్[149],తమిళ్ నాడు[150], & కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి [151]లో అద్దె ఒప్పందాల్లో నైతిక నిబంధనలు కూడా చేర్చమంటారు.

---

145 *Illyas v Badsha alias Kamla* AIR 1990 MP 334

146 *UP Revenue Code (Amendment) Act, 2020* on recommendations of Sixth Report of State Law Commission on Transgender Rights in Agricultural Land in UP (March 2019)

147 Living with Dignity: Sexual Orientation and Gender Identity-based తమిళనాడు Human Rights Violations in Housing, Work and Public Spaces in India, International Commission of Jurists (June 2019), pg. 59. See also: *Tripura Building (Lease and Rent Control) Act, 1975* and *Arunachal Pradesh Building (Lease, Rent and Eviction) Control Act, 2014*

148 Section 16(1)(c) of the *Maharashtra Rent Control Act, 1999*

149 Section 12(1)(e) of the *West Bengal Premises Rent Control (Temporary Provisions) Act, 1950*

150 Section 21(2)(d) of *Tamil Nadu Regulation of Rights and Responsibilities of Landlords and Tenants Act, 2017*

151 Section 10(2)(iv), *The Puducherry Buildings (Lease and Rent Control) Act, 1969*

**2.4.53** అదనంగా, ఛత్తీస్గఢ్, గోవా, కేంద్రపాలిత ప్రాంతం దమన్ & దియు లో “సామాజిక న్యూసెన్సు” గా, ఏదైనాతె వ్యభిచారం చేస్తున్నట్టు నిర్వచించబడిందో[152], అద్దెకి ఉన్న అలంటి వాళ్ళనీ, ఇంటి యజమానులు పంపించేయడానికి అనుమతి ఉంది. ట్రాన్స్ జెండర్ వ్యక్తులకి అందుబాటు ధరల్లో ఉన్న ఇల్లు దొరకడంలో తరచూ సవాళ్లు ఎదుర్కొంటారు. అద్దె చట్టాలు అద్దెకి వచ్చే వాళ్ళు నిజంగా సెక్స్ వర్క్ లో ఉన్నా లేక ఉన్నట్లు అనుకొని దాని ఆధారంగా ప్రధాన స్రవంతి ఆలోచనని అనుసరించి ఈ పాలనా వ్యక్తి ఇది అని నిర్ణయం చేయటం వల్ల ట్రాన్స్ జెండర్ వ్యక్తుల దుర్బలత్వం ఎక్కువై నివాస హక్కు ఉల్లంఘనకు గురవుతుంది.[153] సెక్స్ వర్క్ లో నిజంగా ఉన్నారా లేక ఉన్నట్లు అనుకొని ఇంటి యజమానులు ట్రాన్స్ జెండర్ వ్యక్తులకి అద్దె వసతిని చట్టబద్ధంగా తెరస్కరించకపోవొచ్చు. అలాంటి తిరస్కరణ “సెక్స్ తో పాటు నేరాలు చేస్తున్న ఆరోపణల ఆధారంగా జరుగుతుంది కాబట్టి కేవలం సెక్స్ ఆధారంగా వివక్ష జరగట్లేదు అనే వాదన నవతేజ్ విశ్లేషణ ఖాతరు చేస్తుంది. లింగం ఆధారంగా ట్రాన్స్ జెండర్ వ్యక్తులు అనేక ఇతర అస్తిత్వాల కారణంగా వివక్షకు గురవ్వడం వల్ల ఫలితం గా సెక్స్ వర్క్ లో ఉండడం చారిత్రక ప్రతికూల పరిస్థితుల వల్ల కలిగిన సామజిక ఆర్థిక పరిణామం అని నవతేజ్ విశ్లేషణ సారాంశం. మధు, నితీష, నల్సా ప్రకారం ఇలాంటివన్నీ ఆర్టికల్ 15 కింద జెండర్ గుర్తింపు ఆధారంగా పరోక్ష వివక్షలో భాగం, ఎందుకంటే సెక్స్ వర్క్ లో ఉండడం కారణంగా ట్రాన్స్ జెండర్ వ్యక్తులకి ఇల్లు తిరస్కరించడం వల్ల కలిగే ప్రభావం వారి సామాజిక, ఆర్థిక అణచివేతను ఇంకా ధృఢ పరుస్తుంది.

**2.4.54** ఇంటి యజమానత్వాన్ని నియంత్రిచే రాష్ట్రస్థాయి సహకార సంఘాల చట్టాలు కూడా భిన్నంగా ఏం లేవు. ఈ చట్టాలు తరచు బంధుత్వం లేని ఇద్దరు వ్యక్తులకి ఉమ్మడిగా ఫ్లాట్ కొనుక్కునే అనుమతి ఇచ్చి ఒకరిని సభ్యులుగా ఇంకొకరిని అసోసియేట్ సభ్యులుగా నియమిస్తారు. ఐతే చాలా చట్టాలు అసోసియేట్ సభ్యులకి ఫ్లాట్ యజమానత్వంలో వాటా ఇవ్వవు. సభ్యులు చనిపోతే ఆ ఫ్లాట్ యజమానత్వం చట్టపరమైన వారసుల పేరుకి బదిలీ అవుతుంది.[154]

**2.4.55** రియల్ ఎస్టేట్ (నియంత్రణ మరియు అభివృద్ధి) చట్టం 2016 (RERA ) రియల్ ఎస్టేట్ రంగాన్ని నియంత్రించడానికి, వినియోగదారుల హక్కుల రక్షణ కోసం తీసుకొచ్చారు. RERA లో ప్రమోటర్ (బిల్డర్ , డెవలపర్, సహకార హౌసింగ్ సొసైటీ) ప్రతి రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కి రియల్ ఎస్టేట్ నియంత్రణ అధికారి వద్ద రెజిస్టర్ చేసుకోవాలని నియమం ఉంది.[155]రిజిస్ట్రేషన్ షరతులను పాటించడంలో వైఫల్యం/ఉల్లంఘన జరిగితే రిజిస్ట్రేషన్ రద్దుకు అవకాశం ఉంది (సెక్షన్ 7). రాజస్థాన్, మధ్యప్రదేశ్ మరియు హర్యానాలలో రాష్ట్ర స్థాయి RERA నియమాల ప్రకారం ప్రమోటర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ప్రమోటర్ కేటాయింపు పొందిన వ్యక్తికి అపార్ట్మెంట్, ఫ్లాట్ లేదా బిల్డింగ్ కేటాయించేటప్పుడు కులం, మతం, భాష, ప్రాంతం,లింగం, వైవాహిక స్థితి[156] బట్టి వివక్ష చూపించను అని ప్రకటించాలి. తమిళనాడు, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, వెస్ట్ బెంగాల్ లాంటి ఇతర రాష్ట్రాలలో ఎలాంటి కారణాలు పేర్కొనకుండా వివక్ష వ్యతిరేక సాధారణ ప్రకటన అవసరం.

---

152 Section 2(13) read with Section 12(2), Schedule 2, Item 11(d) and Schedule 4, Item 10 of *Chhattisgarh Rent Control Act, 2011*; Section 22(2)(d) of the *Goa, Daman and Diu Buildings (Lease, Rent and Eviction) Control Act, 1968*

153 *Id* at 147, pgs. 51-52

154 *Id* at 41, Civil Laws Affecting Gay men and Lesbians, pgs. 66-72

155 Section 4 of RERA

156 *Rajasthan Real Estate (Regulation and Development) Rules, 2017*

**2.4.56** ప్రాథమిక హక్కుల ఉల్లంఘనలకు రాజ్యాంగపరమైన పరిష్కారాలు అనే వెసులుబాటుని, ముఖ్యంగా ఆర్టికల్ 15 (వివక్ష లేకుండా బహిరంగ ప్రదేశాల ని అనుబాటులో ఉంచడం), ఆర్టికల్ 17 (అంటరానితనం నిర్మూలన), ఆర్టికల్ 19 (వృత్తిని అభ్యసించే స్వేచ్ఛ), ఆర్టికల్ 21 (జీవిత హక్కు మరియు స్వేచ్ఛ హక్కు), ఆర్టికల్ 23 (బలవంతపు శ్రమ) సంబంధించి, రాజ్యం లేదా ప్రైవేట్ వ్యక్తులు సంస్థలకు వ్యతిరేకంగా దావా వేయవొచ్చు అనేదాంట్లో ఎటువంటి వివాదం లేదు. [157]

**2.4.57** నివాస స్థలాలు అందుబాటులో ఉండడం ఉండకపోవడం అనేది నిష్పక్షపాత ఆస్థి బదిలీ నియమాలని కూడా ప్రభావితం చేస్తుంది. పూర్తిగా స్వంతమైన స్థిరాస్తిని తమ భాగస్వామికి బదిలీ చేయాలనుకునే క్వియర్ వ్యక్తుల పై హెటెరో సెక్సువల్ పెళ్ళైన జంటల కంటే అధిక స్టాంప్ డ్యూటీ అనే ఆర్థిక భారం పడుతుంది.[158] ఒకవేళ క్వియర్ వ్యక్తులు పూర్తిగా స్వంతమైనా ఆస్తిని గిఫ్ట్ డీడ్ ద్వారా తమ భాగస్వామికి బదిలీ చేయాలనుకుంటే, అదే లావాదేవీకి హెటెరో సెక్సువల్ జంట 3% స్టాంప్ డ్యూటీ చెల్లిస్తే క్వియర్ వ్యక్తులు మార్కెట్ విలువపై 5% స్టాంప్ డ్యూటీ చెల్లించాలి. ఈ వ్యత్యాసం నామమాత్రం అనిపించినా, ఇది చట్టం మరియు సమాజంలో వైవాహిక స్థితి, లైంగికత, జెండర్ గుర్తింపు ఆధారంగా అసమంజసమైన, వివక్షతో కూడిన వ్యవహారం లో ఒక తప్పుడు రివాజుగా నిలుస్తుంది. ఈ అసమానత నివాస ఫ్లాట్ బదిలీ చేసే సందర్భంలో మరింత కఠినంగా ఉంటుంది. హెటెరో సెక్సువల్ పెళ్ళైన జంటలు నామమాత్రంగా రెండు వందల రూపాయల స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి ఉండగా క్వియర్ జంట తమ సంబంధానికి చట్టపరమైన గుర్తింపు లేకపోవడంతో మార్కెట్ విలువపై 5% స్టాంప్ డ్యూటీ చెల్లించాలి[159]. ఇది నిషేదించదగ్గ ఖర్చు, మరియు క్వియర్ వ్యక్తుల కుటుంబ నిర్వహణలో వ్యక్తిగత, సన్నిహిత అంశాలలో జోక్యం చేసుకుంటాయి.

**2.4.58** ఈ సందిగ్ధతకి రెండు పద్ధతులు ఉన్నాయి: మొదట, క్వియర్ సంబంధాలను గుర్తించని, దాని వల్ల క్వియర్ వ్యక్తులపై అసమాన ఆర్థిక భారం విధిస్తున్న, వివాహ చట్టాల రాజ్యాంగ చెల్లుబాటుని ఇలాంటి నియమాల ఆధారంగా సవాలు చేయచ్చు. రెండవది, వైవాహిక స్థితిని ప్రాథమిక సామాజిక, ఆర్థిక హక్కుల నుండి వేరు చేయాలంటే ఆ నియమాల రాజ్యాంగ చెల్లుబాటుని వైవాహిక స్థితితో సంబంధం లేకుండా ఒకే తీరులో రుణభారం వేసేలా సవాలు చేయచ్చు, తద్వారా పెళ్లిని ఎన్నుకోకుండా దీర్ఘ కాలంగా సహనివాసంలో ఉన్న భాగస్వాములకి (క్వియర్ లేదా హెటెరో సెక్సువల్) అలాంటి లావాదేవీలు చేసుకులే ప్రతిపత్తికి స్వేచ్ఛ వస్తుంది.

**2.4.59** పట్టణ పేదలలో, బస్తీలలో/అనధికారిక నివాసాలలో భూమి హక్కులను నియంత్రించే చట్టాలు కూడా ఒక వ్యక్తికి, పెళ్లి లేదా పుట్టుకతో సంబంధం కలిగి ఉన్న ఎవరికైనా కూడా హక్కు, లేదా దస్తావేజు మంజూరు చేస్తాయ. ఐతే ఒంటరి వ్యక్తి వుండే ఇంటిని, ఆ వ్యక్తి పేరు మీద హక్కు, దస్తావేజు నమోదు చేసి ఉంచాలి.[160]

---

157 *Id* at 68

158 Authors have on file a copy of the record and legal advice tendered in a case involving a gay couple with similar facts.

159 Article 34 of Schedule I, *Maharashtra Stamp Act, 1958*

160 Section 2(f) and (j) read with section 3(4) of the *Odisha Land Rights to Slum Dwellers Act, 2017*

**2.4.60** అర్బన్ హోమ్‌లెస్ కోసం షెల్టర్స్ స్కీమ్ (SUH) ఇల్లు లేక (అద్దె లేదా సొంత ఇల్లు లేని) బహిరంగ ప్రదేశాల్లో లేదా మనుషులు ఉండడానికి అనర్హమైన చోటులో ఉంటూ పడుకునే వ్యక్తుల కోసం ఆరోగ్య సంరక్షణ, ఆహార భద్రతకు నీరు, పారిశుధ్యం, పిల్లల సంరక్షణ, విద్య, జీవనోపాధి మరియు తక్కువ ధరకి ఇల్లు దొరికేలా అనుసంధానం వంటి సామాజిక భద్రతా చర్యలకి వెసులుబాటు లభిస్తుంది.[161] నిరాశ్రయ వ్యక్తుల ఆశ్రయాలు అనేక నిర్దిష్ట అవసరాలు తీర్చడానికి సేవలను అందిస్తాయి. ఈ షెల్టర్లు ఆధారపడి ఉన్న పిల్లలు, వృద్ధులు, వైకల్యాలు లేదా మానసిక అనారోగ్యాలతో ఉన్న వాళ్ళు, మరియు ఒంటరి మహిళల నిర్దిష్ట అవసరాలు తీర్చే సేవలు అందిస్తాయి. నివసించే వ్యక్తుల అవసరాలను తీర్చడం, పని చేసే పురుషులు/మహిళల హాస్టళ్లకి, సామాజిక నివాసాలకు అనుసంధానం చేయడం ద్వారా అందరికి నివాస హక్కుని సాధించడంలో మొదటి అడుగుగా వేయడం లో పాత్రా పోషిస్తుంది. ఐతే ప్రస్తుతం ఈ పథకం క్వియర్ వ్యక్తుల దుర్బలత్వాన్ని గుర్తించి వారి నిరాశ్రయత అనే సమస్యని తీర్చే పని చెయ్యదు.

**2.4.61** గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు అంగీకరించడానికి జారీ చేసిన మోడల్ టెనెన్సీ చట్టం, 2019 ('MTA'), వలసదారులు, సంఘటిత మరియు అసంఘటిత రంగ కార్మికులు, నిపుణులు, విద్యార్థులు మరియు పట్టణ పేదల కోసం అందరిని కలుపుకునే అద్దె ఇళ్ల వ్యవస్థని ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఐతే MTA, హాస్టళ్లు, సామూహిక నివాసం ఏర్పాట్లు, కమ్యూనిటీ భూమి ట్రస్ట్ ఏర్పాటు చేయనందున సామాజికంగా, ఆర్థికంగా అత్యంత వెనుకబడ్డ సముదాయాలకి సామాజిక నివాసం ఇవ్వడం పైన దృష్టి పెట్టలేదు. అదనంగా, కులం, మతం, పుట్టిన చోటు, లైంగికత, జెండర్ గుర్తింపు, వైవాహిక స్థితి ఆధారంగా జరిగే వివక్షకు వ్యతిరేకంగా ఎలాంటి రక్షణ నియమాలు లేకుండా, రాష్ట్రాలు అద్దె ఒప్పందాల్లో నైతిక నియమాలు చేర్చాలని సూచించింది. [162]

**2.4.62** కుటుంబం నుండి వేరు చేయబడిన ఏ ట్రాన్స్ వ్యక్తి కోసం ఐనా పునరావాస కేంద్రాల పై ట్రాన్స్ జెండర్ వ్యక్తుల (హక్కుల రక్షణ,) చట్టం, 2019 లోని నిబంధనలు వ్యక్తిగత స్వయంప్రతిపత్తి మరియు మానవ గౌరవంతో జీవించే హక్కులను, ఉల్లంఘిస్తున్నట్లు సవాలు చేయబడింది.[163] చౌక ధరలో ఇళ్ల కోసం హక్కుల ఆధారిత విధానంతో ఈ చట్టం మరియు నిబంధనల ద్వారా ట్రాన్స్ వ్యక్తులకి ఆర్థికంగా అందుబాటులో వుండే ఇళ్ళు, ప్రమాదం లో ఉన్న ట్రాన్స్ వ్యక్తులకి కమ్యూనిటీ సెంటర్లు కలిపిస్తూ వాటి ద్వారా ఆహార భద్రత, మానసిక ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం అందుబాటులోకి తెచ్చే ల తగిన సంక్షేమ పథకాలు తయారు చేసేట్టు సరైన ప్రభత్వాలని బాధ్యులని చేయవొచ్చు. [164]

**2.4.63** నిరాశ్రయం పై ప్రభుత్వ స్పందనలో సరిదిద్దలేని వైరుధ్యం ఉంది- నివాస హక్కు కల్పించే బదులు నిరాశ్రయాన్ని నేరంగా పరిగణించే యాచక వ్యతిరేక చట్టాలు ప్రస్తుతం అమలు చేస్తున్నారు. అలాంటి చట్టాలు చట్టం లేదా కార్యనిర్వాహక ఆదేశాల ద్వారా ప్రస్తుతం 25 రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలులో ఉన్నాయి, వాటి అమలు ఎందరో ట్రాన్స్ వ్యక్తులతో సహా పేదలని ఉచ్చులో

---

161 Scheme of Shelters for Urban Homeless, Revised Operational Guidelines (2018), Deendayal Antyodaya Yojana – National Urban Livelihoods Mission, Ministry of Housing and Urban Affairs, Government of India

162 Housing and Land Rights Network Comments on Draft Model Tenancy Act (August 2019)

163 *Id* at 17

164 *Id* at 140

పడేస్తారు, వారి జీవితం వీధికి జైలుకి మధ్య ఊగిసలాడుతూ ఉంటుంది.

**2.4.64** పేదరికం లేదా నిరాశ్రయ స్థితిని శిక్షిస్తున్నాయనే అధారంగా ఢిల్లీ హై కోర్టు[165] and జమ్మూ కశ్మీర్ హై కోర్ట్ [166] స్థానిక యాచక వ్యతిరేక చట్టాలు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 19(1)(a), (d) ని ఉల్లంఘిస్తున్నయని, అవి పేదరికాన్ని, నిరాశ్రయతను శిక్షిస్తున్నాయి అనే కారణంగా కొట్టి వేసాయి. ఈ రెండు కేసులలో, కోర్టులు భిక్షాటనను నేరరహితం చేయడానికి చట్టం, ఆర్థిక వ్యవస్థ మరియు నేరాల మధ్య సంబంధాన్ని చూస్తూ సూక్ష్మంగా పరిశీలించాయి. భిక్షాటనకి పేదరికం, భూమి లేకపోవడం, కుల వివక్షతో విడదీయరాని సంబంధం ఉంది అని, ఈ సమస్యలన్నీ సంపద పునఃపంపిణీ, సామాజిక భద్రత, ప్రజా సేవల ద్వారా తీర్చడం ప్రభుత్వ బాధ్యత అని న్యాయస్థానాలు పేర్కొన్నాయి. అలాంటి అసమానతలు పరిష్కరించడంలో రాష్ట్రం విఫలమైందని కోర్టులు తేల్చాయి. అందుకని భిక్షాటన సమస్యను పరిష్కరించడానికి కావాల్సింది ఆర్థిక/పేదరికం మీద దృష్టిపెట్టే నమూనా, శిక్షాస్మృతి నమూనా కాదు.

**2.4.65** సెక్స్ వర్కర్లకు కూడా అద్దె ఇళ్లలో భద్రత లేదు, చట్టంలో ఉన్న వెసులుబాటులను వాడుకొని వాళ్ళని బలవంతంగా ఇళ్ల నుండి పంపించవేయొచ్చు. సెక్స్ వర్క్ అనేది క్రిమినల్ నేరం కాదు, అయితే, ఇమ్మోరల్ ట్రాఫిక్ (ప్రివెన్షన్) చట్టం, 1956 ('ITPA') కింద సెక్స్ వర్కర్లను కూడా మానవ అక్రమ రవాణా బాధితులతో కలిపేస్తారు. ఇంట్లో నుంచి వ్యభిచార గృహం నడపడం ITPA కింద నేరం, నియమాలను ఉల్లంఘిస్తే ఎటువంటి అపీల్ లేకుండా ఇంట్లో నుంచి పంపించేస్తారు.[167] దీని వల్ల సెక్స్ వర్కర్లు సురక్షితంగా పని చేయడనికి చట్టం నివారిస్తుంది, వాళ్ళని వీధికి జైలుకి మధ్య ఊగిసలాడుతూ వుండే జీవిత ఉచ్చులో పడేస్తుంది. భిక్షాటన మరియు నిరాశ్రయాన్ని నేర రహితం చేయడం, చట్టపరమైన వ్యూహంలో శిక్షాస్మృతి నుండి ఆర్థిక నమూనాకు దృష్టిని మార్చడం లో పాఠాలను అందించవచ్చు. అంతేకాకుండా, అభివృద్ధి చెందుతున్న పరోక్ష వివక్ష (మధు, నితీషా) మరియు అనేక జీవిత అస్తిత్వాలను విస్మరించి చేసే వివక్ష (నవతేజ్) చట్టపరమైన సిద్ధాంతాలకు ఆర్థిక విశ్లేషణ ఒక ముఖ్యమైన భాగం, ఇది సెక్స్ వర్కర్ల హక్కులని అనధికార శ్రామిక హక్కుల రూపకల్పనలో భాగంగా రక్షించడానికి సెక్స్ వర్క్ ని నేరంగా పరిగణించాడని, జెండర్, కులం వర్గం, యొక్క ద్రుష్టి కోణాల నుండి పునఃసమీక్షించాలి అవసరాన్ని బలపరుస్తుంది.

## VI. సంరక్షకత్వం (గార్డియన్షిప్), దత్తత & సాంకేతికత సహాయక పునరుత్పత్తి

**2.4.66** సంరక్షకత్వం (గార్డియన్షిప్) అనేది చట్టరీత్యా ఒక మైనర్ ఆస్తి, వ్యక్తిత్వానికి సంబంధించి ఒక వయోజన వ్యక్తికి ఉన్న సమిష్టి హక్కులు, బాధ్యతలు. మైనర్ యొక్క కస్టడీకి దీనితో దగ్గరి సంబంధం ఉంది, ఎందుకంటే సాధారణ పరిస్థితుల్లో పిల్లల కస్టడీ తన సహజ గార్డియన్లకి (తల్లి, తండ్రి) ఉంటుంది. ఈ సంబంధాలు గార్డియన్స్ & వార్డ్స్ చట్టం, 1890 చే నియంత్రించబడతాయి, అన్ని మతాలకి వర్తిస్తుంది. హిందూ మైనారిటీ & గార్డియన్షిప్ చట్టం, 1956 మాత్రం హిందువులకే ప్రత్యేకంగా వర్తిస్తుంది.

165 *Harsh Mander & Anr. v Union of India & Ors*. AIR 2018 Del 188

166 *Suhail Rashid Bhat v State of Jammu and Kashmir* 2019 SCC Online J&K 869

167 Section 3 read with sections 7 and 18 of ITPA

**2.4.67** రెండు చట్టాలు వాస్తవానికి మైనర్ కి తండ్రి సహజ సంరక్షకునిగా ప్రాధాన్యతనిచ్చాయి, ,తల్లిని మినహాయించాయి . గీత హరిహరన్ v యూనియన్ ఆఫ్ ఇండియా[168] లో సుప్రీం కోర్ట్ హిందూ చట్టాన్ని అన్వయించి తండ్రి లేని పక్షంలో తల్లి బిడ్డకి సహజ సంరక్షకురాలిగా ఉంటుందని చెప్పింది. 2010 లో ఈ లౌకిక చట్టాన్ని సవరించి తల్లి తండ్రి ఇద్దరికీ మైనర్ గార్డియన్షిప్ సమానంగా కల్పించింది.[169]

**2.4.68** హిందూ అడాప్షన్ మరియు మెయింటెనెన్స్ చట్టం ('HAMA') 1956 చట్టంలో దత్తతని గుర్తించి దత్తత తీసుకున్న పిల్లల మెయింటెనెన్స్ హక్కులు బాధ్యతల్ని నియంత్రించే ఏకైక కమ్యూనిటీ నిర్దిష్ట చట్టం. దత్తత చెల్లుబాటు అవ్వడానికి పరిస్థితులని వివరిస్తూ దత్తత తీసుకోబోయే వ్యక్తికి దత్తత తీసుకునే సామర్థ్యం, హక్కు కలిగి ఉండాలని చట్టం చెబుతుంది. [170]

**2.4.69** వైవాహిక స్థితితో సంబంధం లేకుండా హిందూ పురుషులైనా మహిళలైనా ఆరోగ్యవంతమైన మనస్సు, వయోజన వయసులో ఉంటే, మానసికంగా ఆరోగ్యాంగా ఉంటే చట్టం ప్రకారం దత్తత తీసుకోవడానికి వాళ్లకి సామర్థ్యం ఉన్నట్టు.[171]

**2.4.70** దత్తత మరియు జువెనైల్ జస్టిస్(రక్షణ సంరక్షణ) చట్టం, 2015[172] పై సుప్రీంకోర్టు ఆదేశాల ఫలితంగా ఏర్పాటు అయిన కేంద్ర దత్తత వనరుల ఏజెన్సీ (CARA) శబ్నం హష్మీ v యూనియన్ ఆఫ్ ఇండియా[173] తీర్పులో స్పష్టం చేసినట్టు క్రిస్టియన్ ముస్లిం పార్శీ లకు కూడా దత్తత అవకాశం కల్పిస్తుంది.

**2.4.71** అర్హత ప్రమాణాల పరంగా, దత్తత తీసుకోబోయే తల్లిదండ్రులు శారీరకంగా దృఢంగా, ఆర్థికంగా బలంగా, మానసికంగా అప్రమత్తంగా ఉండాలి మరియు పిల్లలకి మంచి పెంపకాన్ని అందించడం కోసం చాలా ఆసక్తి కలిగి ఉండాలని జె జె చట్టం నియమాలు ఉన్నాయి. CARA నిబంధనల ప్రకారం కొన్ని అదనపు అవసరాలు[174] నెరవేర్చగలిగితే సింగిల్ లేదా విడాకులు తీసుకున్న వ్యక్తులు దత్తత తీసుకోవచ్చు. [175]

**2.4.72** పిల్లల్ని దత్తత ఇవ్వడానికి వాళ్ల 'ఉత్తమ ఫాయిదా' ప్రాథమిక సూత్రంగా ఉండాలని CARA రెగ్యులేషన్స్ తెలుపుతున్నాయి.[176] 'వైవాహిక స్థితి'తో సంబంధం లేకుండా ఎవరైనా భావి దత్తతు తలిదండ్రులు, బిడ్డను దత్తత తీసుకోవచ్చు. అయితే రెండు సంవత్సరాల స్థిరమైన వైవాహిక బంధం ఉన్న జంటలకే బిడ్డని దత్తత ఇవ్వాలి.[177] ఈ నియమాలు నిస్సందేహంగా సింగిల్ క్వీయర్ వ్యక్తులకి

---

168 (1999) 2 SCC 228

169 *Personal Laws (Amendment) Act, 2010*

170 Section 6 of *Hindu Adoption and Maintenance Act, 1956*

171 Sections 7-8 of *Hindu Adoption and Maintenance Act, 1956*

172 *Lakshmi Kant Pandey v Union of India* (1984) 2 SCC 244

173 (2014) 4 SCC 1

174 *Adoption Regulations, 2017*

175 Section 57, *Juvenile Justice (Care and Protection) Act, 2015*

176 *Ibid*, Regulation 3(a)

177 *Id* at 175, Regulation 5

దత్తత తీసుకునే అనుమతి ఇచ్చినప్పటికీ, క్వీయర్ జంటలు అయినా హెటరోసెక్సువల్ జంటలు అయినా వివాహ స్వభావం ఉన్న సంబంధాలో (సహజీవనం) ఉంటే దత్తత తీసుకోవడానికి అనర్హం అని ఈ నియమాలు స్పష్టంగా చెప్తున్నాయి.

**2.4.73** సాంకేతికత సహాయక పునరుత్పత్తి ని, ఆ సేవలు అందించేవారిని నియంత్రించడానికి, అసిస్టెడ్ రేప్రొడ్యూక్టీవ్ టెక్నాలజీ (నియంత్రణ) బిల్ 2020 (ART బిల్) ని పరిశీలిస్తుంది. ART బిల్ "కమిషనింగ్ కపుల్" ని పెళ్లి చేసుకొని సంతానం కలగక ART సేవలు కోరుతున్న జంట గా నిర్వచిస్తుంది[178]. "సంతానం లేకపోవడం" అంటే రక్షణ లేకుండా లైంగిక చర్యలో సంవత్సరం పాటు పాల్గొన్నా కూడా గర్భం దాల్చలేని, లేదా ఏదైనా నిరూపించబడిన మెడికల్ పరిస్థితి ఉండి గర్భధారణ రాకుండా ఉన్న పరిస్థితిగా అర్థం చేసోకవచ్చు.[179] ప్రతిపాదిత చట్టం కింద ART సేవలు పొందడానికి ఒంటరి మహిళలకు అనుమతి లభించింది.[180]

**2.4.74** అదనంగా, సరోగసీ పద్ధతిని నియంత్రించడానికి సరోగసీ (నియంత్రణ) బిల్లు, 2020 కూడా పార్లమెంటుచే పరిగణించబడుతుంది. ఈ బిల్లు "ఇంటెండింగ్ (ఉద్దేశం వున్నా) కపుల్" అంటే సంతానం కలగకుండా ఉందని ధృవీకరించబడి, సరోగసీ ద్వారా తల్లిదండ్రులు కావాలనుకుని, వివాహానికి చట్టపరమైన వయసు ఉండి చట్టబద్ధంగా వివాహం చేసుకున్న భారతీయ స్త్రీ పురుషులు గా నిర్వచిస్తుంది.[181] సంతానం కలగకపోవడం అనే దాన్ని నిర్వచించడం లో ఈ బిల్ ART బిల్ నిర్వచనాన్ని అనుసరిస్తుంది. ఈ బిల్ డబ్బుల కోసం చేసే సరోగసీని[182] నిషేధించి కేవలం నిస్వార్థ (డబ్బులు తీసుకోకుండా చేసే) సరోగసీని[183] అనుమతించడానికి ప్రయత్నిస్తుంది. లోక్ సభలో ఆమోదించిన తర్వాత, లోక్ సభలోని ఎంపిక కమిటీ ఇంటెండింగ్ (ఉద్దేశం వున్న) కపుల్ పరిధిని విస్తరించి మునుపు పెళ్ళై తదనంతరం విడాకులు లేక విధవ అయిన ఒంటరి మహిళలని కూడా చేర్చాలని సిఫారసు చేసింది. [184] ఈ నివేదిక ఒంటరి పురుషులు, క్వియర్ వ్యక్తుల విషయంలో పూర్తిగా మౌనం వహించింది.

**2.4.75** సరోగసీ బిల్ ని స్త్రీవాద మరియు ప్రజాసంఘాలు ఈ కారణాల వల్ల విమర్శించాయి - ఇంటెండింగ్ (ఉద్దేశం వున్న) కపుల్ తో ఉన్న "దగ్గరి సంబంధాలు" బట్టి సరోగేట్ గా ఉండే మహిళల పరిధిని పరిమితం చేస్తున్నందుకు, ఇప్పటికే ఉన్న పితృస్వామ్య, దోపిడీదారు కుటుంబాలలో[185] ఉన్న మహిళల దుర్బలత్వాన్ని దృఢ పరచి హాని కలిగించేలా చేస్తునందుకు, సరోగసీ ద్వారా తల్లిదండ్రులు అవ్వాలనుకునే క్వియర్ జంటలని మినహాయించడం.[186] ART మరియు సరోగసీ బిల్స్ రెండిటి కింద

178 Section 2(1)(g) of ART Bill

179 Section 2(1)(m) of ART Bill

180 Section 21 of ART Bill

181 Section 2(g) read with (r) of Surrogacy Bill

182 Section 3(ii) read with Sections 35, 37 of Surrogacy Bill

183 Section 4(ii)(b) of Surrogacy Bill

184 Rajya Sabha Report of the Select Committee on the Surrogacy (Regulation) Bill, 2019

185 The Surrogacy (Regulation) Bill, 2016: Analysis and Suggested Changes: SAMA Resource Group for Women and Health

186 How Can Families Be Imagined Beyond Kinship and Marriage? Arijeet Ghosh, Disha Sanyal, Economic & Political Weekly, Vol. 54, Issue No. 45 (November 2019)

వైద్యపరిభాషలో పిల్లలు కలగకపోవడం అనే నిర్వచనం,

సెక్స్ మరియు పిల్లల్ని కనడం అంటే పెళ్ళైన హెటెరో సెక్సువల్ వ్యక్తులు యోని-పురుషాంగ సంభోగంలో పాల్గొనడం (అనుజ్ గార్గ్) అనే హెటెరో నార్మెటివ్ మూస ధోరణిలో కొనసాగుతుంది. దీని పరివాసానంగా, ఇలాంటి నిర్దిష్ట సెక్స్ ఆక్టివిటీ లో ఎన్నిక ద్వారా లేదా అస్తిత్వం ద్వారా పాల్గొనకుండా సామాజికంగా పిల్లలు పుట్టే స్థితి లో లేని[187], అవివాహితులు, రిలేషన్షిప్స్ లో ఉన్న క్వీయర్ వ్యక్తులను ఇది వివక్షకు (మధు, నవతేజ్, నీతిశ) గురిచేస్తుంది.

**2.4.76** ఈ విషయంలో కీలకంగా యోగ్యకర్త సూత్రాలని[188] భారతీయ చట్టంలో అన్వయించడానికి పూర్తిగా దేశీయం చేయబడ్డాయి. ఈ నిర్ణయాన్ని నవతేజ్ పునరుద్ఘాటించింది.[189] యోగ్యకర్త సూత్రాలలో ఆర్టికల్ 24 ప్రకారం ఈ కింద పేర్కొన్న విషయాల్లో హామీ ఇచ్చే లాగా రాష్ట్రాలు అన్ని శాసన, పరిపాలక, లేదా ఇతర చర్యలు అవలంబించి కోరింది:

**i.** లైంగికత లేదా జెండర్ గుర్తింపు ఆధారంగా వివక్ష లేకుండా దత్తత లేదా సాంకేతికత సహాయక పునరుత్పత్తి ద్వారా కుటుంబాన్ని ఏర్పరచుకునే హక్కు;

**ii.** అటువంటి చట్టాలు, విధానాలు సంతతి లేదా పెళ్లి ద్వారా నిర్వచించబడని వాటితో సహా భిన్నత్వాన్నిమున్నా కుటుంబ నమూనాల గుర్తించాలి, అంతేగాక ఏ కుటుంబం అయినా అందులోని సభ్యులు అయినా కుటుంబ సంబంధిత సామాజిక సంక్షేమం మరియు ఇతర ప్రజా ప్రయోజనాలకి సంబంధించి లైంగికత లేదా జెండర్ గుర్తింపు ఆధారంగా వివక్షకు గురి కాకూడదు.

**iii.** పిల్లలకి సంబంధించిన విషయాలలో, న్యాయస్థానాలు, పరిపాలనా అధికారులు లేదా శాసన సంస్థలు' పిల్లకు ఏది ఉత్తమ ఫాయిదా అనే ప్రామాణికం ప్రాథమిక పరిగణనగా, అమలు పరచాలి, పిల్లల లేదా వేరే కుటుంబ సభ్యుల లైంగికత లేదా జెండర్ గుర్తింపు అలాంటి ఉత్తమ ఫాయిదా కి అసంగతమైనవిగా పరిగణించబడకూడదు.

**iv.** స్వలింగ వివాహాల లేదా నమోదు కాబడ్డ భాగస్వామ్యాల గుర్తింపు, విభిన్న లింగ వివాహాలలో లేదా అవివాహిత లేదా నమోదు కాబడ్డ భాగస్వాములకు ఉండే ఏదైనా హక్కు, ప్రత్యేక వెసులుబాట్లు, బాధ్యత, లేదా ప్రయోజనాలు సమానంగా స్వలింగ వివాహంలో ఉన్న లేదా నమోదు కాబడ్డ భాగస్వాములకు అందాలి.

**2.4.77** లైంగికత, జెండర్ గుర్తింపు, లైంగిక లక్షణాలు చట్టంతో ఎలా సంబంధం కలిగి వున్నాయి అనే అవగాహన కలిగాక ఆ అభివృద్ధి ఆధారంగా 2017 లో, యోగ్యకర్త సూత్రాలని సవరించారు.[190] సవరణల

---

187 Expanding the Clinical Definition of Infertility to include Socially Infertile Individuals and Couples, Weei Lo and Lisa Campo-Engelstein, Reproductive Ethics II (2018)

188 The Yogyakarta Principles: Principles on the Application of International Human Rights Law in Relation to Sexual Orientation and Gender Identity (March 2007)

189 *Id* at 4, paras. 338-342

190 Yogyakarta Principles Plus 10: Additional Principles and State Obligations on the Application of International Human Rights Law in Relation to Sexual Orientation, Gender Identity, Gender Expression and Sex Characteristics to

ద్వారా, ఏ రాష్ట్రాల్లో చట్టపరంగా అనుమతి ఉందో ఆ రాష్ట్రాల్లో లైంగికత, జెండర్ గుర్తింపు, జెండర్ వ్యక్తీకరణ లేదా లైంగిక లక్షణాల ఆధారంగా వివక్ష లేకుండా ఆర్టికల్ 24 కింద కుటుంబాన్ని ఏర్పరచుకునే హక్కుతో రాష్ట్రం సరోగసీ సదుపాయం అందేలా చూడాలి. అందుకే అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం కింద భారతదేశ తప్పనిసరి బాధ్యతల ప్రకారం క్వియర్ వ్యక్తులు మరియు సంబంధాలకి వైవాహిక స్థితితో సంబంధం లేకుండా దత్తత, ART (సరోగసీ కూడా) ద్వారా తల్లి/తండ్రి అయ్యే సమాన హక్కు ఉంది.

**2.4.78** పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదిక 2016 లో ఉన్న సరోగసీ బిల్[191] లో వాణిజ్య సరోగసీ నిషేధాన్ని తప్పు బట్టి సరోగసీ లో పాల్గొనే మహిళల సామాజిక, ఆర్థిక వెనకబాటు నేపథ్యం వల్ల పరిమితంగా అందుబాటులో ఉండే ఆర్థిక అవకాశాలని గుర్తించి తగిన పరిహారం ఇవ్వాలని సిఫారసు చేసింది. మహిళలని ఎటువంటి పరిహారం గానీ ప్రయోజనాలు గానీ లేకుండా నిస్వార్థ సరోగసీ కి ప్రేరేపించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 లో బలవంతపు శ్రమ నుంచి రక్షణని ఉల్లంఘిస్తుందనే స్త్రీవాద సంఘాల స్పందనలని కూడా కమిటీ పరిగణలోకి తీసుకుంది.

**2.4.79** పైకి చూడడానికి పేద మహిళల పీడన నివారించడానికి వాణిజ్య సరోగసీని పూర్తిగా నిషేధించడం అనేది సమస్యని పూర్తిగా అర్థం చేసోకోకపోవడమే. సరోగేట్ ల అనుభవాల నుంచి ఒక నియంత్రణ నమూనా కింద ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక భద్రత కోసం చట్టంలో సరిపడా రక్షణ వ్యవస్థల అవసరం ఉందని తెలుస్తోంది; నేరంగా పరిగణించడం, దానికి తగ్గ శిక్షలు వేయడం వల్ల ఇదివరకే సామాజికంగా ఆర్థికంగా అట్టడుగున ఉన్న, సరోగసీ లో ఉన్న మహిళల దుర్బలత్వాలు మరింత తీవ్రతరం అయ్యి వాళ్ళని మనుగడ కోసం సెక్స్ వర్క్ వైపు మళ్ళిస్తుంది. [192]

**2.4.80** పునరుత్పత్తి శ్రమకి తగిన పరిహారం మరియు శారీరక సమగ్రత హక్కుని దోపిడీ పని పరిస్థితుల సమస్యని పరిష్కరించడంతో సంతులనం చేయడం గురించి సరోగసీ తో సమాంతరంగా సెక్స్ వర్క్ లో ఉన్న మహిళల పాత్రపై చట్ట విధానాల ఆందోళనలు వున్నాయి. హానిని తగ్గించడం, మరియు అటువంటి పనిలో అసమానంగా పాల్గొంటున్న అణగారిన మహిళలకు[193] ఇప్పటికే క్షీణించిన జీవనోపాధి వనరులు రక్షించడం కోసం దళిత స్త్రీవాద రాజకీయాలకు కులం, వర్గం మరియు జెండర్ యొక్క దుర్బలత్వాలతో ఇతర సామజిక రాజకీయ అంశాలను తో ఉన్న సంబంధాన్ని చూస్తూ పని చేయడం అవసరం.

**2.4.81** సాంకేతికత సహాయక పునరుత్పత్తి తో క్వియర్ మరియు దళిత స్త్రీవాదు ల పని "పునరుత్పత్తి కుల వ్యవస్థ" ని బలపరుస్తాయని హెచ్చరిస్తున్నారు, ఇది పేద దళిత స్త్రీలు మరియు కుటుంబాల పిల్లలను

---

Complement the Yogyakarta Principles, Adopted on 10th November 2017, Geneva

191 Report No. 102, Department-Related Parliamentary Standing Committee on Health and Family Welfare, The Surrogacy (Regulation) Bill, 2016 (August 2017)

192 Report of a Study to Understand the Legal Rights and Challenges of Surrogates from Mumbai and New Delhi, submitted to NHRC by Dr. P.M. Arathi, Asst. Professor, Council for Social Development, New Delhi (2018), pgs. 27-29, 51-52, 99-105

193 Dalit Feminist Voices on Reproductive Rights and Reproductive Justice, Johanna Gondoiun, Suruchi Thapar-Bjorkert, Mohan Rao, Economic & Political Weekly, Vol. 55, Issue No. 40, (October 2020)

కనడాన్ని శిక్షించే విధానాలతో విభేదిస్తుంది, ఇది సంపన్న ఉన్నత-కుల స్త్రీలు మరియు కుటుంబాల ద్వారా సంతానోత్పత్తిని ప్రోత్సహించే హైటెక్ ఫెర్టిలిటీ పరిశ్రమ.[194] కఠినమైన నియమాలు[195] రాకముందు ఇటీవల గణాంకాల ప్రకారం భారతదేశంలో 30% సరోగసీ సేవలు సింగల్ పేరెంట్స్ లేదా క్వియర్ వ్యక్తుల ద్వారా ఉపయోగించబడ్డాయి, ఇలాంటి అసమానతలను సవాలు చేయడానికి ప్రయత్నాల్లో సమానమైన ఒప్పంద సంబంధం కోసం " సరోగసీ ద్వారా పిల్లలు కావాలి అని కోరుకునే దంపతుల" పునరుత్పత్తి హక్కుల ఫ్రేమ్ వర్క్ నుంచి సరోగసీ లో ఉన్న మహిళల పునరుత్పత్తి న్యాయం/హక్కుల ఫ్రేమ్ వర్క్ కి దృష్టిని మరల్చి చట్టంలో వారి సామాజిక, ఆర్థిక హక్కలకి రక్షణ కల్పించాలి.

**2.4.82** వాణిజ్య సరోగసీ ని నేరపూరితం చేయడం వల్ల, ప్రత్యామ్నాయ ఆర్థిక అవకాశాలు (మధు, నవతేజ్, నితీష) లేక సరోగసీ లో పాల్గొనే అణగారిన వర్గాల మహిళల సామాజిక, ఆర్థిక జీవితాల మీద ప్రభావం గురించి దృష్టి పెట్టే ఒక విశ్లేషణ నిషేధిత విధానాల రాజ్యాంగ చెల్లుబాటు పై విలువైన పరిజ్ఞానం ఇవ్వగలదు. వాణిజ్య సరోగసీ నిషేధం "రక్షిత వివక్ష" గా (అనూజ్ గార్గ్) ఇస్తుండగా లాభాపేక్ష లేని సరోగసీ అనే ప్రభుత్వ ప్రతిపాదన మహిళలు సంరక్షణ బాధ్యత, ఇంటి పనులు, తప్పనిసరి పునరుత్పత్తి ఇష్టపడి చేస్తారనే మూస ఆలోచనలలో నుంచి వచ్చింది. పేద మహిళల పీడనకి పరిష్కారం అనే లక్ష్యానికి నిషేధాల విధానం అసమానమైన ప్రతిస్పందన ఏర్పరుస్తుంది. వ్యక్తిగత, ఆర్థిక ఎంపికలలో మహిళలకి ఎక్కువ బేరమాడే శక్తినిచ్చే ఒక నియంత్రణ నమూనా ద్వారా ఈ సమస్యలని పరిష్కరించవచ్చు (పుట్టస్వామి).

**VII**. కార్మిక చట్టాలలో భాగస్వామికి ప్రయోజనాలు

**2.4.83** ఉద్యోగుల పరిహార చట్టం, 1923 ప్రకారం పని ప్రదేశంలో మరణం లేదా ఉపాధి సమయంలో గాయపడినా, ప్రమాదం జరిగినా (వృత్తి సంబంధిత వ్యాధులతో సహా) కార్మికులు మరియు వారిపై ఆధారపడిన వారికి పరిహారం అందుతుంది.
వివాహం, పుట్టుక లేదా దత్తత ద్వారా సంబంధించిన వ్యక్తులు మాత్రమే "ఆధారపడిన వారు" అని సెక్షన్ 2(5) నిర్వచిస్తుంది.

**2.4.84** ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్స్ మరియు ఇతర నిబంధనల చట్టం, 1952 మూడు ఉద్యోగుల సంక్షేమ పథకాలను నిర్వహిస్తుంది:

**i.** ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్స్ స్కీమ్ 1952 (EPF)
**ii.** ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ 1995 (EPS)

**iii.** ఉద్యోగుల డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీమ్ 1976 (EDLI)

---

194 New Intimacies, Old Desires, Law, Culture and Queer Politics in Neoliberal Times, Edited by Oishik Sircar and Dipika Jain, Zubaan (2017); Chapter 13, Polymorphous Reproductivity and the Critique of Futurity, Towards a Queer Legal Analytic for Fertility Law, Stu Marvel, pgs. 386-402
195 *Id* at 193, pg. 2

**2.4.85** ఉద్యోగి మరణించిన సందర్భంలో కుటుంబానికి ప్రయోజనాలు అందడానికి జీవిత భాగస్వామి ని మరియు పిల్లలని 'కుటుంబం' అని EPS నిర్వచిస్తుంది. ఉద్యోగికి 'కుటుంబం' లేకుంటే, వారి మరణానంతరం పెన్షన్ ప్రయోజనాలను పొందేందుకు వారు ఒక వ్యక్తిని నామినేట్ చేయడానికి అనుమతించబడతారు. అయితే, తదనంతరం ఉద్యోగి కుటుంబాన్ని ఏర్పర్చుకున్నట్లైతే ఈ నామినేషన్ చెల్లదు.[196] అదనంగా, ఉద్యోగి కుటుంబ పెన్షన్ పథకం, 1971 ఇదే రీతిలో అమలులో ఉంద

**2.4.86** ఎంప్లాయ్ ప్రోవిడెంట్ ఫండ్ కింద, పదవీ విరమణ, రాజీనామా లేదా ఉద్యోగం రద్దు తర్వాత ఉద్యోగులు ప్రావిడెంట్ ఫండ్‌ను క్లెయిమ్ చేయడానికి అర్హులు. వివాహం, పుట్టుక లేదా దత్తత ద్వారా సంబంధం ఉన్న వారు మాత్రమే "కుటుంబం" అని నియమాల ప్రకారం తమ మరణానంతరం ప్రోవిడెంట్ ఫండ్ పొందడానికి వారు ఒక వ్యక్తిని కూడా నామినేట్ చేయవచ్చు. EPF నిబంధనలు కుటుంబం లేని ఉద్యోగులకి "ఏ ఇతర వ్యక్తిని" అయినా నామినేట్ చేయడానికి అనుమతిస్తాయి. ఐతే, ఉద్యోగి కుటుంబాన్ని ఏర్పర్చుకుంటే నామినేషన్ చెల్లదు.[197] ఉద్యోగులు, వారి కుటుంబాలకి గృహ నిర్మాణానికి, ఉన్నత చదువులకి, పెళ్లి, అనారోగ్యం ప్రయోజనాలు తదితరాలు[198] వంటి వాటికి ఆర్థిక సహకారం లాంటి ప్రయోజనాలు పొందుతారు. ఈ పథకం కింద ప్రయోజనాలు మంజూరు చేయడానికి EDLI దానంతట అదే EPF కింద నామినేషన్ ని "కుటుంబం" గా పరిగణిస్తుంది.[199]

**2.4.87** ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ యాక్ట్, 1948 ప్రకారం పదవీ విరమణ, ఉపాధి సమయంలో అనారోగ్యం లేదా మరణం, గ్రాట్యుటీ మరియు వైద్య ప్రయోజనాలు, మరియు బీమా పాలసీలు అన్నిటి నుండి వచ్చే ప్రయోజనాల పై ఉన్న పౌర చట్టం రూపం మొత్తం కూడా 'కుటుంబం' ప్రాతిపదికన ఉంది.[200]

**2.4.88** అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా చట్టం, 2008 లో ఉన్న జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఇప్పుడు సామాజిక భద్రత కోడ్, 2020 లో విలీనం అయ్యింది) దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న కుటుంబాల్లో ఇంటి పెద్ద మరణానంతరం నష్టపోయిన ఆ కుటుంబానికి కొంత సహాయం అందిస్తుంది. ఒక కుటుంబం అంటే భాగస్వామి, మైనర్ పిల్లలు, పెళ్లికాని కూతుర్లు, ఆధారపడి ఉన్న తల్లిదండ్రులు గా పరిగణిస్తుంది. పెళ్లి కాని వయోజనులు ఎవరైనా చనిపోతే కుటుంబంలో మైనర్ సోదరి/సోదరులు, ఆధారపడి ఉన్న తల్లిదండ్రులు గా చూస్తుంది.[201]

**2.4.89** లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య హక్కులు మరియు సేవలకు ఉపాధి సంబంధిత రక్షణల పరంగా, మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్, 1961 మహిళలు ప్రసవించినా, దత్తత తీసుకున్నా లేదా సరోగసీని ఉపయోగించిన పని చేసినా కార్యాలయంలో సామాజిక భద్రత మరియు సహేతుకమైన వసతిని

196 Regulation 2(vii) read with Regulation 16 of The Employee's Pension Scheme, 1995
197 Regulation 2(g) read with Regulation 61 of the Employee's Provident Funds Scheme, 1952
198 Employee's Provident Fund Organization, Ministry of Labour & Employment, Government of India; Available at: https://www.epfindia.gov.in/site_en/AboutEPFO.php
199 Regulation 23 of the Employee's Deposit Linked Insurance Scheme
200 *Id* at 154, pgs. 68-71
201 National Social Assistance Programme Guidelines (2014), Ministry of Rural Development, Government of India

అందిస్తుంది.[202]

**2.4.90** సామాజిక భద్రతపై కోడ్, 2020 సంఘటిత మరియు అసంఘటిత రంగాల్లోని కార్మికులకు సామాజిక భద్రతపై చట్టాన్ని ఏకీకృతం చేస్తుంది. ఇది 'డిపెండెంట్స్'[203] మరియు 'కుటుంబం'[204] యొక్క హెటెరో-నార్మేటివ్ నిర్వచనాలను ఏ పాత చట్టాలని అయితే భర్తీ చేయాలి అనుకుంటుందో ఆ చట్టాల నుండే తీసుకుంది.

**2.4.91** ఐతే, ఉద్యోగి కుటుంబ సభ్యులు ప్రభుత్వ సామాజిక సంక్షేమ విధానాల లబ్దిదారులు అనే ఆధారంగా కుటుంబాలకు ఉపాధి ప్రయోజనాలను నియంత్రించే చట్టాల విస్తృతమైన వివరణలు కోర్టులు ఉద్దేశించిన లబ్దిదారులకు అనుకూలంగా చేసాయి. ఉపాధి ప్రయోజనాల వలన ప్రాణాలను రక్షించే మందులు, చికిత్సలు బీమా పొందిన వ్యక్తికీ, తన కుటుంబానికి అందుతాయి కాబట్టి అటువంటి చట్టపరమైన విధానం అవసరం. [205]

**2.4.92** మార్చ్ 2021 లో, గతంలో చట్టబద్ధంగా వివాహం చేసుకున్న భార్య చనిపోతే, భర్త రెండో భార్య లేదా సహజీవన భాగస్వామికి వివాహ సిద్ధాంతం ఆధారంగా చట్టబద్ధంగా భార్య అనే హోదా లభిస్తుంది, కాబట్టి భర్త మరణానంతరం పెన్షన్ వంటి భాగస్వామి ప్రయోజనాలు[206] పొందడానికి అర్హత ఉంటుంది అని మద్రాస్ హై కోర్ట్ సింగల్ జడ్జి బెంచ్ అభిప్రాయపడ్డారు. మహిళల సామాజిక, ఆర్థిక హక్కుల రక్షణ మీద చట్టం దృష్టి, అలాగే డీవీ చట్టంలో "వివాహ స్వభావం గల సంబంధాల" గుర్తింపుని జడ్జి వాదనకి ఆధారం చేసుకున్నారు. అయితే, తీర్పు ఇచ్చే బదులు, ఈ కేసులో విరుద్ధమైన తీర్పులు ఉండడం వల్ల ఈ కేసులో చట్టం యొక్క అధికారిక నిర్ణయం కోసం జడ్జి ఈ కేసుని ఒకరి కన్నా ఎక్కువ జడ్జీలు ఉన్న బెంచ్ కి సూచించారు. లైంగికత, జెండర్ గుర్తింపు, వివక్ష వ్యతిరేక చట్టాల అంశాల్లో రాజ్యాంగ చట్టాలలో వచ్చిన మార్పుల నేపథ్యంలో చూస్తే, అలాంటి నిర్ణయాలు వివాహ స్వభావము గల క్వియర్ సంబంధాలు (సహజీవన సంబంధాలు), వాటిలో ఉండే ఆర్థిక హక్కుల రక్షణకి అవకాశాలు ఎక్కువ అని సంకేతం వస్తుంది.

**2.4.93** డిసెంబర్ 2020 లో, సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు గణితంలో అణగారిన వర్గాల అసమాన ప్రాతినిధ్యం[207] ఉండడాన్ని సరిచేయడానికి, LGBTQ+ కమ్యూనిటీ సభ్యులకి జెండర్ తో సంబంధం లేకుండా భాగస్వామి ఎవరైనా గానీ భాగస్వామి ప్రయోజనాలు అందాలని ప్రతిపాదనతో భారతదేశ ప్రభుత్వం సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ పాలసీ (STIP) డ్రాఫ్ట్ విడుదల చేసింది.

**2.4.94** చట్టంలో భాగస్వామి ప్రయోజనాలు అందడం అంటే క్వియర్ వ్యక్తులకి ఉపాధి అవకాశాలు కూడా అందుబాటులో ఉండడం అనే ఆలోచన వస్తుంది. ఈ విషయం ఈ పేపర్ కి ఎక్కువ సంబద్ధం కాకున్నా

---

202 Sections 5-13 of the *Maternity Benefit Act, 1961*

203 Section 2(24) of the *Code on Social Security, 2020*

204 Section 2(33) of the *Code on Social Security, 2020*

205 *Baby Devananda (through her mother) v Employees State Insurance Corporation*, 2017 SCC Online Del 12779

206 *Malarkodi @ Malar v Chief Internal Audit Officer and Ors*., order dated 09.03.2021 in WP No. 5706 of 2021

207 Draft Science, Technology and Innovation Policy, Ministry of Science and Technology, Government of India, December 2020

క్లుప్తమైన పరిశీలనలు ప్రస్తావించడం అవసరమే. క్వియర్ వ్యక్తులకి పని ప్రపంచంలో ప్రతి అడుగునా వ్యవస్థాగత వివక్ష ఉంటుంది- నియామకం, పని పరిస్థితులు, ఉద్యోగ భద్రత.[208] ట్రాన్స్ జెండర్ వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం,2019 నల్సా లో సుప్రీం కోర్టు ప్రకటించిన ప్రభుత్వ విద్యలో, ఉపాధిలో రిజర్వేషన్ల ప్రమాణాన్ని వెనక్కి తీసుకుంది. ప్రారంభ విభాగంలో చర్చించినట్టు రిజర్వేషన్ల కోసం న్యాయ పోరాటాలలో ట్రాన్స్ సముదాయాలే ముందంజలో ఉన్నాయి.

ఇటీవల కర్ణాటక లో ఉన్న ట్రాన్స్ సముదాయాలు ఒక ప్రజా ప్రయోజన వాజ్యం[209] ద్వారా సివిల్ సర్వీసెస్ లో ఎస్సీ/ఎస్టీ, ఓబీసీ, ఎంబీసీ, ఓపెన్ వర్గాల్లో 1% హారిజాంటల్ రిజర్వేషన్లు సాధించడం చూస్తే కమ్యూనిటీ పోరాటాలు డిమాండ్లు తెలుస్తాయి. క్వియర్ సముదాయాల హక్కులు సాధించడానికి చేసే చట్ట వ్యూహం లైంగికత, జెండర్ గుర్తింపు, ఇంటర్ సెక్స్ స్టేటస్ తో సంబంధం లేకుండా అవకాశాల్లో సమానత్వం అనే ప్రాథమిక హక్కు పై దృష్టి పెట్టాలి.

**2.4.95** క్వియర్ వ్యక్తులకి ఉపాధి అవకాశాల అందుబాటు గురించి ఇంకో అనుబంధ పరిశీలన ఏంటంటే ట్రాన్స్ సముదాయాల సామాజిక, ఆర్థిక హక్కులని మహిళల హక్కులకి వ్యతిరేకంగా నిలపడం అనే ఆందోళనకర ధోరణి. 2015 లో కలకత్తా హై కోర్ట్ ఆశా వర్కర్ గా ఉద్యోగం నిరాకరించినందుకు ఒక ట్రాన్స్ మహిళ వేసిన పిటిషన్ ని ఆ ఉద్యోగం నిర్దిష్ట జెండర్ కి అని, కేవలం పెళ్ళైన, విడాకులు అయినా, లేదా విధవలు అయిన మహిళలు మాత్రమే ఆ ఉద్యోగానికి అర్హులు[210] అనే కారణంతో కొట్టివేసింది. 2016 లో, స్వీయ నిర్ధారణ ఆధారంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోస్ట్ కి దావా వేసిన ఒక ట్రాన్స్ మహిళ కేసులో మద్రాస్ హై కోర్టు నిశ్చయాత్మక తీర్పు ఇచ్చింది, అందులో నియమాల గురించి కూడా అనుకూలంగా మాట్లాడింది. అయితే, అర్హత సాధించని ఒక మహిళ ప్రభుత్వ ఉపాధిల చట్టాలలో ట్రాన్స్ సముదాయాల కన్నా మహిళలకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనే వాదనని ప్రస్తుతం తమ ముందున్న విషయానికి ఇది అసంబద్ధం కాబట్టి కోర్ట్ నిరాకరించింది.[211] ఇటీవల 2021 లో ట్రాన్స్ సముదాయాలకు సాయుధ దళాలలో శిక్షణ కోసం సమాన అవకాశాలు[212] ఇవ్వాలని కేరళ హై కోర్టు ఒక ప్రగతిశీల నిర్ణయాన్ని ఇస్తూ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ కి (NCC) నిర్దేశాలు ఇచ్చింది. ట్రాన్స్ మహిళలకి ఇతర మహిళలతో పోలిస్తే బయోలాజికల్ వ్యత్యాసాల వల్ల అనుచిత పోటీతత్వ ప్రయోజనం ఉంది, అలాగే శిక్షణ కాలంలో ట్రాన్స్ మహిళలతో ఒకే చోట కలిసి ఉండాల్సి రావడం, వారితో దగ్గరగా ఉండాల్సి రావడం మహిళా క్యాడెట్ ల గోప్యతకి గౌరవానికి భంగం కలిగేదిగా ఉంటుందని కోర్టు మళ్ళీ ప్రతివాదుల వివాదాస్పదమైన వాదనలు ఎదుర్కొంది. ఈ కేసు ఇంకా అప్పీల్ లో ఉంది, సుప్రీం కోర్టు ఇలాంటి వాదనలకి ఎలా స్పందిస్తుందో, ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో అనేది బహిరంగ ప్రశ్న.

**2.4.96** ట్రాన్స్ సముదాయాల సామాజిక, ఆర్థిక హక్కుల దావాలని మహిళల హక్కులు, ప్రత్యేక ప్రయోజనాలు పొందే హక్కులకి పోటీగా చూడడం, మహిళల భద్రతకి శ్రేయస్సుకి ట్రాన్స్ మహిళలు అపాయం అని చూపించడం, రెండు దుర్బలమైన వర్గాలని సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయానికి

---

208 *Id* at 147 pgs. 65-103

209 Notification No. DPAR 179 SRR 2020, dated 06.07.2021 passed by Government of Karnataka in response to orders passed in *Sangama and Anr. v State by its Chief Secretary and others*, WP No. 8511/2020(GM-PIL)

210 *Sumita Kumari v State of West Bengal and Ors*., final order dated 01.07.2015 in WP 8911 of 2015

211 *K. Annapoornam v Secy. to the Government, Personnel and Administrative Reforms Dept*.,2016 SCC Online Mad 15928

212 *Hina Haneefa v State of Kerala and Ors*., final judgment dated 15.03.2021 in WP(C) No. 23404 of 2020 (A)

పోటీదారులు అని తప్పుగా కథనం చేయడం అవుతుంది. ఇటీవల ఎస్. వనిత vs డిప్యూటీ కమిషనర్ కేసు లో[213], వివిధ దుర్బలమైన వర్గాల పోటీ పడుతున్న చట్టపరమైన దావాలకి స్పందించడానికి సుప్రీం కోర్టు ఒక రూప కాల్పని చేసింది. ఒక వివాహిత అత్తమామలు దాఖలు చేసిన తొలగింపు ప్రక్రియల నుండి ఉత్పన్నమైన అప్పీల్‌లో, DV చట్టం, తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్‌ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007లోని 'నివసించే హక్కు'కి సంబంధించిన నిబంధనలను న్యాయస్థానం ప్రకటించింది. రెండు ప్రత్యేక చట్టాలు దుర్బలమైన సమూహాల (స్త్రీలు మరియు సీనియర్ సిటిజన్లు) హక్కులను పరిరక్షించడానికి ప్రయత్నిస్తున్నందున, ప్రతి కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులలో ఉపశమనం కలిగించడానికి సామరస్యపూర్వకంగా వివరించబడింది. ఇందులో నేర్చుకోదగ్గ విషయాలు ఏంటంటే తగిన సందర్భంలో రెండు పార్టీల మధ్య వివాదంలో, కేవలం ముందు ఉన్న చట్టంలో అస్పష్టమైన ఉపవాక్యం ఉండి దాన్ని తర్వాత అమలు పరిచారన్న కారణంగా సీనియర్ పౌరుల నివాస హక్కు చట్టం 2007 దానంతట అదే 2005 చట్టం ప్రకారం మహిళల నివాస హక్కును భర్తీ చేయదు. న్యాయస్థానం, దిగువ కోర్టు మహిళ యొక్క తొలగింపును ఆదేశించిన ఉత్తర్వులు రద్దు చేసింది, సీనియర్ సిటిజన్ల సంబంధిత హక్కుతో సీనియర్‌తో మహిళ నివాస హక్కును పునరుద్ధరించటానికి దిగువ కోర్టుని నిర్దేశించింది. క్వీర్ హక్కుల కోసం చట్టపరమైన వ్యూహాలు మరియు సామాజిక ఉద్యమాలు మహిళల హక్కులు లేదా ఇతర దుర్బల సమూహాలకు విరుద్ధంగా లేవని పరివర్తన రాజ్యాంగవాదం యొక్క అభ్యాసం అంగీకరిస్తుంది. బదులుగా, అందరికీ సమానమైన నిబంధనలపై జెండర్ న్యాయం యొక్క డిమాండ్లను నెరవేర్చడం రాష్ట్ర రాజ్యాంగ విధి.

**2.4.97** ఈ ఉపవిభాగంలో చర్చించబడిన సామాజిక మరియు ఆర్థిక హక్కుల యొక్క విస్తృత శ్రేణి యొక్క సాధన సంక్లిష్టమైనది. గృహ హింస చట్టం కింద న్యాయం క్వియర్ వ్యక్తులను కలుపుకొని ఉండేలా ఉండాలంటే ఒక్క భాగస్వామీ ఉండాలి అన్న నిర్బంధం మరియు సంయోగం యొక్క హెటెరో-నార్మేటివ్ ఆలోచనలు దాటి 'వివాహం యొక్క స్వభావంలో సంబంధాలు' తిరిగి ఊహించాలి. సాంకేతికతల సహాయక పునరుత్పత్తి కి వ్యక్తులకి క్వియర్ సమాన యాక్సెస్ ఉండాలంటే పునరుత్పత్తి న్యాయం దృష్టికోణం నుంచి చూడాలి. అలా అయితేనే సరోగసీ ద్వారా పిల్లల్ని కోరుకునే తల్లిదండ్రుల హక్కులు మరియు అసమానంగా ఈ పునరుత్పత్తి శ్రమని తీసుకుంటున్న అణగారిన మహిళల హక్కులని సంతులనం చేయచ్చు. క్వియర్ వ్యక్తుల సమానత్వాన్ని గుర్తించే ఆస్తి మరియు వారసత్వ హక్కుల రూపకల్పన, హిజ్రా ఘరానా ఆస్తి వారసత్వ ఆచారాల్ని కూడా కలుపుకోవాలి. నివాస సదుపాయం మరియు అద్దె చట్టాలలో వివక్ష లేకుండా ఉండేలా చూడడమే కాకుండా సామాజిక నివాసం మరియు నేరీకరణను సరిదిద్దడం కూడా ప్రాధాన్యతగా ఉండాలి. ఇంకా, అదనంగా భరణం మరియు భాగస్వామి ప్రయోజనాల సంబంధిత దావాలు, డిమాండ్లు సామాజిక భద్రత మరియు ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యత వైవాహిక స్థితితో సంబంధం లేకుండా అందరు క్వియర్ వ్యక్తులకు నిజంగా ప్రయోజనం చేకూరుస్తుంది.

213 2020 SCC Online SC 1023

## 3. ప్రత్యామ్నాయ మార్గాలు

### 3.1 ఇప్పటికే ఉన్న చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ కింద ప్రత్యక్షంగా చేర్చడం

**3.1.1** సామాజిక మరియు ఆర్థిక హక్కు కోసం సంబంధాల కొరకు చట్టపరమైన గుర్తింపును కోరుకునే వ్యూహం పట్ల క్వీర్ కమ్యూనిటీలో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. విస్తృతంగా వాటిని ఈ కింది విధంగా చూడవచ్చు :

**i.** శాసన సవరణల ద్వారా లేక రాజ్యాంగ సవాళ్ల ద్వారా ఇప్పటికే ఉన్న వివాహ, ఇతర వ్యక్తిగత చట్టాలలో ఈ హక్కులని ప్రత్యక్షంగా చేర్చడం, లేదా

**ii.** హెటేరో సంబంధాల వాస్తవాలను నిర్దేశించే చట్టాలు వివిధ స్థాయుల్లో అసమానతలు కలిగి ఉన్నాయి కాబట్టి భాగస్వాముల హక్కులని, బాధ్యతలని పరిరక్షించడం కోసం ప్రత్యేక చట్టాలని డిమాండ్ చేయడం.[214]

ముగింపు విభాగంలో మొదటి భాగం ఇప్పటికే ఉన్న భారతదేశంలోని వివాహ చట్టాల పరిధిలో చేర్చాలనే ప్రతిపాదన చేస్తుంది. రెండవ భాగం క్వియర్ సంబంధాల యొక్క వైవిధ్య సూత్రాల ప్రకారం ప్రత్యేక చట్టాల కోసం, అవి ఏ రూపు సంతరించుకుంటాయి అనే వాటి మీద దృష్టి పెడుతుంది. ఇక మూడవ మరియు చివరి భాగం వివక్ష వ్యతిరేక చట్టం ఫ్రేమ్ వర్క్ కింద సామాజిక, ఆర్థిక హక్కుల చేరికపై ఒక్కో కేసుని విశ్లేషిస్తుంది.

**3.1.2** భారతదేశంలో కులమతాలతో సంబంధ లేకుండా పెళ్లిని ధృవీకరించి నమోదు చేసే ఏకైక పౌర చట్టం ప్రత్యేక వివాహ చట్టం 1954. పెళ్లి, విడాకులకి సంబంధించి ప్రాథమిక కమ్యూనిటీ సంబంధిత నిర్దిష్ట చట్టాలు ఇవి :

**i.** పార్సీ వివాహ మరియు విడాకుల చట్టం 1936

**ii.** భారతీయ క్రైస్తవ వివాహ చట్టం, 1872 మరియు భారతీయ విడాకుల చట్టం, 1869

**iii.** ముస్లిం వివాహ చట్టం (షరియత్) అనువర్తన చట్టం, 1937 మరియు ముస్లిం వివాహ రద్దు చట్టం, 1939, మరియు

**iv.** హిందూ వివాహ చట్టం, 1955

214 *Id* at 41, pg. 17-19, 72

**3.1.3** పైన పేర్కొన్న ఏ చట్టాలలో కూడా పెళ్లి కి చట్టబద్ధమైన నిర్వచనం లేనప్పటికీ, వివాహం చెల్లుబాటు అవ్వాలంటే దానికి కావాల్సిన షరతులు, విడాకులు లేదా రద్దు కొరటానికి ఇవ్వగలిగే కారణాలు మరియు కాలక్రమేణా వచ్చిన న్యాయపరమైన వివరణల ఆధారంగా, భారతీయ చట్టాల్లో (పౌర మరియు మత సమూహ వివాహ చట్టాలు రెండిట్లో) చట్ట పరంగా వివాహం అంటే ఏమిటని గుర్తించటానికి కొన్ని సూత్రాలు రూపొందాయి.

**i.** హెటేరో సెక్సువాలిటీ : అన్ని చట్టాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఒక మగ/పెళ్ళికొడుకు, ఆడ/పెళ్లికూతురు మధ్య బంధాన్ని గుర్తిస్తాయి.[215]

**ii.** ఏకభార్యత్వం: అన్ని చట్టాలలో ఒక భాగస్వామి వివాహేతర బంధం పెట్టుకోవడం, రెండవ వివాహం చేసుకోవడం కారణాలుగా చూపి విడాకులు తీస్కోవచ్చు లేక వివాహాన్ని రద్దు చేయచ్చు.[216]

**iii**. దాంపత్యం: అన్ని చట్టాల ప్రకారం నపుంసకత్వం లేక శారీరక బంధం లేకపోవడం అనే కారణాలతో విడాకులు కోరవచ్చు.[217]

**3.1.4** నాల్సా లోని రాజ్యాంగ చట్ట విధానాలను మద్రాస్ హైకోర్టు అరుణ్ కుమార్ కేసులో హిందూ వివాహ చట్టం, 1955 ని ప్రగతిశీలంగా అన్వయించింది. కానీ అటువంటి కేసులలో వివాహ చట్టాలని పునః పరిశీలించే పద్ధతి ఇప్పటికీ ధృడంగా ఏర్పడలేదు. అందువల్ల మత సమూహ పరమైన వివాహ చట్టాల క్రింది కేసులకు ప్రాథమిక హక్కులని వర్తింప చెయ్యటంలో చట్ట వ్యవస్థ జోక్యం పరిమితంగానే ఉంటుంది.

**3.1.5** పెళ్ళి, విడాకులు, దత్తత, పరిహారం, వారసత్వం, ఆదివాసీ సమూహాలలో మహిళల కౌలు హక్కులు ఇతర విషయాలను నియంత్రించే మతపరమైన వివాహ చట్టాలు, ఆయా ఆచారాలను కోర్టులు రాజ్యాంగ చట్టాలతో ఉండే సంఘర్షణ నేపథ్యంలోనే చూశాయి. కోర్టు ప్రతిస్పందనలని విస్తృతంగా ఈ విధంగా వర్గీకరించవచ్చు:

**i.** కుటుంబ చట్టం కూడా వ్యక్తిగత చట్టం, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 13 లోని చట్టాల నిర్వచనం పరిధిలో రాదు. దానివల్ల రాజ్యాంగ పరిరక్షణ నుంచి కుటుంబ చట్టం మినహాయింప బడింది.

---

215 Section 4 of SMA; Section 3 of the Parsi law; Section 4 of the Christian law; Sections 5 and 7 of the Hindu law; Chapter 11: Marriage (Nikah), Mulla on Mohammedan Law, 2008.

216 Sections 27, 35 and 41 of SMA; Sections 4-5 and 32 of the Parsi law; Sections 10-11 of the Christian 1869 law; Sections 12 and 17 of the Hindu law; Section 2 of the Muslim 1939 law (Muslim personal law *permits* marriage with a second wife at the time of subsistence of the first marriage; however, Courts have declared that polygamy is not an 'essential religious practice', and therefore, not entitled for protection under Article 25 of the Constitution: *Khursheed Ahmad Khan v State of Uttar Pradesh and Others*, (2015) 8 SCC 439)

217 Sections 24-25 of SMA; Sections 30-32 of the Parsi law; Sections 10 and 18 of the Christian 1869 law; Sections 12-13 of the Hindu law; Section 2 of the Muslim 1939 law

**ii.** రాజ్యాంగంలోని ఆర్టికల్ 13 లోని చట్టాల నిర్వచనం పరిధిలో కుటుంబ చట్టం రాజ్యాంగ పరిశీలనకు అనుకూలంగా ఉంది. అయితే నిషేధించబడిన చట్టం రాజ్యాంగబద్ధంగా చెల్లుతుందని న్యాయస్థానం గుర్తించింది.

**iii.** నిషేధించబడిన చట్టం వివక్షా పూరితంగా ఉందని కోర్టు ఒప్పుకుంది కానీ రాజ్యంగ వ్యతిరేకమని ప్రకటించలేదు. అయితే, నిషేధిత చట్టాన్ని రాజ్యంగ వ్యతిరేకమని ముద్ర పడకుండా ఉండే విధంగా అన్వయించారు.

**iv.** నిషేధించబడిన చట్టం వివక్షా పూరితంగా ఉందని కోర్టు ఒప్పుకుంది కానీ శాసన సవరణ ద్వారా పరిష్కరించవచ్చు అనే పరిశీలన తప్ప ఏ ఉపశమనం కల్పించలేదు.

**v.** నిషేధిత చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగంలోని మూడో భాగాన్ని ఉల్లంఘిస్తుందని కోర్టు ప్రకటించింది. [218]

**3.1.6** 2019 లో కంటారు రాజవీరు vs ఇండియన్ యంగ్ లాయర్స్ అసోసియేషన్ మరియు ఇతరులు[219] కేసులో సుప్రీం కోర్టు ఏడుగురు న్యాయమూర్తుల బెంచీని ఏర్పరచాలని సూచించి రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 లో ఖచ్చితంగా ఉన్న మత స్వేచ్ఛ, రాజ్యాంగంలో మూడో భాగంతో దాని ఇంటర్ఫేస్ ఎలా ఉంది అనే విషయంలో అధికారిక నిర్వచనం కోరింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదించిన బెంచీకి కింద పేర్కొన్న సమస్యలు, ప్రశ్నలు పరిగణించాలని సూచించింది:

**i.** రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 25, 26 ప్రకారం ఇచ్చే మత స్వేచ్ఛ మరియు రాజ్యాంగంలోని పార్ట్ III లోని ఇతర నిబంధనలు, ముఖ్యంగా ఆర్టికల్ 14 మధ్య పరస్పర సంబంధం ఏంటి

**ii.** రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 లో ఉన్న " పబ్లిక్ ఆర్డర్, నైతికత, ఆరోగ్యం" అనే వ్యక్తీకరణకు అర్థం ఏంటి?

**iii.** "నైతికత", "రాజ్యాంగ నైతికత" అనేవి రాజ్యాంగంలో నిర్వచించబడలేదు. ఇది ప్రియాంబుల్ ఆధారంగా సూచించిన నైతికతను అధిగమించిందా లేక మత విశ్వాసాలకు, నమ్మకాలకి పరిమితమా? వ్యక్తీకరణ యొక్క రూపురేఖల్ని వివరించాల్సిన అవసరం ఉంది, లేకుంటే అది వ్యక్తిగతీకరణం అయ్యే అవకాశం ఉంది.

**iv.** రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 లో ఏదైనా మతాచారణ ముఖ్యమని గానీ, కనీసం అందులో ఒక భాగమైనా ఆచరించాలని గానీ ఉందా (ఐదో పేరా)

**3.1.7** ఈ విషయంలో రాజ్యాంగ న్యాయ విధానాన్ని వ్యాఖ్యానించే అధికారపూర్వక పద్ధతి నిర్ధారించటం కోర్టు యొక్క ఉద్దేశ్యం. ఈ రాజ్యాంగ ధర్మాసనం ద్వారా ప్రకటించబడిన నిర్ణయం సమీప భవిష్యత్తు లో

218 Constitutionality of Family Laws in India, An Insight into the Challenges and the Response of the Judiciary, Dr. Poonam Saxena, Associate Professor, Faculty of Law, University of Delhi
219 (2020) 2 SCC 1

న్యాయ రంగంలో కుటుంబ చట్టం, వ్యక్తిగత చట్టం, ఆచారం, వాడుకల ని నియంత్రణని ప్రభావితం చేసే అవకాశం ఉంది.

**3.1.8** అయితే, ఫార్మల్ సమానత్వం కోరుకునే వ్యూహాలను అనుసరించడంలో సవాలు ఏంటంటే అవి ఆర్థిక అసమానతలని పెంచుతాయి, అలాగే, అంతర్గత భేదాలని సరిగ్గా గుర్తించలేవు. ఇటువంటి సంస్కరణల వల్ల ఊహించని పరిణామాలు - అంటే, గుర్తింపు పొందటానికి చాలా ఖర్చు, దాన్ని ప్రధానంగా స్త్రీలు భరించాల్సి ఉంటుంది.[220] ఇప్పటికే ఉన్న చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ లోకి చేరాలనే దావా వేస్తే, తప్పనిసరి ఏక పత్నీ/పతీ వ్రతం, సంయోగం తో పాటు విడాకులు తీసుకుంటే లేక వివాహ రద్దు తో వచ్చే కఠినమైన సామాజిక , ఆర్థిక, శిక్షాపరమైన పరిణామాలతో కూడిన విడాకులు; పర లింగ సంపర్కుల సంబంధాల వాస్తవాలను నియంత్రించే చట్టాల్లో ఉన్న అసమానతలు క్వియర్ వ్యక్తుల జీవితాల్లో, సంబంధాల్లో కూడా తిరిగి పునరావృతం అవుతాయి.

**3.1.9** ఉదాహరణకి, ఒక వ్యక్తికి భాగస్వామి ఉండి కూడా మళ్ళీ పెళ్లి ప్రతిపాదిస్తే ఆ పెళ్లి చట్టం దృష్టిలో చెల్లదు. వివాహేతర సంబంధం ఉంటే ఆ సంబంధంలో ఉన్న వ్యక్తి కూడా విడాకుల ప్రొసీడింగ్స్ లో భాగం అయ్యేలా చట్టం అనుమతిస్తుంది. ఒక మహిళ విడాకుల ప్రక్రియ కాలంలో వివాహేతర సంబంధం పెట్టుకుంటే ఆమె పరిహారం కోరే హక్కు కోల్పోతుంది[221] కోర్టులు కూడా వైవాహిక సెక్స్‌లో అంగీకారం ఉండాలనే విషయాన్ని ఇప్పటికీ విస్మరిస్తున్నాయి. కానీ జీవిత భాగస్వామితో లైంగిక సంబంధం పెట్టుకోకపోతే న్యాయవ్యవస్థ క్రూరత్వంగా దాన్ని పరిగణించి ఆ కారణంతో ఆయా పురుషులకి విడాకులు లేదా వివాహ రద్దు కోరుకునే అవకాశం ఇస్తుంది.[222]

**3.1.10** లైంగిక వేధింపుల చట్టాలలో వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలని ట్రాన్స్, ఇంటర్ సెక్స్, నాన్ బైనరీ వ్యక్తులు డిమాండ్ చేశారు, ఎందుకంటే చాలా వరకు ఆయా వ్యక్తులకి బలవంతపు పెళ్లిళ్లు జరుగుతాయి, మరియు జీవిత భాగస్వాముల చేతుల్లో లైంగిక వేధింపులకు గురవుతారు.[223] IPC సెక్షన్ 375 సెక్షన్ 2 లో రేప్ నుండి భర్తలకి మినహాయింపు ఈ విధంగా ఇవ్వబడింది: "ఒక వ్యక్తి తన సొంత భార్యతో లైంగిక చర్య లేదా లైంగిక సంభోగం జరిపితే, ఆ భార్య 18 ఏళ్లలోపు లేకుంటే, అది అత్యాచారం కాదు".[224] ఈ నిబంధన రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఉందని, దీన్ని కొట్టేసి వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలని మహిళా హక్కుల సంఘాలు దాఖలు చేసిన రిట్ పిటిషన్లను ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టు విచారణ జరుపుతోంది.[225]
క్వియర్ మరియు ట్రాన్స్ వ్యక్తులపై జెండర్ ఆధారిత హింస, లైంగిక వేధింపుల కేసులలో ఉపశమనం అందించడానికి దేశవ్యాప్తంగా హైకోర్టులు ఇప్పటికే ఉన్న జెండర్-నిర్దిష్ట చట్టాలని అనువర్తిస్తున్నాయి-

---

220 *Id* at 28

221 Section 40 of the Parsi law; Section 37 of SMA; Section 25 of the Hindu law, Section 125, CrPC

222 What do Judges in India think about Marital Sex? Economic & Political Weekly, Saptarshi Mandal, Vol. 52, Issue No. 52 (January 2018)

223 *Id* at 48

224 Exception 2 to Section 375, IPC after declaration of law in *Independent Thought v Union of India*, (2017) 10 SCC 800

225 *RIT Foundation v Union of India*, Writ Petition (C) 284 of 2015 and others.

అది IPC, 226 సెక్షన్ 354A[226] ప్రకారం లైంగిక వేధింపులు, పని ప్రదేశంలో మహిళలు (నివారణ, నిషేధం మరియు పరిహారం) చట్టం 2013[227] లేక తమిళనాడు మహిళల పై వేధింపుల నిషేధ చట్టం 2022 వంటి రాష్ట్ర స్థాయి చట్టాలు[228] లైంగిక దాడుల చట్టం,[229] కుటుంబ హింస నిషేధ చట్టం వంటివి[230]

**3.1.11** లైంగిక సంయోగం అనేది వివాహ బంధానికి ఎంతో కీలకంగా పరిగణించ బడుతుందో చట్టం, కోర్టు దాన్ని అమలు చేయడానికి ఉపయోగించే అధికారం చూస్తే రుజువు అవుతుంది. పైకి జెండర్ తటస్థంగా ఉండి నప్పటికీ, సంయోగ హక్కులను పునరుద్ధరించే నిబంధనలు[231] ఒక భాగస్వామికి న్యాయపరమైన ఉత్తర్వులు కోరే హక్కుని ఇస్తాయి. దాని ప్రకారం విడిగా ఉన్న భాగస్వామి తనతో తిరిగి కలిసిపోయి లైంగిక బంధాన్ని కొనసాగించాలనే ఆదేశాలు కోర్టు ద్వారా పొందచ్చు. లైంగిక సంబంధం పెళ్ళిలో ఒక బాధ్యత వంటిది, అది తీర్చడంలో విడిగా ఉంటున్న భాగస్వామి విఫలమైతే బాధిత భాగస్వామి ఆ కారణం చూపించి విడాకుల కోసం దరఖాస్తు చేయచ్చు. ఈ చట్టపరమైన పరిహారం యొక్క హింస 1983లో టి. సరిత v టి. వెంకట సుబ్బయ్యలో[232] వ్యక్తీకరించబడింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు హిందూ వివాహ చట్టం, 1955 లోని సెక్షన్ 9 ( దాంపత్య పునరుద్ధరణ హక్కు) చాలా క్రూరమైనది, అనాగరికమైనది మరియు రాజ్యాంగ విరుద్ధం అని ప్రకటించింది:

"...వైవాహిక హక్కుల పునరుద్ధరణ యొక్క డిక్రీ యొక్క ఉద్దేశ్యం గతంలో ఎలా ఉందో ప్రస్తుతం అలాగే ఉంటుంది. ఇష్టంలేని వారిని న్యాయ ప్రక్రియ ద్వారా బలవంతం చేయడం ఆ వ్యక్తి యొక్క సమ్మతికి వ్యతిరేకంగా లైంగిక సంబంధం కలిగి ఉండటానికి పార్టీ డిక్రీ ఉన్న వ్యక్తికీ ఉంటుంది. ఎటువంటి సందేహం లేదు ఈ విధంగా అమలు చేయబడిన దాంపత్య హక్కుల పునరుద్ధరణ యొక్క డిక్రీ, శరీరం మరియు మనస్సు యొక్క హక్కులని, వారి సమగ్రతను ఉల్లంఘిస్తుంది."

**3.1.12** ఈ నిబంధన మహిళల పునరుత్పత్తి ఆరోగ్య హక్కులు, లైంగికతపై అసమాన ప్రభావం చూపిందని కోర్టు పేర్కొంది. ఇది అవాంఛనీయ గర్భాలకి దారితీయవచ్చు, అందువలన రాజ్యాంగంలోని ఆర్టికల్ 14లోని చట్టం ప్రకారం సమానత్వం యొక్క హామీని ఉల్లంఘించిందని కోర్టు పేర్కొంది. ఈ నిబంధన మహిళలకు లైంగిక స్వయంప్రతిపత్తి, గోప్యత, మానవ గౌరవం లేకుండా చేసింది. అలాగే ఒక మహిళ ఇష్టంతో పని లేకుండా ఆమె అంతరంగికమైన, వ్యక్తిగతమైన విషయాలలో అతిగా జోక్యం చేస్కునే అధికారం రాష్ట్రానికి ఇస్తుందని , తద్వారా ఆర్టికల్ 21ని ఉల్లంఘించిందని తెలిపింది. అయితే, మైలురాయి వంటి ఈ నిర్ణయాన్ని సుప్రీమ్ కోర్ట్ సమర్ధవంతంగా తోసిపుచ్చినందున ఇది స్వల్పకాలికం

226 *Anamika v Union of India*, Writ Petition No. 2537 of 2018 disposed of by Delhi High Court by final order dated 17.12.2018

227 *Dr. Malabika Bhattacharjee v Internal Complaints Committee, Vivekananda College and others*, WPA 9141 of 2020, by order dated 27.11.2020

228 *M. Srinivasan v State through Inspector of Police and Anr.*, 2020 SCC Online Mad 6311

229 *X v State of Uttarakhand*, AIR 2019 Utt 138

230 *Id* at 130

231 Sections 22, 23, 27 of SMA; Sections 32A, 36 of the Parsi law; Sections 9, 13 of the Hindu law; Sections 18,32 of the Christian 1869 law; Section 2 of the Muslim 1939 law

232 1983 (2) APLJ H.C. 37

అయ్యింది.[233] ప్రస్తుతం, SMA మరియు హిందూ వివాహ చట్టం, 1955 కింద దాంపత్య హక్కుల పునరుద్ధరణ నిబంధనలను వ్యతిరేకిస్తూ దాన్ని రాజ్యాంగ సవాలుగా పరిగణించాలని వేసిన కొన్ని రిట్ పిటిషన్ల ని సుప్రీం కోర్టు పరిశీలిస్తోంది.[234]

**3.1.13** పెళ్లి చేసుకోవాలని అనుకునే వ్యక్తులు జిల్లా వివాహ అధికారి వద్ద పెళ్ళికి ముప్పై రోజుల ముందు ఒక నోటీసు ఇవ్వాలని sma ఆదేశిస్తుంది. పెళ్ళికి అభ్యంతరాలు తెలపడానికి ఆ నోటీసు ఎవరైనా తనిఖీ చేయవచ్చు. ఎవరైనా అభ్యంతరాలు తెలిపితే వాటి గురించి దర్యాప్తు జరిపే దాకా ఆ పెళ్లిని జరిపించద్దని ఆ అధికారికి ఆదేశాలు ఉన్నాయి.[235] ఈ నిబంధన పెద్దఎత్తున దుర్వినియోగానికి గురయింది. అటువంటి పబ్లిక్ రికార్డుల "తనిఖీ" వల్ల ఆయా పెళ్ళిళ్ళని వ్యతిరేకించే కుటుంబాలు మరియు అనైతికమైన గుంపులు హింస జరపటానికి, ఆ చట్టాన్ని దుర్వినియోగం చేసి SMA కింద వివాహం చేసుకోవాలి అనుకునే కులాంతర మరియు మతాంతర జంటలను రాజ్యాంగ వ్యతిరేకమైన కులపరమైన భావనలు, లవ్ జిహాద్ అనే ఊహాజనితమైన భావనలతో భయపెట్టడానికి, హింసకు పాల్పడడానికి మరియు ఆ హక్కును తిరస్కరించడానికి వినియోగించబడింది.[236]

**3.1.14** జనవరి 2021లో అలహాబాద్ హైకోర్టు SMA కింద నోటీసును తప్పనిసరి అవ్వడం, ప్రచురించడం రాజ్యాంగ విరుద్ధం అని ప్రకటించింది. ఇది మతాంతర మరియు కులాంతర జంటల ప్రయివసీని భగ్నం చేసి, ఆ విధంగా వారి ప్రాథమిక హక్కులని ఉల్లంఘిస్తుంది, అంతే గాక ప్రభుత్వ, ప్రభుత్వేతర వ్యక్తుల జోక్యం వల్ల ఇంకా హాని కలిగే అవకాశం ఉంటుంది కాబట్టి చట్ట విరుద్ధం అని తేల్చింది.[237] ప్రస్తుతం సుప్రీంకోర్టు[238], ఢిల్లీ హైకోర్టులు[239] ఈ ప్రయివసీ హక్కును, వ్యక్తిగత స్వయంప్రతిపత్తిని, కులాంతర మతాంతర జంటలకు హింస నుంచి స్వేచ్ఛని పొందే హక్కుని ఉల్లంఘించిన కారణంగా SMA కింద రాజ్యాంగపరమైన సవాలు లేవనెత్తుతుందని ప్రభుత్వాలకి నోటీసులు జారీ చేసాయి.

**3.1.15** ఇటీవల ఉత్తరప్రదేశ్లో అమలులోకి వచ్చిన 'చట్టవిరుద్ధమైన మత మార్పిడి, మతపరమైన నిషేధ ఆర్డినెన్స్, 2020' చట్టం పెళ్లి కోసం మత మార్పిడి చేసుకోవటాన్ని చట్టవిరుద్ధంగా ప్రకటించడం ద్వారా మతాంతర జంటలను శిక్షించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది.[240] అలాహాబాదు హైకోర్టు డిసెంబర్ 2020 లో, వ్యక్తిగత ప్రతిపత్తి, ప్రయివేసి హక్కు ప్రమాదంలో ఈ చట్టం వల్ల కలిగే కీలక

233 *Smt. Saroj Rani v Sudarshan Kumar Chadha*, (1984) 4 SCC 90

234 *Ojaswa Pathak & Anr. v Union of India*, Writ Petition No. 250/2019 and others

235 Sections 5-8 of SMA

236 *Id* at 69, pg. 38; Why Does The Secular Indian State Discourage Inter-Religious Marriages? Newsclick, R. Nithya, 15 Nov 2013; Court informers and mohalla spies: How Hindutva groups in North India stop inter-faith marriages, The Scroll, Abhishek Dey, Aug 05 2018; Kerala Government Stops Publishing of Marriage Notices on Website, Sabrang, Sanchita Kadam, 29 July 2020; To Harass Hindu-Muslim Couples, Right wing Activists Are Now Using Their Marriage Documents, The Wire, Shiba Kurian, 20 July 2020; The Autonomy to Choose One's Partner, Hindustan Times, Namita Bhandare, Sept 19 2020; How the Special Marriage Act is Killing Love, Article 14, Namita Bhandare and Surbhi Karwa, 19.10.2020

237 *Safiya Sultana through husband Abhishek Kumar Pandey v State of UP*, Habeas Corpus No. 16907 of 2020, disposed of by final order dated 12.01.2021

238 *Nandini Praveen v Union of India*, Writ Petition No. 983/2020

239 *Nida Rehman & Anr. v State of NCT & Ors.*, Writ Petition No. 6974/2020

240 Preamble read with Section 3 of the Ordinance

సమస్యలుగా గుర్తించి ఆ చట్టం కింద అభియోగాలు మోపబడ్డ ఒక వ్యక్తికి అరెస్టు నుంచి రక్షణ కల్పించింది.[241] మరో కేసులో ఆ నిర్ణయానికి రాజ్యాంగ సవాలుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసు జారీ చేసింది.[242]

**3.1.16** యూపీ చట్టం మధ్యప్రదేశ్[243], గుజరాత్[244] లలో కూడా అలాంటి చట్టాలు తేవడానికి కారణం అయ్యింది. అనేక రాష్ట్రాల మతమార్పిడి నివారణ చట్టాల చెల్లుబాటు పిటిషన్స్ ని సుప్రీం కోర్టు వింటుండగానే, రాష్ట్రాల్లో వస్తున్న ఈ చట్టాలు న్యాయవ్యవస్థలో విభేదాలని రేకెత్తిస్తున్నాయి.[245] చట్ట ఉల్లంఘన అనే ఆరోపణలతో మూడు మతాంతర జంటలకు అలాహాబాద్ హై కోర్టులోని ఒక ధర్మాసనం రక్షణ కల్పించడానికి నిరాకరిస్తే[246], గుజరాత్ హైకోర్టు షఫిన్ జహాన్ కేసు/ పిటిషన్ ఆధారంగా రాజ్యాంగ సవాలు కేసుల్లో చివరి తీర్పు వచ్చే దాకా మతాంతర వివాహాలను నేరపూరితంగా చేసే స్థానిక చట్టాల అమలును నిలిపివేసింది.[247]

**3.1.17** రాజ్యాంగం కల్పించే వ్యక్తిగత స్వయం ప్రతిపత్తి హక్కు తమ జీవితం గురించి నిర్ణయాలు తీసుకునే హక్కుని కాపాడటమే కాకుండా ప్రభుత్వ, ప్రభుత్వేతర వ్యక్తుల ఏకపక్ష జోక్యాన్ని ఎదుర్కొనే సౌలభ్యాన్ని కూడా కల్పిస్తుంది.[248]

**3.1.18** కాంతారు రాజువీరు వ్యాజ్యంలో లాగా రాజ్యాంగ సవాళ్లలో న్యాయబద్ధతని ప్రభావితం చేసే వ్యూహాత్మక వ్యాజ్యాల్లో కలుగజేసుకోవడానికి ఇప్పటికే ఉన్న చట్ట పరమైన ఫ్రేమ్ వర్క్ లోకి క్వియర్ వ్యక్తులు ప్రత్యక్షంగా చేరడం మంచిదే. అదనంగా,కమ్యూనిటీ సంప్రదింపులు లైంగికత , జెండర్ గుర్తింపు, కులం లేదా మతం ఆధారంగా 'ప్రకృతి క్రమానికి విరుద్ధం'గా భావించబడే మైనారిటీలను హింసించడం, దాంపత్య హక్కుల పునరుద్ధరణ, వైవాహిక అత్యాచారం వంటి అసమానతలను సవాలు చేయడంలో కీలకం కావచ్చు

## 3.2 తప్పనిసరి హెటెరో సెక్సువాలిటీ, ఏక పతీ/పత్నీ వ్రతం, చట్టంలో దాంపత్యం వంటి సిద్ధాంతపరమైన భావనలని సవాలు చేస్తుంది.

---

241 *Nadeem v State of Uttar Pradesh and Others*, order dated 18.12.2020 in Criminal Misc. Writ Petition No. 16302 of 2020,

242 *Ajit Singh Yadav v State of Uttar Pradesh and Others*, PIL No. 1756 of 2020

243 *Madhya Pradesh Freedom of Religion Ordinance, 2020*; copy available at: http://govtpressmp.nic.in/pdf/extra/2021-01-09-Ex-07.pdf

244 Gujarat Assembly passes Freedom of Religion Amendment Bill (2021), SCC Online Blog, April 2, 2021: https://www.scconline.com/blog/?p=246437

245 *Citizens for Justice and Peace v State of Uttar Pradesh and Ors*., WP (Crl) No. 428/2020

246 "Marriage illegal": Allahabad High Court cites non-compliance with UP anti-conversion law to refuse protection to 3 interfaith couples, Bar and Bench, 30 June, 2021: https://www.barandbench.com/news/litigation/allahabad-high court-refuses-protection-3-interfaith-couples-non-compliance-up-anti-conversion-law

247 *Jamiat Ulama-e-Hind Gujarat v State of Gujarat,* interim order stated 19.08.2021 in R/Special Civil Application No. 10304 of 2021

248 *Id* at 5, para 75

**3.2.1** ఇంతకు ముందు చర్చించినట్లు హెటెరో-నార్మేటివ్ నిర్మాణాలలో ఇమిడి ఉండే వివాహం, రక్తం లేదా దత్తత ద్వారా ఏర్పడిన సంబంధాలు కేంద్రంగా ఉన్న కుటుంబం' మరియు 'ఆధారపడినవారు' అనే భావనలపై వ్యవస్థీకృతంగా చట్టం పాతుకుపోయింది. ఐతే క్వియర్ వ్యక్తుల జీవితానుభవాల ఆధారంగా చట్టంలో పాతుకున్న ఈ మౌలిక సూత్రాలని మార్చవలసిన అవసరం ఉంది.

**3.2.2** ట్రాన్స్ జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం,2019 కుటుంబం అంటే పెళ్లి, పుట్టుక, దత్తత ద్వారా సంబంధిత వ్యక్తులు అనే దురభిప్రయాన్ని శాశ్వతంగా రూఢీ చేసేలా ఉండడమే గాక హిజ్రా ఇళ్లల్లో ఉండే బంధుత్వాలను గుర్తించదు[249].

**3.2.3** అరుణ్ కుమార్ తీర్పు ఉన్నప్పటికీ, వివాహ చెల్లుబాటు, వ్యక్తుల హక్కుల విషయంలో, పెళ్లి సమయంలో ఒక జెండర్ తో గుర్తించుకుని తర్వాత మరో జెండర్ తో తమని తాము గుర్తించుకున్న జంటలకి, ఎక్కడ కలిసి జీవించాలని అనుకుంటున్నారో, వాటికి సంబంధించి చట్టంలో అస్పష్టంగా ఉంది.

**3.2.4** LBT కలెక్టీవ్ లు ఒక చట్టపరమైన ఫ్రేమ్ వర్క్ ని ప్రతిపాదించాయి. దాని ప్రకారం ఎవరి తప్పు లేకుండా, కోలుకోలేని విధంగా విచ్చిన్నమైన కారణంగా[250] విడాకులు తీసుకునే అవకాశం ఉండాలన్నారు. ప్రస్తుతం ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ద్వారా సుప్రీమ్ కోర్టుకి వుండే ప్రత్యేక అధికారం కింద ఉన్న అసాధారణ పరిష్కారం[251]

**3.2.5** ఇంతకుముందు చర్చించిన విధంగా, యు సి సి ప్రతిపాదించాలని అనుకున్నప్పుడు జరిపిన పరిశీలనలలో భారతదేశ చట్ట కమిషన్, వ్యక్తుల మరియు సంబంధాల హక్కులను బాధ్యతలను నియంత్రించే పౌర భాగస్వామ్యం చట్టం గురించి డ్రాఫ్ట్ చేయాలి అనుకున్నప్పుడు క్లియర్ కమ్యూనిటీ వ్యక్తులను సంప్రదించాలని అనుకుంది. ఈ పేపర్లో లో ఉన్న విధంగా తప్పనిసరి ఏకస్వామ్యం, దాంపత్యం వల్ల అపరోధాలు లేకుండా ఆర్థిక స్వేచ్ఛ మరియు ఒకరినొకరు చూసుకోవడం అనే విలువలు కేంద్రంగా విడిగా చట్టపరమైన ఫ్రేమ్ వర్క్ తేవాలని కమ్యూనిటీని సంప్రదించి చట్టం చేసే వాళ్ళని డిమాండ్ చేసే అవకాశాన్ని కల్పిస్తుంది.

**3.2.6** తాజా నివేదికల ప్రకారం భారతదేశంలోని ఇళ్లల్లో 12.5% ఒంటరి వ్యక్తులు ఉన్నారు. 7.5% ఇళ్లలో తల్లి లేదా తండ్రి ఒకరే ఉండగా అందులో 13 మిలియన్ ఇళ్ళకి మహిళలే ఇంటి పెద్ద.[252] అదనంగా ఈ మధ్య మాతృత్వం పై జరిగిన పరిశోధన తమని తాము స్పష్టంగా లెస్బియన్ గా గుర్తించుకునే మహిళలు, పెళ్లి కాని తల్లులు, పిల్లల్ని దత్తత తీసుకొని పెంచుతున్న పెళ్లి కాని స్నేహితులుగా ఉన్న నాన్ నార్మెటివ్ కుటుంబాలని విశ్లేషించింది.[253] దాంపత్య లేక శృంగార బంధాల పైన ఆధారపడని ఇటువంటి కథనాలు

---

249 Section 2(c) of the Trans Act
250 *Id* at 41, pgs. 86-88
251 *Munish Kakkar v Nidhi Kakkar* 2019 SCC Online SC 1636
252 *Id* at 186
253 Nandy, Amrita (2017): Motherhood and Choice: Uncommon Mothers, Childfree Women, New Delhi: Zubaan

కుటుంబాలని, పరస్పర ఆధారితత ఆధారంగా కుటుంబాలని వ్యవస్థీకరించే చట్టాలని వెంటనే పునర్ నిర్వచించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్తున్నాయి.

**3.2.7** ఒక వ్యక్తి జీవితంలోని ముఖ్యమైన అంశాలు వారి స్వయం ప్రతిపత్తి మరియు వ్యక్తిగత సాన్నిహిత్యాలచే నియంత్రించబడటం వారి కుండే ప్రైవసి హక్కులో ముఖ్య భాగం అని భారతదేశ రాజ్యాంగం గుర్తిస్తుంది (పుట్టస్వామి తీర్పు). ఈ తీర్పు తర్వాత ఏక పత్నీవ్రతం, దాంపత్యం, వాటి ద్వారా వచ్చే హక్కులని దాటి వచ్చిన సంబంధాలని గుర్తించే చట్టాలని చెయ్యాలని ఆశించటంలో తప్పు లేదు. నితీష తీర్పు ఈ దావాలని మరింత స్పష్ట పరుస్తూ వ్యవస్థీకృత వివక్షకి నివారణగా సమానత్వం ఆశించే వాళ్ళు తామందరూ ఒకటే రూపంలో వుండేవారమని, ఒకే రకమైన వారమని నిరూపించుకోవక్కర్లేదని, దాని బదులు పాలనా వ్యవస్థలు వైవిధ్యానికి చోటు కల్పిస్తూ నిర్మాణాత్మక మార్పులు తేవాలని చెప్పింది. ఈ నేపథ్యంలో ఇతర అధికార పరిధులు నాన్ నార్మేటివ్ కుంటుంబాలకి, అందులోని వ్యక్తులని ఎలా చట్టబద్ధమైన గుర్తింపు ఇస్తున్నాయో పరిశీలించాలి.

**3.2.8** 2001 లో కెనడా న్యాయ కమిషన్ 'బియాండ్ కాంజుగాలిటీ ' అనే ఒక విప్లవాత్మక నివేదిక విడుదల చేసింది. ఆ కమిషన్ హెటెరో సెక్సువల్ , గే , లెస్బియన్ దాంపత్యాలతో పాటు వ్యక్తిగత బంధాలలో విభిన్నతని పరిశీలించింది. ఒంటరిగా ఉంటున్న వాళ్ళు, తల్లి లేదా తండ్రి మాత్రమే ఉన్న కుటుంబాలు, కలిసి జీవిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఉన్న కుటుంబాలు గణనీయమైన సంఖ్యలో ఉన్నాయి, వారికి చట్టబద్ధమైన గుర్తింపు, దానికి అనుబంధంగా ఉన్న హక్కులు పొందే అర్హత ఉంది.[254] దాంపత్య బంధం ఉన్న ఇళ్లలో జంటకి సంబంధం లేని, దాంపత్య బంధం లేని ఇతర వ్యక్తులు, బంధువులు లేదా సన్నిహితులు కూడా ఉండచ్చు. బంధుత్వం లేని వ్యక్తుల మధ్య సంబంధాలు కూడా చట్టపరమైనవి, రక్తసంబంధీకులకి సమానం అని, అలాగే గే లెస్బియన్ సముదాయాలలో స్నేహితులతో కుటుంబం ఏర్పరచుకునే అవకాశాలు ఎక్కువని కమిషన్ గుర్తించింది.

**3.2.9** వైకల్యం ఉన్న వ్యక్తులకి కుటుంబం, స్నేహితులతో సహా వాళ్లని చూస్కునే సంరక్షకులతో (వేతనం చెల్లించినా, చెల్లించకున్నా), ఉండే దగ్గరి బంధాలను కూడా కమిషన్ గుర్తించింది. చివరి సిఫారసులలో సంరక్షణ ఇవ్వడం, ఆర్థికంగా పరస్పర ఆధారితంగా ఉండడం అనే అంశాలపైన నిర్మితమైన దాంపత్య బంధం లేని ఇళ్ళు , కుటుంబాలకి హక్కులు ఇవ్వక పోవటానికి బలమైన కారణాలు లేవని తెలిపింది. అలాగే సంరక్షణ ఏర్పాట్లు, ఆరోగ్య సంరక్షణకి సంబంధించిన నిర్ణయాలు, ఆస్తిలో భాగం వంటివి కల్పించగలిగే విధంగా కాంట్రాక్టు ఫార్మ్ లు, లేకుంటే రిజిస్టర్ చేయించిన భాగస్వామ్యాలకి గుర్తింపు ఇవ్వాలని ప్రతిపాదించింది.

**3.2.10** అమెరికాలో హవాయి రెసిప్రొకల్ బెనెఫిషరీస్ చట్టం, 1997, పెళ్ళైన దంపతులకి మాత్రమే ఉండే కొన్ని లాభాలు, హక్కులని వ్యక్తిగత, భావోద్వేగ, ఆర్థిక పరస్పర ఆధారం ఉన్న ఇద్దరు వ్యక్తుల

254 Beyond Conjugality: Recognizing and Supporting Close Personal Adult Relationships, Law Commission of Canada (2001)

సంబంధానికి కూడా ఇచ్చింది. ఈ చట్టంలో శృంగార సంబంధాలు లేని స్నేహితులు, ఒకరితో ఒకరు బంధుత్వం ఉన్న వారు, పరస్పర లబ్దిదారులుగా నమోదు చేస్కోవచ్చు.[255]

**3.2.11** వెర్మాంట్ డొమెస్టిక్ రిలేషన్స్ చట్టం, 2000 రక్తసంబంధీలు అయినా, దత్తత ద్వారా అయినా వ్యక్తులని పరస్పర లబ్దిదారులుగా గుర్తించి వారికి హెటెరో సెక్సువల్, గే, లెస్బియన్, దాంపత్య బంధంలో ఉన్న జంట లేదా భాగస్వామికి ఉన్న సామాజిక, ఆర్ధిక హక్కుని సమానంగా ఇచ్చింది.[256]

**3.2.12** కెనడాలోని ఆల్బెర్టా లో పరస్పర ఆధారిత సంబంధాల చట్టం, 2002 'పరస్పర ఆధారిత సంబంధం' ని పెళ్లి కాకుండా ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న సంబంధంగా నిర్వచించింది. అందులో వ్యక్తులు :

**i.** ఒకరితో ఒకరు జీవితాన్ని పంచుకుంటారు

**ii.** భావోద్వేగంగా ఒకరికి ఒకరు కట్టుబడి ఉంటారు

**iii.** ఆర్ధిక, కుటుంబ విభాగంగా వ్యవహరిస్తారు[257]

**3.2.13** ఇద్దరు వ్యక్తులు ఆర్ధిక, కుటుంబ విభాగంగా వ్యవహరిస్తున్నారా లేదా అని నిర్ణయించడానికి వాళ్ళు దాంపత్యంలో ఉన్నారా లేక ఒకరితో మాత్రమే ఉన్నారా అనేది అనవసరమైన విషయం.[258] ఐతే ఒకరి కంటే ఎక్కువ స్వతంత్ర భాగస్వాములు కలిగి ఉండడంపై కొన్ని ఆంక్షలు ఉన్నాయి. భాగస్వామ్యాన్ని రద్దు చేయడానికి ఏకస్వామ్యం లేకపోవడం కారణంగా పరిగణించరు.[259] **3.2.14** ఆస్ట్రేలియాలోని టాస్మానియా లో రిలేషన్షిప్ చట్టం 2003, ఇద్దరు వ్యక్తులకి ఒక 'ముఖ్యమైన సంబంధం'[260] గా లేదా

---

255 హవాయి రెసిప్రొకల్ బెనిఫిషియరీస్ చట్టం 1997, Available at: https://law.justia.com/codes/hawaii/2015/title 31/chapter-572c/

256 చాప్టర్ 25: రెసిప్రొకల్ బెనిఫిషియరీస్

257 సెక్షన్ 1(1)(f)

258 సెక్షన్ 1(2)

259 సెక్షన్ 5

260 చట్టంలోని సెక్షన్ 5 కింది అంశాల ఆధారంగా ప్రేమపూర్వక సంబంధాన్ని గుర్తించడానికి ప్రమాణాలను నిర్దేశిస్తుంది:
(a) సంబంధం యొక్క వ్యవధి;
(b) ఉమ్మడి నివాసం యొక్క స్వభావం మరియు పరిధి;
(c)లైంగిక సంబంధం ఉందా లేదా;
(d) ఏ మేర ఆర్థికంగా ఆధారపడి ఉన్నారు లేదా పరస్పరం ఆధారపడి ఉన్నారు, మరియువ్యక్తుల మధ్య ఆర్థిక మద్దతు కోసం ఏవైనా ఏర్పాట్లు ఉన్నాయా
(e) ఆస్తి యొక్క యాజమాన్యం, వాడకం మరియు స్వాధీనం;
(f)భాగస్వామ్య జీవితానికి పరస్పరం ఎంత నిబద్ధత ఉంది;
(g)పిల్లల సంరక్షణ మరియు సహకారం;
(h)గృహ విధుల పనితీరు;
(i) సంబంధం యొక్క ప్రతిష్ఠ మరియు పబ్లిక్ అంశాలు

“ప్రేమపూర్వక సంబంధం”[261] గా నమోదిత భాగస్వామ్యాల్లోకి ప్రవేశించడానికి అనుమతిస్తుంది. ఈ సంబంధాలలో ఆర్థికంగా ఒకరిపై మరొకరు ఆధార పడటం, సహకారం, బాగోగులు చూడడం ముఖ్యం గానీ లైంగిక సంబంధం కలిగి ఉండడం కాదు.[262]

**3.2.15** యూకే లో పౌర భాగస్వామ్య చట్టం 2004 ప్రకారం ఒక చెల్లుబాటు అయ్యే సంబంధంలో శారీరక సంబంధం ఉండడం ముఖ్యమైన షరతు కాదు.

**3.2.16** అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రం, సోమర్విల్ నగరంలో ఒకరికన్నా ఎక్కువ వ్యక్తులతో సంబంధాలు కలిగి ఉండడాన్నిచట్టపరంగా గుర్తిస్తుంది. దీని కొరకు కొన్ని నిర్ణయాలు తీసుకొచ్చి ఈ డొమెస్టిక్ సంబంధాలు ఏర్పరుచ్చుకున్న వ్యక్తులని ఇలా నిర్వచించింది:

**i.** పద్దెనిమిది సంవత్సరాల కన్నా ఎక్కువ వయసు ఉండి కాంట్రాక్ట్ చేయగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి

**ii.** పరస్పర సహకారం, బాగోగులు చూడడం, కట్టుబడి ఉండడం, అలాగే ఆ సంబంధంలో కొనసాగే ఉద్దేశ్యం కలిగి ఉండాలి.

**iii.** కలిసి జీవించాలి

**iv.** ఇద్దరికీ పెళ్లవ్వలేదు

**v.** రక్తసంబంధం లేకపోవడం

**vi.** తమని తాము కుటుంబంగా పరిగణించుకోవాలి.[263]

---

261 చట్టంలోని సెక్షన్ 5 కింది అంశాల ఆధారంగా శ్రద్ధగల సంబంధాన్ని గుర్తించడానికి ప్రమాణాలను నిర్దేశిస్తుంది:
(a) సంబంధం యొక్క వ్యవధి;
(b) ఉమ్మడి నివాసం యొక్క స్వభావం మరియు పరిధి;
(c) ఏ మేర ఆర్థికంగా ఆధారపడి ఉన్నారు లేదా పరస్పరం ఆధారపడి ఉన్నారు, మరియు వ్యక్తుల మధ్య ఆర్థిక మద్దతు కోసం ఏవైనా ఏర్పాట్లు ఉన్నాయా
(d) ఆస్తి యొక్క యాజమాన్యం, వాడకం మరియు స్వాధీనం;
(e) భాగస్వామ్య జీవితానికి పరస్పరం ఎంత నిబద్ధత ఉంది;
(f)ఇంట్లో చేసే విధుల పనితీరు;
(g)సంబంధం యొక్క ప్రతిష్ఠ మరియు పబ్లిక్ అంశాలు;
(h)వ్యక్తిగత సంరక్షణ మరియు ఒకరిని ఒకరు సహకరించుకునే స్థాయి, భాగస్వాముల్లో ఒకరు లేదా ఒకరికొకరు ఏ మేర అందించారు.

262 *Relationship Act, 2003* (Tasmania); Available at: https://www.legislation.tas.gov.au/view/whole/html/asmade/act-2003-044

263 City of Somerville, Ordinance No. 2020-16, In City Council: June 25, 2020: An ordinance adding provisions regarding domestic partnerships in the city of Somerville; Available at: https://library.municode.com/ma/somerville/ordinances/code_of_ordinances?nodeId=1028806

**3.2.17** నివాస అవసరం అంటే ఒకే ఇంట్లో కలిసి ఉండడం, ఒక భాగస్వామి తాత్కాలికంగా ఉన్నా లేకున్నా తిరిగి వచ్చే ఉద్దేశం కలిగి ఉండడం. భాగస్వాముల్లో ఒకరు మరొక ఇల్లు కలిగి ఉండచ్చు లేదా మరొక ఇంటిని కూడా చూసుకుంటూ ఉండచ్చు. కుటుంబం అనే పదంలో పెళ్లవ్వకుండా ఉన్న సంబంధం కూడా వస్తుంది, ఈ సంబంధాల్లో ఉన్న వాళ్లు పెళ్ళైన వాళ్ళకి ఉండే హక్కులని, లాభాలని సమానంగా కలిగి ఉంటారు.

3.2.18 ఇది అధికార పరిధిలో నాన్-నార్మేటివ్ సంబంధాలని నియంత్రించే చట్టాల సమగ్ర జాబితా. లా కమిషన్ ఆఫ్ ఇండియాతో ఏదైనా ప్రతిపాదిత సంప్రదింపులలో పైన పేర్కొన్న చట్టపరమైన సూత్రాలు మరియు ఫ్రేమ్‌వర్క్ ఆధారంగా ప్రత్యేక చట్టాలు తయారు చేసే ఆలోచనని పరిగణించవచ్చు, అదే విధంగా లా కమిషన్ అఫ్ కెనడా ద్వారా చేయబడ్డ తీరులో భారతదేశంలో క్వియర్ సముదాయాల జీవన వాస్తవాల ఎథ్నోగ్రాఫిక్ అధ్యయనం చేపట్టడం. క్వియర్ దృష్టి కేంద్రంగా ఉన్న మోడల్ చట్టం వివాహమంటే తప్పనిసరి ఏకపత్నీవ్రతం మరియు దాంపత్యం ఉండాలనే భావనని సంతోషంగా వదిలేసి క్వియర్ సంబంధాల చుట్టూ ఉన్న అప్రతిష్ఠని తగ్గించి కమ్యూనిటీకి ఆనందాన్ని పంచుతుంది[264]

**3.3** వివక్ష వ్యతిరేక చట్టాలు

**3.3.1** ప్రస్తుతం అమలులో ఉన్న చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ కింద లేదా క్వియర్ సంబంధాలను నియంత్రించే ప్రత్యేక చట్టం కింద నేరుగా చేర్చడం కాకుండా మనం అన్వేషించదగ్గ మరొక దారి - వివక్ష నిరోధక చట్టాన్ని ఉపయోగించి కేసుల వారీగా నిర్దిష్ట ఉపశమనం కోసం ప్రయత్నించడం. ఈ పేపర్ లో సెక్షన్ 2 లో చెప్పిన విధంగా ఇది సమానత్వంలో ఇంకా పరిణామం చెందుతున్న చట్టాల అధ్యయనం, మరియు కోర్టుల వివక్ష వ్యతిరేక చట్టం సహాయంతో ముందుకి పోవచ్చు. తదనుగుణంగా, ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేట్ రంగంలో ప్రత్యక్ష మరియు పరోక్ష వివక్షని పరిష్కరించడానికి ఒక సమగ్ర వివక్ష వ్యతిరేక చట్టం రూపొందటం, అమలు చేయడం కోసం అడ్వొకేసీ చెయ్యటాన్ని పరిగణించవచ్చు.

**3.3.2** లైంగికత, జెండర్ గుర్తింపు నేపథ్యంలో రాజ్యాంగ చట్టాలలో, ఇంకా వివక్ష వ్యతిరేక చట్టం (మధు/నితీష తీర్పుల) లో వచ్చిన మార్పుల (నల్సా, పుట్టస్వామి, నవతేజ్, చిన్మయి జేనా తీర్పుల) సందర్భంలో, ఈ న్యాయ పరమైన వ్యూహం పెళ్ళైనా అవ్వకున్నా, సహజీవనంలో ఉన్న క్వియర్ వ్యక్తుల, సంబంధాల సమస్యలకి సామాజిక ఆర్థిక హక్కులని కల్పించి (ఈ పేపర్ లో సెక్షన్ 2.4 లో ఉన్న విధంగా) తగిన పరిష్కారాలని సూచించచ్చు. ఉదాహరణకి, క్వియర్ వ్యక్తులు తమ భాగస్వాముల్ని, స్నేహితులు లేక ఇతర వ్యక్తులుని అత్యవసర పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవడానికి నామినేట్ చేయలేని పక్షంలో(2.4. 3-2.4.6 పేరాల్లో చెప్పినట్టు), బాధితులు రిట్ కోర్టుని సంప్రదించవచ్చు, తమ భాగస్వాముల్ని, స్నేహితులు లేక ఇతర వ్యక్తులని, లేదా చట్ట ప్రకారం అర్హత ఉన్న వాళ్ళని ప్రతినిధులుగా, సంరక్షకులుగా, లేదా కుటుంబ సభ్యులుగా పైన చెప్పిన రాజ్యాంగ చట్టం ప్రకారం ఆ ఉద్దేశ్యం కోసం ప్రకటించవచ్చు.

264 *Id* at 80

వివక్ష వ్యతిరేక చట్టం ఫ్రేమ్ వర్క్ వైవాహిక స్థితి తో సంబంధం లేకుండా క్వియర్ వ్యక్తుల సమస్యలకి స్పందించాలి.

**3.3.3** అటువంటి చట్టం తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఈ మధ్య కాలంలో వచ్చిందే డా. తరుణభ్ ఖైతాన్, న్యాయ పండితులు, పౌర సమాజం లోని సభ్యులు రూపొందించిన ఈక్వాలిటీ బిల్, 2016. [265] మార్చ్ 10, 2017 న లోక్ సభ ముందు ఇది ఒక ప్రైవేట్ సభ్యుల బిల్ గా పరిచయం అయ్యింది. ఐతే ఆ తర్వాత ఈ విషయం ముందుకు కదలలేదు. ఈ బిల్ లో కొన్ని ముఖ్యమైన అంశాలు:

**i.** బహిష్కరణ మరియు వేరుపరచటానికి వ్యతిరేకంగా ఉపశమనాలు

**ii.** ప్రత్యక్ష, పరోక్ష వివక్షని ప్రస్తావించడం

**iii.** ప్రజా విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ వ్యక్తులను బిల్ పరిధిలోకి తేవటం

**iv.** ప్రభుత్వం లేదా ప్రజా విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ వ్యక్తుల ప్రవర్తన, చట్టం, విధానం, ప్రమాణం, అభ్యాసం లేదా నిర్మాణం చట్ట పరిశీలనలోకి వస్తుంది.

**v.** కులం, జాతి, సంతతి, లింగం, జెండర్ గుర్తింపు, గర్భం, లైంగికత, మతం, నమ్మకం, తెగ, వైకల్యం, భాషా గుర్తింపు, హెచ్.ఐ.వి స్థితి, జాతీయత, వైవాహిక స్థితి, ఆహార అలవాట్లు, చర్మం రంగు, నివాసం ఉండే చోటు, పుట్టిన చోటు, వయసు లేక ఒక వ్యక్తి అదుపులో లేని , ప్రాథమిక హక్కు అయిన ఇతర వ్యక్తిగత లక్షణాలు రక్షిత లక్షణాలుగా నిర్వచించడం.

**vi.** పైన పేర్కొన్న రక్షిత లక్షణాల యొక్క జాబితా సమగ్రమైనది కాదు, అంటే, ప్రతిపాదిత చట్టం ప్రకారం సమానత్వ కమిషన్ కి ఇటువంటివే మరికొన్ని వివక్షకు లోనయ్యే లక్షణాలని తెలియజేయడానికి అధికారం ఉంది

**vii.** ప్రవర్తన, చట్టం, విధానం, ప్రమాణం, అభ్యాసం లేదా నిర్మాణాన్ని అవలంబించి వైవిధ్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం, స్థానిక అధికారులు, ప్రజా విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ వ్యక్తులకి వివక్ష వ్యతిరేక బాధ్యతలు ఇచ్చి తద్వారా వెనుకబడిన సమూహాల భాగస్వామ్యాన్ని పెంచడం లేదా ప్రోత్సహించడం.

**viii.** నిశ్చయాత్మక చర్యలు

**ix.** ఈ చట్టం ఉల్లంఘించిన వారిని శిక్షించడానికి కఠినమైన ప్రమాణాలు ఉండే రుజువులు అవసరం ఉండే క్రిమినల్ చట్టం మీద దృష్టి సారించడం కంటే కూడా బాధితుల్ని రక్షించి వారికి పరిహారం ఇచ్చే ప్రాతిపదికన పౌర చట్టం ఫ్రేమ్వర్క్ని అందిస్తుంది

265 The Anti-Discrimination Bill Project: https://sites.google.com/site/tarunabh/Home/discrimination-law

**3.3.4** ఒక తాజా పరిణామం - సెంటర్ ఫర్ లా అండ్ పాలసీ రీసెర్చ్ వాళ్ళచే రాయబడ్డ ఈక్వాలిటీ బిల్, 2021.[266] వివక్ష, వ్యవస్థీకృత వివక్ష కోసం పరిహారం అందించడం, అలాగే ప్రభుత్వంతో పాటు ప్రజా విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు వ్యక్తులకు కూడా సహేతుకంగా స్థానం కల్పించడం వంటి చేర్పులతో పాటు ఇది 2016 బిల్లులోని అనేక లక్షణాలను పంచుకుంటుంది. ఈ రెండవ బిల్లు అదనంగా సామాజిక ఆర్థిక హోదా కూడా ఒక రక్షిత లక్షణంగా జాబితాలో చేర్చింది.

## 4. ముగింపు

చట్టపరమైన ఫ్రేంవర్క్ తో పాటు క్వీయర్ సంబంధాల చట్టపరమైన గుర్తింపులో ఉన్న సమస్యలను శోధించడంలో ట్రాన్స్ఫర్మేటివ్ కాన్స్టిట్యూషనలిజం (పరిణామాత్మక రాజ్యాంగ వాదం) ద్వారా మాకు మార్గదర్శకత్వం అందింది. వైవాహిక స్థితి తో సంబంధం లేకుండా, క్వీయర్ వ్యక్తులందరికీ సామాజిక మరియు ఆర్థిక న్యాయం అనే అంశాలతో పాటు ఇతర కమ్యూనిటీ ప్రయత్నాల కోసం మేము ఈ క్రింది చట్టపరమైన విధాన సమస్యలను గుర్తించాము:

**i.** వివాహానికి సంబంధించిన చట్టపరమైన ఫ్రేంవర్క్ లో ఉన్న అసమానతలను గుర్తించడంతోపాటు దాంపత్య హక్కుల పునరుద్ధరణ, వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించడం, SMA కింద పెళ్లి చేసుకోవాలనుకుంటున్న వాళ్ళు నోటీసును ప్రచురించే విధానం, లవ్ జిహాద్/ మత మార్పిడికి వ్యతిరేక చట్టాలు, ఇంకా ఇతర విషయాలు

**ii.** వివాహ చట్టాల ప్రకారం 'వివాహ సమానత్వం' యొక్క న్యాయబద్ధత పై ప్రభావం చూపించే అవకాశం ఉన్న కాంతారు రాజువీరు కేసులో తీసుకున్న చొరవ

**iii.** పౌర భాగస్వామ్యం నమూనా ఆధారంగా క్వీయర్ కమ్యూనిటీలు నిర్వచించిన సంబంధాల గుర్తింపు ప్రతిపాదన కోసం లా కమిషన్ ఆఫ్ ఇండియా ఇంకా ఇతర రాష్ట్ర సంస్థలతో కలిసి పరస్పర చర్చలు జరపడం

**iv.** ట్రాన్స్ జెండర్ వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం, 2019 లో అనుకూలత లేని జెండర్ ఐడెంటిటీ స్వీయ నిర్ధారణ హక్కు, విద్య మరియు ఉపాధిలో రిజర్వేషన్లు కల్పించిన NALSA ని నిలబెట్టుకోవడం

**v.** వివక్షని నిరోధించే ఉండే చట్టాన్ని ఆమోదించాలని సిఫార్సు

**vi.** పునరుత్పత్తి న్యాయం అనే కోణం నుంచి సరోగసీలో మహిళల హక్కులు కాపాడటానికి, సమానమైన ఒప్పందబద్ధమైన సంబంధం కోసం ART బిల్, 2020, సరోగసీ బిల్ 2020 ని పరిశీలించాలని సిఫార్సు చేయడం

**vii.** నిరాశ్రయులని, భిక్షాటన, వ్యభిచారాన్ని నేర స్వభావంగా చూడటాన్ని సవాలు చేయడం

266 ది ఈక్వాలిటీ బిల్ : https://clpr.org.in/wp-content/uploads/2020/01/Equality-Bill-2021-8th-January 2021.pdf

**viii.** వైవాహిక స్థితితో సంబంధం లేకుండా ఆరోగ్యరక్షణ, హౌసింగ్ , ఆహార భద్రత , ఉపాధి, విద్య, నిరుద్యోగ బీమా, పెన్షన్ ఇంకా ఇతర విషయాలలో క్వియర్ వ్యక్తుల హక్కులను కాపాడటానికి సామాజిక భద్రత ని సార్వత్రీకరించటం

**ix.** కన్వర్షన్ థెరపీని చట్టపరంగా నిషిద్ధించటం

**x.** క్వియర్, ఇంటర్ సెక్స్ వ్యక్తుల ఆరోగ్య రక్షణ అవసరాలకి అనుగుణంగా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రొటోకాల్స్ ని లైంగిక హింస బాధితుల వైద్య చట్టపరమైన సంరక్షణకి అమలుపరచడం

**xi.** క్వియర్ వ్యక్తుల, ఇంటర్ సెక్స్ వ్యక్తులు మరియు యుక్తవయస్కుల సాధారణ, లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణకి స్పందించే విధంగా RKSK , ARSH , ఆరోగ్య రక్షణ వ్యవస్థల్ని బలపరచడం

**xii.** క్వియర్ , ఇంటర్ సెక్స్ యుక్త వయస్కులు, ఇతర జనాభా సమూహాల నేపథ్యంలో వయసుకి తగిన రీతిలో సమాచారాన్ని అందించే సమగ్ర లైంగికత విద్య.

**xiii.** వరల్డ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఫర్ ట్రాన్స్ జెండర్ హెల్త్ (WPATH ) మార్గదర్శకాలను అనుసరించి ట్రాన్స్ వ్యక్తులకి ప్రత్యేకంగా ఉండే ఆరోగ్య సమస్యలను పరిశోధనలో చేర్చడం, వైద్య పాఠ్యాంశాల సమీక్ష

**xiv.** hiv/ ఎయిడ్స్ సంబంధిత ఆరోగ్య రక్షణకు సార్వత్రిక యాక్సెస్

ఈ పేపర్‌లో వివరించిన వ్యూహం క్వియర్ కమ్యూనిటీలలోని విభిన్న వర్గాల సామాజిక, ఆర్థిక మరియు చట్టపరమైన, విధానపరమైన ఆందోళనల బహుళత్వాన్ని పరిష్కరించడానికి ఒక సమగ్ర విధానాన్ని అందిస్తుంది. ఇక్కడ గుర్తించిన సమస్యలు భారతదేశంలో క్వీయర్ సంబంధాల చట్టపరమైన గుర్తింపుపై విమర్శనాత్మక చర్చ మరియు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌ను రేకెత్తిస్తాయని ఆశ.